గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

12-11-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 282, పేజీలు : 10+4 వెల : 6.50

భారత్ జోడో యాత్రలో రాహుల్ వెంట ఆదిత్య థాకరే 9లో

మా అమ్మమ్మే నా రోల్ మోడల్: రాష్ట్రపతి ముర్ము



# ప్రపంచం @ 800 కోట్లు

## మరో నాలుగు రోజుల్లో అత్యధిక స్థాయికి చేరుకోనున్న జనాభా

### ఐక్యరాజ్య సమితి వెల్లడి

**న్యూఢిల్లీ, నవంబరు 11:** నవంబరు 15 నాటికి ప్రపంచ జనాభా 8 బిలియన్లకు చేరుకుంటుందని ఐక్యరాజ్యసమితి అంచనావేసింది. అంతేకాదు, 2023 నాటికి చైనాను వెనక్కి నెట్టి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ నిలుస్తుందని పేర్కొంది. ఈ యేడాది జులై 11 న ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా విడుదల చేసిన యుఎన్ వరల్డ్ పాపులేషన్ ప్రాస్పెక్ట్స్ 2022లో ఈ అంచనా వేసింది. అంచనా వేసిన గడువుకు కొద్ది రోజులే ఉండటంతో ప్రస్తుతం ట్రెండింగ్ అవుతోంది. 1950 తర్వాత తొలిసారిగా 2020లో ప్రపంచ జనాభా పెరుగుదల ఒక శాతం కంటే తక్కువగా పడిపోయిందని ఐక్యరాజ్య సమితి పేర్కొంది. 2050 నాటికి అంచనా వేసిన జనాభాలో సగానికిపైగా పెరుగుదల కేవలం ఎనిమిది దేశాల్లోనే కేంద్రీకృతమై ఉంటుందని నివేదిక తెలిపింది. అవి కాంగో, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండియా, నైజీరియా, పాకిస్థాన్, ఫిలిప్పీన్స్, టాంజానియా. ప్రపంచ జనాభా ≫2

## ఎమ్మెల్యేలకు ఎరకేసు: ముగ్గురు నిందితుల కస్టడీ పూర్తి

### ఎఫ్ఎస్ఎల్‌లో నిందితుల స్వర నమూనా సేకరణ

### విచారణను పర్యవేక్షించిన సిట్ చీఫ్ ఆనంద్

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన టిఆర్ఎస్ ఎంఎల్ఎలను ప్రలోభ పెట్టేందుకు సంబంధించిన కేసులో రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌ల రెండు రోజుల పోలీసు కస్టడీ శుక్రవారంతో ముగిసింది. రెండవ రోజున ముగ్గురు నిందితుల స్వర నమూనా సేకరణ కోసం వీరిని నాంపల్లిలోని ఫోరెన్సిక్ లాబ్‌కు తరలించి అక్కడ స్వర నమూనాను సేకరించారు. మరోవైపు ముగ్గురు నిందితుల విచారణను సిట్ చీఫ్‌గా వున్న సిటీ కొత్వాల్ ఆనంద్ స్వయంగా పర్యవేక్షించారు. నిందితుల కస్టడీ ముగియడంతో వారికి సాయంత్రం వైద్య పరీక్షలు నిర్వహించి నేరుగా ఎసిబి కోర్టులో హాజరు పరిచారు. కాగా ఈ కేసును విచారించిన న్యాయమూర్తి నిందితులకు ఈ నెల 25వ తేదీ వరకు రిమాండు విధించారు. కాగా ఈ కేసులో నిందితుల బెయిల్ పిటిషన్‌పైనా శుక్రవారం వాదనలు ముగియగా దీనిపై ≫2



## రాజీవ్ హత్యకేసు

# నళిని, మరో ఐదుగురికి విముక్తి



### దోషులందరిని విడుదలచేస్తూ 'సుప్రీం' సంచలన తీర్పు

మూడు దశాబ్దాలుపైగా శిక్షలు అనుభవించిన నిందితులు

పెరరివలన్ విడుదలకు గతంలోనే ఆదేశాలు

తాజాగా నళిని, రవిచంద్రన్, రాబర్ట్, జయకుమార్, మురుగన్, శాంతన్‌కూ విముక్తి ప్రసాదించిన 'సుప్రీం'

**న్యూఢిల్లీ, నవంబరు 11:** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో సుప్రీంకోర్టు శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో జీవితఖైదు అనుభవిస్తున్న దోషుల ముందస్తు విడుదలకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. దోషులు నళిని సహా ఆరుగురిని విడుదల చేయాలని ఆదేశించింది. ఈ కేసులో మూడు దశాబ్దాలకుపైగా జైలు శిక్ష అనుభవించిన దోషి ఎ.జి.పేరరివాళన్‌కు విడుదల చేయాలని ఈ యేడాది మే 18న సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఆర్టికల్ 142 కింద అసాధారణ అధికారాలను ఉపయోగించి సుప్రీం ఈ ఆదేశాలను వెలువరించింది. ఈ నేపథ్యంలో ≫2



1991 మే 21 రాత్రి శ్రీపెరంబుదూర్‌లో ఆత్మాహుతి దాడి జరగడానికి కొద్ది క్షణాల ముందు థాను అనే బాంబర్ రాజీవ్ గాంధీని కలుసుకున్న దృశ్యం (ఫైల్)



శుక్రవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భూయాన్‌ను కలుసుకున్న సిఎం కెసిఆర్

## హైకోర్టు చీఫ్ జస్టిస్‌తో సిఎం కెసిఆర్ భేటీ

### ఎమ్మెల్యేలకు ఎర కేసు సహా పలు అంశాలపై చర్చలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 11:** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌ను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కలిశారు. శుక్రవారం సాయంత్రం ప్రధాన న్యాయమూర్తి నివాసానికి వెళ్లిన కెసిఆర్ ఆయనతో భేటీ అయ్యారు. హైకోర్టు ప్రధానన్యాయమూర్తితో సిఎం మర్యాద పూర్వకంగా భేటీ అయినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. పలు పాలనాపరమైన, ఇతర అంశాలపై రెండు గంటలకు పైగా ఇరువురూ చర్చించినట్లు సమాచారం. సిఎం వెంట సిఎస్ సోమేశ్‌కుమార్ కూడా ఉన్నారు. కాగా, ఎమ్మెల్యేలకు ఎర కేసు విషయంతో పాటు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చు ≫2

## నేడు హిమాచల్ అసెంబ్లీ ఎన్నికలు

**సిమ్లా:** 68 సీట్లున్న హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీకి ఒకే విడతలో శనివారం ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 412 మంది అభ్యర్థులు ఈ ఎన్నికల్లో పోటీ పడుతుండగా.. 55 లక్షలమంది ఓటర్లు వారి భవిష్యత్‌ను తేల్చనున్నారు. ఉదయం 8నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. మొత్తం 7884 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటుచేశారు. ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది. 2017 ఎన్నికల్లో 44 స్థానాల్లో గెలిచిన బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు రెండోసారి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు ఉధృతంగా ప్రచారం నిర్వహించింది.

## గ్రానైట్ కంపెనీల్లో ఇడి సోదాలు

### రూ. 1.08 కోట్లు స్వాధీనం

### యజమానులు 18న హాజరు కావాలని నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,నవంబరు 11:** తెలంగాణలోని పలు గ్రానైట్ కంపెనీలు, యజమానుల ఇళ్లలో ఈడీ అధికారుల సోదాలు కలకలం రేపాయి. హైదరాబాద్,కరీంనగర్‌లోని పలు గ్రానైట్స్ కంపెనీల కార్యాలయాలు, యజమానుల ఇళ్లలో జరిపిన సోదాల్లో రూ.1.08కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ అధికారులు తెలిపారు. 10 ఏళ్లకు సంబంధించిన లావాదేవీల రికార్డులను స్వాధీనం చేసుకున్నామని... సోదాల సందర్భంగా పలు బినామీ బ్యాంకు ఖాతాలను గుర్తించామని ఈడీ అధికారులు వెల్లడించారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. ఈనెల 9,10 తేదీల్లో హైదరాబాద్,కరీంనగర్‌లలోని శ్వేత గ్రానైట్స్, శ్వేత ఏజెన్సీస్,ఎస్‌వీజీ ప్రైవేట్ లిమిటెడ్,పీఎస్ఆర్ గ్రానైట్స్,అరవింద్ గ్రానైట్స్, గిరిరాజ్ షిప్పింగ్ ఏజెన్సీస్‌తో పాటు వాటి అనుబంధ సంస్థల్లో సోదాలు నిర్వహించినట్లు ఈడీ ≫2

## నేడు రాష్ట్రానికి ప్రధాని రాక

### కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, నవంబరు11:** ప్రధాని నరేంద్రమోడీ శనివారం తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్నారు. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం ఎరువుల కర్మాగారం సహా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు ప్రధాని నరేంద్రమోడీ శనివారం రాష్ట్రంలో పర్యటించనున్నారు. బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకోనున్న ప్రధానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం తరఫున తలసాని శ్రీనివాస్ యాదవ్ స్వాగతం పలకనున్నారు. బిజెపి ఓబీసీ జాతీయ మోర్చా అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ తదితరుతో పాటు ఇతర కీలక నేతలు ప్రధానికి స్వాగతం పలుకుతారు. బేగంపేట విమానాశ్రయ ప్రాంగణంలోనే ప్రధాని స్వాగత ≫2



శుక్రవారం బెంగళూరులోని కెఎస్ఆర్ రైల్వే స్టేషన్‌లో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో కర్ణాటక సిఎం బొమ్మై తదితరులు

## వచ్చే మే నెల నాటికే జూ. కాలేజీలకు గుర్తింపు

### ముందుగానే పాఠ్యపుస్తకాలు : మంత్రి సబిత

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం 2023-24లో మే నెల నాటికే ప్రైవేటు జూనియర్ కాలేజీలకు గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయనున్నట్టు విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. మిక్స్‌డ్ ఆక్యూపెన్సీ ఉన్న ప్రైవేటు జూనియర్ కాలేజీలకు ఈ ఏడాది, వచ్చే ఏడాది వరకు హోం శాఖ మంత్రితో మాట్లాడి ఫైర్ ఎన్‌వోసీపై అనుమతులు ఇప్పిస్తామని.. ఆ తరువాత వారు తప్పకుండా అనుమతులు తీసుకోవల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేస్తామన్నారు. 4 సంవత్సరాల తరువాత ఇంటర్ బోర్డు మీటింగ్ శుక్రవారం రూసా భవనంలో జరిగింది. సమావేశంలో బోర్డు ఛైర్మన్‌గా మంత్రి సబితా ఇంద్రారెడ్డితోపాటు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్, జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డి ఇతర బోర్డు సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం మీటింగ్‌లో తీసుకున్న నిర్ణయాలను విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మీడియాకు తెలిపారు. కరోనా కారణంగా గత రెండేళ్లుగా ఇంటర్ బోర్డు మీటింగ్ జరిగలేదన్నారు. కరోనా కారణంగా ఇంటర్ విద్యార్థులకు ఆన్‌లైన్‌లో క్లాసులను తీసుకోవడం జరిగిందని.. దానికి సంబంధించిన అంశాన్ని ర్యాటిఫై చేసినట్టు మంత్రి తెలిపారు. అలాగే బోర్డు మీటింగ్‌లో తీసుకున్న నిర్ణయాలను తెలిపారు. వచ్చే ఏడాది ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందుగానే ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఈ ఏడాది పేపర్ లభ్యతకారణంగా కొంత ఆలస్యంఅయిందని.. వచ్చే విద్యా సంవత్సరం 2023-24లో అకడమిక్ ఇయర్ ప్రారంభం కంటే ముందుగానే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందిస్తామన్నారు. ఎస్ఎస్‌సీ పరీక్షలు ముగియగానే పాఠ్యపుస్తకాల ముద్రణను ప్రారంభించనున్నట్టు తెలిపారు. అలాగే కొన్ని సబ్జెక్టులకు సంబంధించిన సిలబస్‌ను మార్చాల్సి ఉందని.. కొత్త సిలబస్ రూపకల్పన కోసం కమిటీని ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిపారు.





శుక్రవారం రాత్రి విశాఖ విమానాశ్రయంలో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న ఎపి గవర్నర్ హరిచందన్, సిఎం జగన్

# ప్రధాని రాక

>>సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. అక్కడ ప్రత్యేక వేదిక నుంచి బిజెపి కార్యకర్తలను ఉద్దేశించి మోడీ ప్రసంగిస్తారు. తర్వాత బిజెపి ముఖ్య నేతలతోనూ భేటీ కానున్న మోడీ... స్థానిక రాజకీయ అంశాలపైనా చర్చించే అవకాశాలు ఉన్నాయి. బేగంపేటలో ఏర్పాట్లను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ లక్ష్మణ్ పరిశీలించారు. మోడీ రాక సందర్భంగా బేగంపేట సమీపంలో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. కాగా, రాజకీయాలను పక్కన పెట్టి సిఎం కెసిఆర్ ప్రధాని కార్యక్రమంలో పాల్గొనాలని లక్ష్మణ్ కోరారు. దక్షిణాది రాష్ట్రాలలో పార్టీలకు అతీతంగా ప్రధానిని ఆహ్వానిస్తుంటే తెలంగాణలో మాత్రం ప్రధానిని స్వాగతించడం లేదన్నారు. స్వాగత సభ అనంతరం ప్రధాని హెలీకాప్టర్‌లో రామగుండం వెళ్తారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్,ఇతర నేతలు మోడీకి అక్కడ స్వాగతం పలుకుతారు. ఎరువుల కర్మాగారాన్ని మోడీ జాతికి అంకితం చేస్తారు. దీంతో పాటు మరికొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేస్తారు. భద్రాచలం రోడ్, సత్తుపల్లి రైలు మార్గాన్ని జాతికి అంకితం చేస్తారు.అనంతరం ఎన్టీపీసీలోని పీటీఎస్ మైదానంలో బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ ఏర్పాట్లను కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి భగవంత్ కూబా, బండి సంజయ్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పరిశీలించారు. 'రైతునే రాజు' చేయాలన్న ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని బండి సంజయ్ అన్నారు. ప్రధాని మోడీ పర్యటనను అడ్డుకుంటామని వస్తున్న ప్రకటనల నేపథ్యంలో పోలీసు అధికారులు భద్రతా పరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా సభ లోపల, బయట ఎలాంటి అలజడులు, ఆందోళనలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఎవరైనా ఆటంకాలు కలిగించే ప్రయత్నాలు చేస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని రామగుండం సీపీ చంద్రశేఖర్‌రెడ్డి స్పష్టంచేశారు. ప్రధాని ప్రయాణించే రోడ్డు మార్గంలోనూ రక్షణ ఏర్పాట్లపై ఎస్‌పీజీ బృందాలు దృష్టిని కేంద్రీకరించాయి. వేదిక నిర్మాణం పూర్తవడంతో ఆ మైదానం పూర్తిగా కేంద్ర బలగాల ఆధీనంలోకి వెళ్లింది. ఎరువుల కర్మాగారం సహా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను జనంలోకి తీసుకెళ్లేలా రాష్ట్ర బిజెపి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసింది.

**ఎరువుల ఉత్పత్తి పూర్తిగా నిలివేత?**

పెద్దపల్లి జిల్లా రామగుండం ఎరువుల కర్మాగారాన్ని ఈ నెల 12వ తేదీన జాతికి అంకితం చేయడానికి ప్రధాని వస్తున్న క్రమంలో చోటు చేసుకున్న కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎరువుల ఫ్యాక్టరీని ప్రధానమంత్రి స్వయంగా పరిశీలించిన అనంతరం ఎన్‌టిపిసి టౌన్‌షిప్‌లో బహిరంగ సభలో మాట్లాడనున్నారు. అయితే ప్రధాని రాక ముందే ఫ్యాక్టరీలో యూరియా ఉత్పత్తి నిలిచిపోయింది. యూరియా తయారీకి ఉపయోగించే అమ్మోనియా పైపు లీకేజీతో అధికారులు ఎరువుల ఉత్పత్తిని పూర్తిగా నిలిపివేసి మరమ్మతులు చేపడుతున్నారు. ఈ నెల 9వ తేదీన రాత్రి ఫ్యాక్టరీలో గ్యాస్ లీక్ కాగా ఉత్పత్తిని తాత్కాలికంగా నిలిపివేసి అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు. 10వ తేదీ రాత్రికి ఒకింత యూరియా ఉత్పత్తి చేసే తరుణంలో మరల సమస్యలు తలెత్తినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఎరువుల ఉత్పత్తిని 50 శాతానికి తగ్గించి మరమ్మతు పనులు చేయాలని భావించారు. అయితే మళ్లీ ఎందుకని అనుకున్నారో ఏమో ఎరువుల ఉత్పత్తిని పూర్తిగా నిలిపివేసి మరమ్మతులు చేపడుతున్నారు. ఈ మరమ్మతు పనులు ప్రధాని రాక ముందు పూర్తి అయి ఎరువుల ఉత్పత్తి జరుగుతుందా లేదా అనేదానిపై స్పష్టమైన సమాచారం లేదు.

# ముగ్గురు నిందితుల కస్టడీ పూర్తి

>>సోమవారం తీర్పు ఇవ్వనున్నట్లు న్యాయమూర్తి తెలిపారు.

రాష్ట్రంలో రాజకీయ దుమారం రేపిన అధికార పార్టీ ఎంఎల్‌ఎల కొనుగోలు వ్యవహారంలో శుక్రవారంనాడు కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసులో పోలీసు కస్టడీలోవున్న ముగ్గురు నిందితులు రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లను పోలీసులు రెండవ రోజు కూడా ఆరు గంటలకు పైగా విచారించారు. శివార్లలోని రాజేంద్రనగర్ ఎసిపి కార్యాలయంలో జరిగిన ఈ విచారణను సిట్ చీఫ్ ఆనంద్ స్వయంగా సమీక్షించారు. ఆయనతో పాటు సిట్ బృందంలో సభ్యులుగా వు న్న నల్లగొండ ఎస్‌పి రెమా రాజేశ్వరి, సైబరాబాద్ క్రైం డిసిపి కల్మేశ్వర్ సింగన్వార్, నారాయణ్‌పేట్ ఎస్‌పి వెంకటేశ్వర్లు, శంషా బాద్ డిసిపి జగదీశ్వర్ రెడ్డి, రాజేంద్ర నగర్ ఎసిపి గంగాధర్, మొయినాబాద్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీరెడ్డిలు నిందితుల విచారణలో వున్నట్లు తెలిసింది. మొదట ముగ్గురు నిందితులను చంచల్‌గూడ జైలు నుంచి నా ంపల్లిలో గల ఎఫ్‌ఎస్‌ఎల్‌కు తరలించి అక్కడ నిపుణుల ఆధ్వర్యంలో ముగ్గురు నిందితుల స్వర నమూనాను సేకరించారు. ఈ సందర్భంగా రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌ల స్వర నమూనాల కోసం వారిచేత పలు రకాలుగా మాట్లాడించిన నిపుణులు ఈ సందర్భంగా వారి స్వరాలను రికార్డు చేశారు. ఈ ప్రక్రియ కొ ంత సంక్లిష్టమైన వ్యవహారం కావడంతో నిపుణులతో పాటు ఈ కేసును విచారిస్తున్న సిట్ బృందంలోని సభ్యులు కూడా పాల్గొన్నారు. కాగాఎఫ్‌ఎస్‌ఎల్‌లో ముగ్గురి స్వర నమూనాల సేకరణ తరువాత వారిని నేరుగారాజేంద్రనగర్ ఎసిపి కార్యాలయానికి తరలించారు. అక్కడ వీరిని భిన్నకోణాల్లో విచారించారు. నిందితుల విచారణలో ఎంఎల్‌ఎలను కొనేందుకు ఇస్తామన్న వంద కోట్ల రూపాయలు, 50 కోట్ల రూపాయలు, ఎక్కడినుంచి వస్తాయి...? వీటిని ఎవరు సమకూరుస్తారు...? పైనే ఎక్కువగా సాగిందని తెలిసింది. అయితే పోలీసుల విచారణలో ముగ్గురు నిందితులు పెద్దగా విశ్వసించదగ్గ సమాచారం ఏదీ వెల్లడించలేదని తెలుస్తోంది. ఫాం హౌస్‌లో తాండూరు ఎంఎల్‌ఎ పైలట్ రోహిత్ రెడ్డితో సంభాషించిన తీరుపై నిందితులను పోలీసులు పదే పదే ప్రశ్నించినట్లు సమాచారం. దీనిపై ముగ్గురు నిందితులు మౌనంగా వున్నారని తెలిసింది. దీనిపై పోలీసులు కూడా గట్టిగానే ప్రశ్నించినట్లు సమాచారం. ఫాం హౌస్‌లో మాట్లాడిన ఆడియో, వీడియో టేసులను చూపిస్తూ వీటికి సమాధానాలు చెప్పాలని నిందితులను పోలీసులు కోరినా పెద్దగా సమాచారం రాలేదనితెలిసింది. అయితే నిందితుల మౌనం వెనుక వేరే ఉద్దేశం వుండివుం టుందని ముందుగానే ఊహించిన పోలీసులు ఈ క్రమంలోనే వారి స్వర నమూనా (వాయిస్ రికార్డ్)ను సేకరించారు. ఒకవేళ నిందితులు కోర్టులో మాట మార్చినా ఫాం హౌస్‌లో వారు మాట్లాడి న అంశాలతో పోల్చి చూసేందుకు స్వర నమూనాలు ఉపయోగపడుతాయి. అనేక సందర్భాలలో నిందితులు మొదట పట్టుబడినపుడు వెలుగు చూసే ఆడియో టేపులు తమవికావని కోర్టులో చెబుతుండడం పరిపాటి. ఈ సమ యంలో పోలీసులుపక్కాగా వ్యవహరించి నిందితుల స్వర నమూనాను ఎఫ్‌ఎస్‌ఎల్‌లో నిపుణుల ఆధ్వర్యంలో సేకరించి వాటిని కోర్టులకు సమర్పిస్తే నిందితుల ఆటలు సాగవు. ఫాం హౌస్ కేసులో నిందితులు మాట మార్చే అవకాశం వుండడంతో పోలీసులు వారి స్వరనమూనాలను సేకరించారు. కాగా రాజేంద్ర నగర్ ఎసిపి కార్యాలయంలో నిందితుల విచారణ పూర్తయిన తరువాత సాయంత్రం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి అక్కడ వారికి వైద్య పరీక్షలు చేయించి, అనంతరం నాంపల్లిలోని ఎసిబి కోర్టులో హాజరు పరిచారు. కాగా ఈ కేసును విచారించిన ఎసిబి కోర్టు న్యాయమూర్తి ముగ్గురు నిందితులకు ఈ నెల 25వ తేదీ వరకు రిమాండు విధించారు. అనంతరం ముగ్గురిని చంచల్‌గూడ జైలుకు తరలించారు.

కాగా ఈ కేసులో ముగ్గురు నిందితులను మరో దఫా కస్టడీకి కోరాలని కోరుతూ సిట్ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌ను ఎసిబి కోర్టు శుక్రవారం సాయంత్రం కొట్టి వేసింది. ఈ కేసు తీవ్రత దృష్ట్యా కేవలం రెండు రోజుల పాటు విచారించడం వల్ల పెద్దగా సమాచారం ఏదీ వెలుగులోకి రాలేదని, ఈ క్రమంలో మరో పది రోజుల పాటు విచారించేందుకు అనుమతించాలని ఎసిబి కోర్టును పోలీసులు కోరుతూ పిటిషన్ దాఖలు చేయగా దీనిని కోర్టు కొట్టివేసింది.

ఇదిలావుండగా ఫాం హౌస్ ఘటనలో అరెస్టయిన ముగ్గురు నిందితులు రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌ల బెయిలు పిటిషన్‌పై నాంపల్లి ఎసిబి కోర్టులో శుక్రవారం వాదనలు ముగిశాయి. ఈ కేసులో నిందితుల తరపున వాదించిన డిఫెన్స్ లాయర్ ఫాం హౌస్ కేసు బోగస్‌గా అభివర్ణించారు. ఈ కేసులో ఫిర్యాదు చేసే అధికారం రోహిత్ రెడ్డికి లేదని ఆయన వాదించారు. అసలు ఈ కేసు ఎసిబి కోర్టు పరిధిలోకే రాదని, ఈ కేసులో తమ క్లయింట్లకు వెంటనే బెయిలు మంజూరు చేయాలని ఆయన కోరారు. అయితే ఇదే సమయంలో పోలీసుశాఖ తరపున వాదించిన పిపి ఈకేసు ముమ్మాటికి గోల్‌మాల్ దిగా అభివర్ణించారు. ముగ్గురు నింది తులు పక్కాగా వ్యవహరించి ఎంఎల్‌ఎలను కొనేందుకే వచ్చారనడానికి అన్ని సాక్షాలు వున్నాయని, కేసు విచారణలో వున్న సమయంలో వీరికి బెయిలు ఇవ్వడం సరైం ది కాదని ఆయన వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి నిందితుల బెయిలు పిటిషన్ పై సోమవారం తీర్పు వెలువరించనున్నట్లు తెలిపారు.



రాష్ట్రపతి ముర్ము శుక్రవారం బెంగళూరులోని ప్రభుత్వ బాలికలా పాఠశాలను సందర్శించిన దృశ్యం

# ఇడి సోదాలు

>>అధికారులు తెలిపారు. రాష్ట్ర విజిలెన్స్ శాఖ నివేదిక ప్రకారం ఈ గ్రానైట్ కంపెనీలు చేసిన ఎగుమతులను,చెల్లించిన రాయల్టీకి భారీగా తేడాలున్నాయని,దీని ఆధారంగా ఈసిఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఈడీ అధికారులు తెలిపారు. కరీంనగర్ నుంచి వైజాగ్,కాకినాడ మీదుగా ఓడరేవుల ద్వారా రైలు మార్గం ద్వారా చైనా, హాంకాంగ్‌కు భారీగా ఎగుమతులు చేశారని, కానీ రికార్డుల్లో మాత్రం తక్కువ మొత్తం చూపించారని ఈడీ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. దీని వల్ల ప్రభుత్వానికి చెల్లించాల్సి న రుసుముతో పాటు రాయల్టీ నుంచి తప్పించుకున్నారని అధికారులు తెలిపారు. చైనాకు ఎగుమతి చేయగా వచ్చే నగదును గ్రానైట్ కంపెనీల యజమానులు తమ ఉద్యోగుల పేరు మీద తెరిచిన బినామీ ఖాతాల్లో జమ చేయించారని వెల్లడించారు. ఇలా బ్యాంక్ ఖాతాల్లోకి వచ్చిన డబ్బును రుణంగా తీసుకున్నట్లు చెబుతున్న యజమానులు.దానికి సంబంధించిన ధృవపత్రాలను గ్రానైట్ కంపెనీల యజమానుల ఖాతాల్లోకి నగదు బదిలీ అయిందని, ఫనామా లీక్స్‌లో లీవెన్ హ్యూ పేరున్నట్లు ఈడీ అధికారులు తెలిపారు.

అంతర్జాతీయంగా పన్ను ఎగవేతదారుల సమాచారం గురించి ఫనామా లీక్స్ ఓ జాబితా రూపొందించి గతంలో విడుదలచేసింది. గ్రానైట్ కంపెనీలు ఫెమా నిబంధనలు ఉల్లంఘించినట్లు ప్రాథమికంగా గుర్తించామని, దర్యాప్తు కొనసాగుతోందని ఈడీ అధికారులు తెలిపారు. పీఎస్ఆర్ గ్రానైట్స్ యజమాని పాలకుర్తి శ్రీధర్‌ను ఈడీ అధికారులు కార్యాలయానికి పిలిచి ప్రశ్నించారు. అవసరమైనప్పుడు పిలిస్తే రావాలని సూచించారు. మిగతా గ్రానైట్ కంపెనీల యజమానులను ఈనెల 18న రావాల్సిందిగా నోటీసులు జారీ చేశారు.

# 800 కోట్లు

>> 2030లో సుమారు 8.5 బిలియన్లకు, 2050లో 9.7 బిలియన్లకు, ఆపై 2080లలో గరిష్టంగా 10.4 బిలియన్లకు చేరుకుని 2100 వరకు ఆ స్థాయిలోనే ఉంటుందని ఐక్యరాజ్యసమితి ఇటీవల అంచనా వేసింది. మెజారిటీ సబ్ సహారా ఆఫ్రికన్ దేశాలు, అలాగే ఆసియా, లాటిన్ అమెరికా, కరేబియన్‌లోని కొన్ని ప్రాంతాలు ఇటీవలి సంతానోత్పత్తి క్షీణత ఫలితంగా జనాభా వైవిధ్యం ఉందని తెలిపింది. దీని కారణంగా పని చేసే వయస్సు జనాభా నిష్పత్తిలో పెరుగుదల తలసరి వేగవంతమైన ఆర్థిక వృద్ధికి అవకాశాన్ని అందిస్తుంది. మన వైవిధ్యాన్ని జరుపుకోవడానికి, మన ఉమ్మడి మానవత్వాన్ని గుర్తించడానికి, జీవితకాలాన్ని పొడిగింపు, మాతాశిశు మరణాల రేటును నాటకీయంగా తగ్గించిన ఆరోగ్యంలో పురోగతిని చూసి ఆశ్చర్యపోవడానికి ఇది ఒక సందర్భం అని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ వ్యాఖ్యానించారు.

## వారం - వర్జ్యం

12-11-2022 శనివారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం

కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ

చవితి రా.07-34; ఆరుద్ర పూర్తి

వర్జ్యం మ.03-14 ల 04-59

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

# ఐదుగురికి విముక్తి

>> తమను కూడా ముందస్తుగా విడుదల చేయాలని కోరుతూ దోషులు నళిని, రవిచంద్రన్ తదితరులు సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ బి.వి.నాగరత్నతో కూడిన ధర్మాసనం, పేరరివాళన్ కేసులో తీర్పే వీరికీ వర్తిస్తుందని స్పష్టం చేసింది. వీరిద్దరితో పాటు మిగతా నలుగురు రాబర్ట్ పయాస్, జయకుమార్, మురుగన్, శాంతన్ విడుదలకు కూడా కోర్టు ఆదేశించింది. ఇతర కేసుల్లో వీరికి జైలు శిక్ష అవసరం లేకపోతే, వారిని జైలు నుంచి విడుదల చేయాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. వీరిని విడుదల చేసేందుకు తమిళనాడు ప్రభుత్వం సుముఖత చూపడంతో పాటు సోనియా గాంధీ కుటుంబం నుంచి కూడా వ్యతిరేకత రాకపోవడంతో సుప్రీంకోర్టు ఈ కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని అంశాలను పరిగణనలోకితీసుకుని, ప్రతివాదులుగా ఉన్న కేంద్రం సహా అందరి అభిప్రాయాలను స్వీకరించిన తర్వాతే దోషుల విడుదలకు ఉత్తర్వులు ఇస్తున్నట్లు కోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం పేరరివాళన్ మినహా మిగతా ఆరుగురు దోషులు తమిళనాడులోని వేలూరు జైల్లో శిక్ష అనుభవిస్తున్నారు. 1991 మార్చి 21న తమిళనాడులోని శ్రీపెరంబదూరులో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాజీవ్ గాంధీపై ధను అనే మహిళ ఆత్మాహుతి దాడికి పాల్పడిన విషయం విదితమే. ఈ దుర్ఘటనలో రాజీవ్ గాంధీతో పాటు మరో 14 మంది మృత్యువాత పడ్డారు. ఈ కేసులో ఏడుగురిని దోషులుగా తేలుస్తూ 1998లో వారికి ఉగ్రవాద వ్యతిరేక కోర్టు మరణ శిక్ష విధించింది. అయితే ఆ మరుసటి యేడాదే పేరరివాళన్‌తో పాటు శాంతన్, మురుగన్ మరణశిక్షను జీవిత ఖైదుగా తగ్గించింది.

ఇక సోనియా గాంధీ జోక్యంతో 2000 సంవత్సరంలో నళిని మరణశిక్షను కూడా యావజ్జీవ కారాగార శిక్షకు తగ్గించారు. ఆ తర్వాత మిగతా ముగ్గురికి కూడా మరణశిక్షను జీవితఖైదుకు తగ్గించారు. ఆ విధంగా అందరి మరణ శిక్షను జీవిత ఖైదులుగా మార్చారు. జస్టిస్ బిఆర్ గవాయి, బివినాగరత్నలు న్యాయమూర్తులుగా ఉన్న బెంచ్ తీర్పును వెలువరిస్తూ తమిళనాడు కేబినెట్‌కూడా వారిని ముందస్తు విడుదలకు సిఫారసుచేసిందని అభిప్రనాయపడ్డారు. 2018 సెప్టెంబరులోనే కేబినెట్ నిర్ణయాన్ని గవర్నర్‌కు పంపించారని, అయితే గవర్నర్‌పరిశీలన తర్వాత కేంద్రం పరిశీలనకు పంపించారు. గవర్నర్ కేబినెట్ సలహాలను పరిగణనలోనికి తీసుకోవాలిస ఉంటుంది. ఉగ్రవాదం, విధ్వంసక చట్టాల నిరోధక చట్టంపరిదిలో ఉన్న నిందితుల విడుదల మినహా ఇతరత్రా కేసుల్లో గవర్నర్ తన నిర్ణయాన్ని ప్రకటించవచ్చునిసూచించింది.

బెంచ్ ఈసందర్భంగా గత మేనెల 18వ తేదీ విడుదలయిన పెరారివలన్ కేసును కూడా పరిగణనలోనికి తీసుకుని రాజ్యాంగంలోని 142 అధికరణం కింద ఉన్న విశేషాధికారాలను ఉపయోగించింది. రాష్ట్ర ప్రభుత్వం కానీ, కేంద్రానికి కాని ఈకేసులు రిమిషన్‌ఇచ్చేం దుకు అధికారాలులేవు. పెరారివలన్ విడుదలయిన వెంటనే నళిని, రవిచంద్రన్‌లు సుప్రీంకోర్టును ఆశ్రయిం చారు. ఇతర నలుగురునిందితులు కూడా వారితో కలిసి వేరువేరు పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలుచేసారు.

వారి జైలుజీవితంలో సంతృప్తికరంగానే గడిపారన్న అభిప్రాయం అధికారులనుంచి వచ్చింది. వారు జైలులో ఉండగానే పోస్టుగ్రాడ్యుయేట్‌డిగ్రీలు, డిప్లొమాలు కూడా ఉత్తీర్ణులయ్యారు. సంతాన్ తన పద్యాలను, వ్యాసాలను కూడా ప్రచురింపచేసుకున్నారు. ఫ్రాన్స్, జర్మనీల్లోకూడా ఆతనికి అవార్డులు వచ్చాయి. ఇక నళిని కేసులో కోర్టు ఆమెను మహిళగా ప్రత్యేక పరిగణనలోనికి తీసుకుని ఇప్పటికే 30 ఏళ్ల జైలులో గడిపారని అందువల్ల విముక్తిని ప్రసాదించవచ్చని భావించింది. తమిళనాడు ఇటీవలే న్యాయవాదులు జోసెఫ్ సాయంతో పిటిషన్ దాఖలుచేసింది. రాష్ట్రకేబినెట్ నిర్ణయానికి గవర్నర్ బద్దులై వ్యవహరించాలని వాదిం చింది. కేబినెట్‌నిర్ణయాన్ని ఆమోదించడానికి బదులుగా రెండున్నరేళ్లపాటు ఫైళ్లను తనవద్దనే ఉంచుకున్నా రని, ఆ తర్వాత 2021 జనవరిలో రాష్ట్రపతికి పంపించారన్నారు. రాష్ట్రపతికూడా నిర్ణయం ప్రకటించడానికి 21నెలల వ్యవధితీసుకున్నారని, ఈకేసులో మహిళా ఖైదీగా నళిని వెల్లూరుజైలులో 30 ఏళ్లపాటు ఉన్నారని వాదించింది. నళిని సహనిందితులు దాఖలుచేసిన పిటిషన్లను మద్రాస్ హైకోర్టు ఈఏడాదిజూన్‌లోనే కొట్టివేసింది. పెరారివళన్ విడుదలను పరిగణనలోనికి తీసుకుని గవర్నర్ నిర్ణయం కోసం వేచి ఉండకుండా విడుదలచేయాలనికోరింది. 161 అధికరణం కింద గవర్నర్ సంతకం ఉండాల్సిందేనని హైకోర్టుఅభిప్రాయపడింది. 142వ అధికరణం కింద విశేషాధికారాలను ప్రయోగించలే మని కూడా స్పష్టంచేసింది. ఇక సుప్రీంకోర్టు ఈకేసులో రాష్ట్ర గవర్నర్ కేబినెట్ నిర్ణయం తీర్మానాలను రాష్ట్రపతికి పంపించాల్సి ఉందని రాజ్యాంగంలో ఎక్కడా పొందుపరచలేదని అభిప్రాయపడింది. రాజ్యాంగ విలువలకు ఇలాంటి చర్యలు విరుద్ధం అని వెల్లడించింది. రెండేళ్లపాటు గవర్నర్ తన నిర్ణయాన్ని జాప్యంచేయడంవల్లనేప్రస్తుతం రాజ్యాంగంలోని 142 అధికరణం కింద విశేష అధికారాలు ఉపయోగించి ఆతడికి న్యాయం చేయాల్సివచ్చిందని బెంచ్ న్యాయ మూర్తులు ప్రకటించారు.

# సిఎం కెసిఆర్ భేటీ

>>తున్న అంశాలను ప్రస్తావించారని తెలుస్తోంది. దేశంలో ప్రజాస్వామ్యాన్ని న్యాయవ్యవస్థనే కాపాడాలని ఆయన కోరారని సమాచారం. ఇటీవల సిఎం కెసిఆర్ మీడియా సమావేశం నిర్వహించి ఎమ్మెల్యేలకు ఎర అంశానికి సంబంధించి అన్ని ఆధారాలను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులకు, అన్నిరాష్ట్రాల హైకోర్టు సీజేలకు పంపినట్లుగా పేర్కొన్న విషయం తెలిసిందే. ఇదే సమయంలో అన్ని రాజకీయ పార్టీలకు, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, అన్ని మీడియా సంస్థలకు ఆ సమాచారాన్ని పంపారు.

## వార్తాఫలం

**మేషం:** నూతన వాహన యోగం. అనుకోని వార్తలు వింటారు. ఓర్పు చాలా అవసరం.

**వృషభం:** శత్రువులు మిత్రులవుతారు. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన ప్రాప్తి.

**కర్కాటకం:** ఖర్చులు అధికం. వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**సింహం:** వ్యాపారులకు సామాన్యం. కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది.

**కన్య:** ఉద్యోగులకు స్థానచలనం. ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా పడతాయి.

**తుల:** వివాదాలు సమసిపోతాయి. బ్యాంకు రుణాలు మంజూరవుతాయి.

**వృశ్చికం:** విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి ఉంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది. చిరు వ్యాపారులకు లాభం.

**మకరం:** వృద్ధాశ్రమాలకు ఆర్థిక చేయూతనిస్తారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**కుంభం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. ధన యోగం.

**మీనం:** శుభ కార్యాలకు హాజరవుతారు. క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63.95కోట్లు

మరణాలు-66.12 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 837

మరణాలు - 1

**తెలంగాణలో**

తాజా కేసులు- 47

మృతులు -0

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:11/11/22

DAY - SINGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 643628
2nd Prize Rs.7000/- 23460
3rd Prize Rs.3500/-
21808 23752 31717 36673 41395
53001 54396 57962 95888 96689
4th Prize Rs.200/-
0599 0614 2785 3125 3245 5984 6287
7077 8873 9061
5th Prize Rs.100/-
1823 1897 2528 3226 3336 3675 4834
5729 7581 9197
6th Prize Rs.50/-
0051 1703 3142 5006 6653 7759 9069
0131 1749 3349 5008 6790 7836 9262
0143 1771 3416 5048 6793 8191 9268
0230 1975 3455 5057 6930 8236 9272
0455 2162 3490 5120 7023 8404 9322
0495 2337 3626 5216 7096 8444 9487
0571 2407 4050 5230 7416 8462 9536
0597 2437 4255 5267 7436 8537 9639
0874 2464 4340 5300 7470 8619 9831
1043 2538 4359 5451 7492 8661 9875
1177 2614 4373 5585 7539 8787
1287 2629 4465 5666 7615 8866
1473 2825 4674 5672 7632 8923
1483 2889 4820 6383 7660 8955
1645 2894 4918 6561 7690 9002

DAY - KUIL SERIES Dr No:160
1st Prize Rs.100000/- 521264
2nd Prize Rs.7000/- 36871
3rd Prize Rs.3500/-
29053 34742 38475 40300 79104
85487 94869 95758 96326 96621
4th Prize Rs.200/-
0113 1090 2256 2665 5963 6932 7258
7681 9393 9705
5th Prize Rs.100/-
1161 2817 3316 4421 5065 7762 8426
8492 8596 9702
6th Prize Rs.50/-
0085 1327 2187 3548 5464 7205 8856
0149 1444 2308 3880 5741 7337 8950
0158 1461 2376 4087 5849 7471 9050
0193 1523 2434 4206 5892 7582 9140
0200 1666 2528 4422 5951 7860 9157
0704 1695 2626 4665 5966 7965 9335
0714 1697 2676 4755 6046 8005 9445
0746 1787 2731 4851 6115 8151 9563
0766 1892 2770 4998 6203 8356 9739
0904 1965 2975 5091 6300 8357 9825
0906 1988 3025 5106 6502 8390
0949 1993 3119 5183 6769 8583
0966 2029 3235 5228 6903 8672
1265 2134 3417 5250 6911 8721
1294 2183 3525 5399 6986 8758

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:11/11/22

DAY - ROSA SERIES Dr No:160
1st Prize Rs.100000/- 438749
2nd Prize Rs.7000/- 61748
3rd Prize Rs.3500/-
00751 02080 21120 28906 41168
50474 67005 80242 82177 85068
4th Prize Rs.200/-
0571 0778 0854 4319 4386 6369 6601
6734 9465 9613
5th Prize Rs.100/-
0615 1064 1309 2811 3134 4493 6738
7220 9614 9927
6th Prize Rs.50/-
0109 1819 3133 4982 5688 6815 8645
0264 1983 3180 5044 5728 7008 8767
0476 1997 3195 5136 5732 7071 8768
0500 2043 3279 5152 5780 7291 8989
0621 2172 3417 5192 6026 7294 9051
0703 2316 3632 5275 6107 7301 9245
0788 2362 4067 5404 6116 7340 9380
0858 2390 4209 5457 6223 7400 9695
0876 2621 4264 5473 6277 7601 9701
1133 2632 4328 5484 6426 7695 9834
1218 2637 4344 5521 6449 7783
1233 2717 4703 5570 6515 7990
1387 2818 4735 5572 6558 8039
1409 2879 4843 5584 6646 8068
1478 2963 4895 5651 6757 8573

DAY - DEER SERIES Dr No:160
1st Prize Rs.100000/- 141683
2nd Prize Rs.7000/- 98361
3rd Prize Rs.3500/-
06475 14949 17331 18197 33146
38529 51831 52624 87548 91030
4th Prize Rs.200/-
1135 3092 4119 4944 5140 5220 5702
7723 8408 9128
5th Prize Rs.100/-
0117 1359 1363 1389 3857 4040 4220
4496 6625 7430
6th Prize Rs.50/-
0048 1383 2962 4421 6151 7567 8975
0194 1559 2989 4676 6186 7571 9066
0195 1583 3100 4785 6241 7630 9097
0252 1680 3319 4808 6329 7711 9252
0325 1689 3454 4882 6527 7749 9343
0421 1851 3603 4975 6548 7839 9495
0455 2099 3648 5145 6596 8116 9663
0507 2473 3663 5161 6652 8213 9685
0537 2530 3775 5257 6745 8260 9783
0676 2535 3827 5513 6746 8317 9945
0856 2613 3905 5732 6858 8376
0879 2731 4113 5767 6939 8386
0891 2760 4290 5812 7368 8508
1006 2859 4340 5879 7410 8530
1202 2897 4399 5899 7555 8843

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:11/11/22

DAY - THANGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 936296
2nd Prize Rs.7000/- 78662
3rd Prize Rs.3500/-
16506 16714 22253 23817 38718
56682 74685 76474 86810 95619
4th Prize Rs.200/-
0623 0762 0818 0896 2284 3138 3712
3947 7182 8473
5th Prize Rs.100/-
0182 3278 3305 3681 3807 5461 5545
6671 7653 8249
6th Prize Rs.50/-
0042 1050 3052 4833 6000 7431 8904
0087 1113 3219 5195 6078 7574 8953
0158 1638 3270 5221 6165 7859 9030
0234 1755 3406 5238 6389 8022 9042
0272 2020 3514 5250 6542 8070 9256
0321 2066 3570 5300 6578 8089 9314
0464 2270 4138 5447 6634 8229 9331
0482 2341 4163 5453 6643 8331 9510
0516 2557 4262 5514 6777 8381 9713
0649 2691 4306 5519 6949 8414 9835
0686 2754 4439 5556 7145 8424
0705 2779 4493 5581 7225 8502
0749 2882 4511 5692 7329 8623
0952 2971 4727 5807 7375 8640
1043 2999 4794 5890 7430 8890

DAY - VAIRAM SERIES Dr No:19
1st Prize Rs.50000/- 673485
2nd Prize Rs.7000/- 68369
3rd Prize Rs.3500/-
14752 25167 31156 34195 51635
69936 72662 91940 99238 99817
4th Prize Rs.200/-
0595 0681 1599 3878 7047 7503 7769
8238 9494 9966
5th Prize Rs.100/-
0068 3056 3480 3764 3931 5091 5761
7223 7675 8786
6th Prize Rs.50/-
0011 1233 2727 4413 5943 7765 8929
0016 1309 2773 4894 6205 7830 9019
0157 1329 2810 4940 6466 7842 9195
0542 1553 2910 5076 6850 7902 9310
0589 1590 2916 5125 6981 7986 9403
0619 1666 3061 5141 7130 8027 9512
0645 1787 3239 5274 7333 8052 9592
0709 1886 3496 5320 7345 8107 9688
0801 1919 3557 5344 7389 8169 9818
0823 1952 3753 5493 7446 8297 9959
1036 2013 3806 5559 7529 8473
1048 2347 3946 5573 7597 8552
1174 2381 4040 5658 7607 8564
1184 2682 4312 5722 7697 8617
1203 2684 4364 5805 7699 8923

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:11/11/22

DAY - NALLANERAM SERIES Dr No:160
1st Prize Rs.50000/- 827211
2nd Prize Rs.7000/- 91929
3rd Prize Rs.3500/-
07809 39866 40234 46106 52027
52343 91163 95580 96024 99004
4th Prize Rs.200/-
1222 5433 7393 7962 8123 8229 8466
8486 8559 9750
5th Prize Rs.100/-
0047 1533 2002 2309 3619 3655 6127
7437 8231 9321
6th Prize Rs.50/-
0185 2105 3083 4443 5291 6726 8998
0215 2183 3136 4528 5303 6746 9283
0316 2206 3198 4601 5340 6851 9320
0350 2225 3287 4619 5454 7317 9341
0400 2255 3487 4633 5466 7556 9456
0444 2311 3515 4728 5553 7936 9600
0644 2341 3677 4743 5755 7943 9727
0674 2411 3720 4856 5828 8116 9774
0713 2428 3783 4930 5877 8171 9844
0744 2518 3807 4967 5920 8241 9975
0763 2615 3863 4994 5941 8335
1144 2634 4068 5020 6084 8572
1218 2708 4203 5059 6282 8740
1356 2747 4234 5126 6568 8871
1661 2881 4435 5199 6717 8971

DAY - MANI SERIES Dr No:19
1st Prize Rs.50000/- 477191
2nd Prize Rs.7000/- 33273
3rd Prize Rs.3500/-
05195 16332 20889 21571 36087
52822 64484 72395 77056 89660
4th Prize Rs.200/-
0056 0776 1906 3490 3492 4862 8091
8473 9704 9865
5th Prize Rs.100/-
0133 2193 3216 3378 4808 4959 6289
7023 7414 9886
6th Prize Rs.50/-
0061 1439 4018 5425 6614 8252 9500
0082 1801 4156 5529 6779 8327 9526
0089 2269 4205 5738 6831 8331 9563
0233 2346 4319 5779 6851 8347 9643
0291 2455 4462 5809 6902 8480 9644
0358 2487 4819 5925 7082 8573 9783
0370 2503 4839 6026 7267 8713 9895
0567 2960 4857 6060 7391 8742 9926
0672 2966 5043 6079 7567 9062 9930
0799 3110 5084 6139 7592 9067 9936
1126 3150 5120 6141 7674 9144
1154 3529 5262 6232 7756 9228
1329 3657 5324 6378 7765 9343
1348 3804 5328 6470 7884 9394
1434 3909 5397 6589 7922 9494

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:11/11/22

DAY - KUMARAN SERIES Dr No:160
1st Prize Rs.50000/- 526548
2nd Prize Rs.7000/- 35326
3rd Prize Rs.3500/-
09332 11272 17595 47836 49831
68526 69590 69706 71435 99318
4th Prize Rs.200/-
0381 0514 0972 1203 3502 3559 5229
5946 8384 9522
5th Prize Rs.100/-
0625 3700 3786 4971 5780 6160 6393
8390 9024 9204
6th Prize Rs.50/-
0012 0870 2366 4339 5891 7577 9025
0018 0926 2633 4380 5899 7632 9341
0047 1005 3014 4388 5960 7722 9487
0216 1047 3097 4450 6041 7786 9514
0261 1052 3242 4512 6045 7827 9660
0277 1073 3263 4785 6164 7841 9746
0284 1137 3398 4915 6561 8034 9811
0300 1428 3477 5067 6579 8072 9855
0477 1587 3596 5249 6594 8239 9898
0586 1815 3768 5253 6631 8461 9937
0632 1829 3787 5476 6920 8676
0652 1883 3801 5511 6971 8858
0665 1961 3911 5754 7114 8872
0681 2016 3971 5821 7253 8877
0762 2263 4148 5877 7374 8928

DAY - VISHNU SERIES Dr No:160
1st Prize Rs.50000/- 843992
2nd Prize Rs.7000/- 52839
3rd Prize Rs.3500/-
24486 30692 31532 51705 64281
64926 67292 78394 79270 92151
4th Prize Rs.200/-
0691 1323 3582 3705 5550 8314 8333
9084 9185 9420
5th Prize Rs.100/-
0461 2293 2647 2891 4527 6237 6551
6929 8717 9593
6th Prize Rs.50/-
0081 1530 3263 4672 5973 7863 8956
0157 1651 3271 4783 6048 7894 8966
0229 1958 3280 4820 6233 7915 9188
0277 2024 3436 5093 6320 7937 9282
0394 2045 3457 5206 6448 8110 9606
0407 2094 3470 5346 6506 8160 9688
0482 2464 3790 5496 6507 8162 9716
0503 2522 3885 5609 6527 8347 9720
0596 2536 4036 5613 6570 8552 9804
0775 2612 4084 5615 6679 8626 9815
0796 2680 4113 5682 6719 8652
1148 2803 4315 5789 6831 8661
1257 3031 4341 5845 6856 8714
1318 3107 4458 5916 7293 8761
1506 3161 4503 5945 7791 8798

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:11/11/22

SWARNALAXMI SERIES Dr No:160
1st Prize Rs.50000/- 153347
2nd Prize Rs.7000/- 75634
3rd Prize Rs.3500/-
18706 29634 31533 42230 53440
64392 75114 86223 86825 97537
4th Prize Rs.200/-
0243 0567 0834 0930 2420 3090 3147
6421 8456 9585
5th Prize Rs.100/-
0186 0383 0570 1386 4459 4995 5068
6732 6967 9675
6th Prize Rs.50/-
0332 1863 3704 4658 6029 7317 8887
0367 2279 3813 4766 6236 7385 9470
0401 2296 3874 4875 6277 7430 9475
0819 2324 3899 5004 6398 7478 9521
1049 2368 4098 5028 6559 7602 9547
1321 2447 4118 5044 6602 7641 9576
1334 2658 4124 5089 6645 7688 9690
1422 2867 4170 5205 6670 7775 9709
1634 3034 4171 5328 6769 7880 9814
1647 3165 4256 5442 6801 8014 9856
1659 3185 4286 5473 6940 8164
1679 3338 4463 5476 7093 8328
1689 3450 4541 5515 7189 8586
1787 3582 4602 5806 7267 8599
1845 3590 4622 5871 7277 8684

DAY - LION SERIES Dr No:19
1st Prize Rs.50000/- 574506
2nd Prize Rs.7000/- 63110
3rd Prize Rs.3500/-
17738 28600 39446 39930 41441
52522 63539 74817 85691 96216
4th Prize Rs.200/-
0951 1100 3864 5320 5667 6492 7115
8040 9418 9815
5th Prize Rs.100/-
0685 1941 2030 3053 6282 7386 7658
8641 8727 9614
6th Prize Rs.50/-
0022 1107 2187 4218 5394 7634 8743
0027 1215 2288 4227 5483 7728 8996
0038 1266 2639 4328 5529 7760 9068
0045 1352 2751 4377 5663 7770 9335
0115 1447 2983 4568 6035 7775 9386
0181 1479 3026 4573 6143 7808 9563
0193 1619 3098 4670 6444 7922 9722
0302 1661 3328 4684 6524 7989 9847
0350 1725 3331 4825 6587 7997 9854
0569 1758 3586 4837 6881 8264 9886
0605 1901 3733 4853 6959 8352
0674 1952 3890 4894 7049 8459
0687 1953 3931 5185 7067 8486
0976 1984 4137 5352 7481 8630
1040 2150 4194 5393 7606 8638

Azadi Ka Amrit Mahotsav

PM Gati Shakti
National Master Plan for Multi-Modal Connectivity



# తెలంగాణ రాష్ట్ర రైలు సౌకర్యాల వృద్ధిలో నూతన శకానికి నాంది

## భద్రాచలం రోడ్ - సత్తుపల్లి మధ్య నూతన రైల్వే లైను

**జాతికి అంకితం**

## శ్రీ నరేంద్ర మోదీ

ప్రధాన మంత్రి
గారిచే

**శనివారం,12 నవంబర్ 2022 గం॥ 14:30 ని॥లకు రామగుండం వద్ద**

## ప్రాజెక్టు ప్రయోజనాలు

- కొత్త మరియు అనుసంధానం కాని ప్రాంతాలు మొదటి సారిగా రైల్వే పటంలోకి చేర్చబడ్డాయి
- భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాల సామాజిక - ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది
- సురక్షితమైన, వేగవంతమైన మరియు తక్కువ వ్యయంతో బొగ్గు తరలింపు ప్రక్రియను సులభతరం చేస్తుంది
- రోడ్డు మార్గాల ద్వారా బొగ్గు రవాణాలో కాలుష్య కారకాలను మరియు అసురక్షిత పద్ధతులను నివారించడంలో సహాయపడుతుంది
- ఈ ప్రాంతంలో పర్యావరణ అనుకూల రవాణా విధానాన్ని ప్రోత్సహిస్తుంది
- ఈ ప్రాజెక్టు తెలంగాణ మరియు దేశ వ్యాప్తంగా ఉన్న థర్మల్ పవర్ ప్లాంట్‌లకు ఇక్కడి గనుల నుండి బొగ్గు సరఫరాను వేగవంతం చేయడంలో తోడ్పాటునందిస్తుంది

## తెలంగాణ రాష్ట్రఅభివృద్ధికి భారత ప్రభుత్వం నిరంతరం కృషి







### పూర్తికాబడినవి

- 2014లో రైల్వే బడ్జెట్ వ్యయం 258 కోట్లు కాగా అది 2022లో దాదాపు 12 రెట్లు పెరిగి రూ. 3,048 కోట్లకు చేరుకుంది
- 2006 -14లో 122 ట్రాక్ కి.మీ. ఉండగా 2014 - 22లో 4 రెట్లు పెరిగి 519 ట్రాక్ కి.మీ.లకు చేరుకుంది
- 2006 -14లో 366 ట్రాక్ కి.మీ. ఉండగా 2014 - 22లో 3 రెట్లు పెరిగి 1,232 ట్రాక్ కి.మీ.లకు మేర విద్యుదీకరణ పనులతో పూర్తికాబడింది
- 514 రూట్ కి.మీ.ల మార్గంలో గరిష్ట వేగం గంటకు 130 కి.మీ.లకు పెంచబడింది
- కవచ్ వ్యవస్థ ద్వారా 617 కి.మీ. ట్రాక్ మరియు 63 స్టేషన్లు సురక్షితం
- అన్ని మానవ రహిత లెవెల్ క్రాసింగ్‌ల తొలగింపు మరియు 255 ఆర్‌ఓబి/ఆర్‌యూబిల నిర్మాణం
- చిరకాల వాంఛగ ఉన్న మెదక్ రైలు మార్గం అనుసంధానం పూర్తి

### ప్రణాళిక

- దాదాపు 7,000 కోట్ల వ్యయంతో చేపట్టిన 6 ప్రధాన మౌళిక సదుపాయాల ప్రాజెక్టులు గణనీయమైన పురోగతి దశలో ఉన్నాయి
- 15 ప్రధాన ప్రాజెక్టులకు సంభందించిన సర్వేలు కూడా పురోగమన దశలో ఉన్నాయి
- 100% విద్యుదీకరణతో పూర్తిచేసే దిశగా తెలంగాణలో రైలు నెట్‌వర్క్
- నగర ప్రాంతంలోని సికింద్రాబాద్ మరియు చర్లపల్లి స్టేషన్ల అభివృద్ధి
- కొత్త కోచ్ నిర్వహణ సౌకర్యాలు కాజీపేట్, ఆదిలాబాద్ మరియు చర్లపల్లి
- తెలంగాణలో దాదాపు 400ల రూట్ కి.మీ.ల మేర ఆటో సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు
- మల్టీ మోడల్ అనుసంధానం కోసం 15 గతిశక్తి టర్మినళ్ల అభివృద్ధి

*వీరి గౌరవ సమక్షంలో*

| | | |
|---|---|---|
| **డా॥ తమిళిసై సౌందరరాజన్**<br>గవర్నర్, తెలంగాణ | **శ్రీ కె. చంద్రశేఖర్ రావు**<br>ముఖ్యమంత్రి, తెలంగాణ | **శ్రీ జి. కిషన్ రెడ్డి**<br>కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి |
| **శ్రీ వెంకటేష్ నేత బొర్లకుంట**<br>పార్లమెంట్ సభ్యులు | **శ్రీ సంజయ్ కుమార్ బండి**<br>పార్లమెంట్ సభ్యులు | **శ్రీ కోరుకంటి చందర్**<br>శాసన సభ్యులు |

A1329 PUB0995

ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారాన్ని డిడి న్యూస్ ద్వారా వీక్షించండి DD NEWS

భారతీయ రైల్వే
www.indianrailways.gov.in
Follow us on /Railminindia

వార్త

మానవాళికి అద్భుతాలపైన గల అభిలాషయే మూఢనమ్మకాలకు హేతువు.

-ఎసెన్‌బర్గ్

– డేవిడ్ హ్యూమ్

# నేరప్రవృత్తిని కట్టడి చేయలేమా?

చదువు సంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. సభ్యతాసంస్కారం పెరగాలి. సాంకేతికంగా అభివృద్ధిచెంది ఆధునిక పరిజ్ఞానం ఆర్జించేకొద్దీమంచి ఏదో, చెడుఏదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామే మోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి.ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు సభ్య సమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి. కొన్ని సంఘటనలు ఉలిక్కిపరుస్తున్నాయి. మనుషుల ప్రాణాలకే విలువ లేకుండాపోతున్నది. మానవ సంబంధాలనుకూడా పక్కన బెట్టి కర్కశంగా వ్యవహరిస్తున్నారు. మానవత్వం కనుమరుగై రాక్షసత్వంతో వ్యవహరించి గడ్డిపరకను పొలం నుంచి పీకివేసినట్లు అతికిరాతకంగా మట్టుపెడుతున్నారు. చిన్నచిన్న కారణాలు కూడా హత్యలకు దారితీస్తున్నాయి. మరొకపక్క కన్నుకు కన్ను, కాలుకు కాలు అనే అటవీ న్యాయాన్ని కూడా అమలు చేసేందుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. మొన్న హైదరాబాద్ శివారులోని నేరెడ్‌మెట్ ప్రాంతంలో రెండేళ్ల కుమారుడు అల్లరి చేస్తున్నాడని కోపంతో ఊగిపోయిన తండ్రి విచక్షణమరిచి కొట్టిచంపాడు. ఇక తమిళనాడులో వెలుగు చూసిన సంఘటన అసలు సమాజం ఎటుపోతుందోననే ఆవేదన చెందక తప్పదు. కన్నతల్లిపైనే దాడిచేసి సజీవంగా పూడ్చివేశాడు ఓ కిరాతకుడు. తమిళనాడులోని విల్లుపురం జిల్లా మొగయూర్ సమీపంలో సితమూర్‌లో యశోద తన కుమారుడు శక్తివేలుతో కలిసి ఉంటున్నది. శక్తివేలు చర్యలకు విసిగివేసారిన ఆయన భార్య పిల్లలతోసహా పుట్టింటికి వెళ్లిపోయింది. ఇక కొడుకును వదిలి వెళ్లలేక ఆయనకు వండిపెట్టుకుంటూ తల్లి యశోద కాలం గడుపుతున్నది. మొన్న మంగళవారం రాత్రి మద్యంమత్తులో వచ్చిన శక్తివేలు తల్లితో గొడవపడి దాడిచేశాడు. ఆయన కొట్టిన దెబ్బలకు స్పృహకోల్పోయింది. మద్యంమత్తులో ఉన్న శక్తివేలు చనిపోయిందని ఇంటివెనుకనే ఒక గుంత తీసి రాత్రికిరాత్రే పూడ్చిపెట్టేశాడు. అయితే విషయం తెలుసుకున్న ఇరుగుపొరుగువారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు గుంత తవ్వి యశోదను బయటకు తీసేసరికి ఆ మాతృమూర్తి ప్రాణాలు మట్టిలో కలిసిపోయాయి. మొన్న ఒక ప్రబుద్ధుడు కన్న తండ్రినే దారుణంగా హత్యచేశాడు. ఇలాంటివి దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో తరుచుగా జరుగుతున్నాయి. ఇక వివాహేతర సంబంధాల కారణంగా జరుగుతున్న నేరాలు బాగా పెరిగిపోతున్నాయి. భార్యను అడ్డుతొలిగించేందుకు కొందరు భర్తలు హత్యలకు ఒడిగడుతుంటే, భర్తలను అడ్డుతొలగించుకునేందుకు భార్యలు కూడా ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతున్నారు.అంతకుముందు ఒకసారి గచ్చిబౌలి ప్రాంతంలో ఒక మహిళను ముక్కలుముక్కలుగా నరికి సంచిలో మూటకట్టిపడేశారు. చనిపోయింది ఎవరో కూడా తెలుసుకోవడం పోలీసులకు సవాల్‌గా మారుతున్నది. హైదరాబాద్ శివారు ఉప్పల్ ప్రాంతంలో మూడు నెలల చిన్నారి తలను నరికి గుర్తుతెలియని వ్యక్తులు ఒక ఇంటిభవనంపై పడవేసిన సంఘటన అప్పట్లో కలకలం రేపింది. క్షుద్రపూజల కోసం పాపను బలి ఇచ్చి ఉంటారని అనుమానాలు కూడా వ్యక్తమయ్యాయి. గతంలో కడపజిల్లా పొద్దుటూరులో జరిగిన హత్య ఇప్పటికీ మరిచిపోలేకపోతున్నారు. న్యాయస్థానానికి, పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఒక వ్యక్తిని కిందపడేసి మరికొందరు కదలకుండా పట్టుకోగా ఇంకొక వ్యక్తి గొడ్డలితో చనిపోయేవరకు నరికి తాపీగా నడుచుకుంటూపోయాడు. వందలాది మంది చూస్తుండగా అటు ట్రాఫిక్ ఆగి ఉన్నసమయంలో పట్టపగలు ఈ సంఘటన జరిగితే ఏ ఒక్కరు ఆపే ప్రయత్నం చేయకపోగా సెల్‌ఫోన్‌లో వీడియోలు తీశారు. ఇలా వెంటాడి, వేటాడి కర్కశంగా చంపుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. నేరప్రవృత్తి పెరుగుతున్న మాట వాస్తవమే కావచ్చు. క్షణికావేశాలకు, మద్యం, మాదకద్రవ్యాలు తోడవుతున్నమాట కూడా నిజం. మాదకద్రవ్యాలను నియంత్రించడంలో విఫలమవుతున్న పాలకులు మద్యం విషయంలో పెంచిపోషిస్తున్నారు. ఇక చట్టాల్లోఉన్న లోపాలు కూడా నేరస్తుల్లో చట్టంపట్ల భయం,భక్తి సన్నగిల్లేలా చేస్తున్నాయి. దీనికితోడు దర్యాప్తుల్లో పోలీసులు అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారు. గతంలో కంటే ప్రస్తుతం శిక్షలశాతం పెరిగినా ఇంకా లక్ష్యాన్ని చేరుకోలేదనే చెప్పొచ్చు.దర్యాప్తులు, విచారణలో జరుగుతున్న జాప్యాలు ఒక కారణం కాగా, అవినీతి, ఆశ్రిత పక్షపాతం, రాజకీయ జోక్యం కూడా కేసులు వీగిపోవడానికి కారణాలౌతున్నాయి. పాశ్చాత్యమోజులో పడి మన సంస్కృతి, సంప్రదాయాలను విస్మరించి మంచి, చెడులను పట్టించుకోకుండా మాదకద్రవ్యాల మత్తులోపడి జోగుతూ ఏం చేస్తున్నారో దిక్కుతెలియని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న యువకుల సంఖ్య తక్కువేమీ కాదు. ఇలాంటి వారే చేయరాని, చేయకూడని పనులు చేస్తూ పతనం అంచుకు చేరుకుంటున్నారు. తాజాగా తమిళనాడులో జరిగిన సంఘటన ఇందుకు ఉదాహరణగా చెప్పొచ్చు. శాంతిభద్రతలను కాపాడే విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది. పోలీసులంటే నేరగాళ్లకు సింహస్వప్నంలా ఉండాలి. చట్టం నుంచి తప్పించుకోలేమని, ఏళ్లతరబడి జైళ్లలో మగ్గాలనే భయం ఉండాలి. ఈ నేరాలు నియంత్రించడంలో త్రికరణశుద్ధిగా వ్యవహరించ డంతో పాటు పాలకులు కూడా రాజకీయాలకు అతీతంగా వ్యవహరించితే తప్ప ఈ దారుణాలు ఆగే పరిస్థితి కన్పించడం లేదు.

రచయిత మేధావిలా ఆలోచించాలి. కానీ సగటు మనిషికి అర్థమయ్యేంత సులువుగా రాయాలి.



అరిస్టాటిల్

నమ్మకంతో సేవకునికి రహస్యాలు చెప్పడమంటే క్రమంగా అతనిని యజమానిగా మార్చుకోవడమే అవుతుంది.



డ్రైడెన్

## ప్రజావాక్కు

### సర్టిఫికెట్లు ఆపొద్దు

రాష్ట్రంలో ఇంటర్మీడియేట్, డిగ్రీ ఉన్నత విద్య, వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రభుత్వం ఇంకా చెల్లించాల్సి ఉంది. సర్కారు ఒక యేడాది విడుదల చేసి మరోసంవత్సరం నిధులు మంజూరు చేయకపోవడంతో ఆయాకళాశాల్లోని విద్యార్థులు ఒర్జినల్, జిరాక్స్‌ధృవపత్రాలు ఇవ్వకుండా విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోంది. కాలేజీ, లైబ్రరీ,స్పెషల్‌ఫీజు పేరిట ఫీజులుచెల్లించాలని ఆపుతున్నాయి. ప్రైవేట్ ఉద్యోగాల కోసమైనా సర్టిఫికెట్ల పరిశీలన కోసం కనీసంజిరాక్స్ పత్రాలు ఇవ్వడంలేదు.సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందికి పెట్టడంబాధాకరం.ఫీజుల పేరిట సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఆయా కళాశాలలు ఇబ్బంది పెట్టొదని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేస్తున్నాయి. విద్యార్థుల నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. ప్రభుత్వం ఉన్నత విద్యా మండలి,ఆయాకళాశాలలపె చట్టరీత్యాచర్యలు తీసుకోవాలి. ఇబ్బందిపెట్టే విద్యాసంస్థలకు నోటీసులు జారీ చేయాలి.

-తలారి గణేష్, వెల్లంకి యాదాద్రి జిల్లా

### సమైక్యపోరాటమే పరిష్కారం

ఇప్పటం గ్రామంలో అక్రమంగా ఇళ్ల కూల్చివేతపై జనసేన ఘాటుగా స్పందిస్తే మిత్రపక్షమైన బిజెపిలో కనీస స్పందన కరవైంది. రాష్ట్రంలో అరాచక పాలనకి వ్యతిరేకంగా జనసేన శ్రేణులు పోరాటం చూస్తుంటే మిత్రపక్షంగా ఉన్న బిజెపి వారు పాలకపక్షంతో లాలూచి రాజకీయం చేస్తూ ఏ సందర్భంలోనూ జనసేనకు కనీసం తన సంఘీభావాన్ని తెలపడానికి కూడా ముందుకు రావడం లేదు. ఇప్పటికైనా జనసేన అధినేత తన మిత్రులెవరో, మిత్రులుగా నటిస్తున్నదెవరో సమీక్షించుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### గవర్నర్ స్థానం వివాదాలకు నెలవు!

కేరళలోప్రభుత్వానికి, గవర్నర్‌గారికి మధ్య వివాదం పెరుగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో అక్కడి కేబినెట్ ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చింది.విశ్వవిద్యాలయాల ఛాన్సలర్‌గా గవర్నర్‌నితొలగిస్తున్నట్టు ఆఉత్తర్వుల ఆమోదంగవర్నర్ పేరు మీదుగానే జరగాల్సి ఉన్నందున ఆయనేసంతకం పెట్టాల్సి ఉంటుంది.కాబట్టిప్రభుత్వం ఆయన్నేఅభ్యర్థిస్తోంది. తనకు తానే ఆఛాన్సలర్ కుర్చీ నుండి తొలగించుకునే ఆర్డినెన్స్‌కు సంతకం చేసి ఆమోదించమని. చిత్రంగా ఉంది కదూ! వారధిగా ఉండాల్సిన గవర్నర్ స్థానం ఇలా వివాదాలకు నెలవు కావడం శ్రేయస్కరం కాదు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### భూతాపం తగ్గింపునకు కట్టుపడాలి

రాబోవు దశాబ్దకాలంలో భూతాపం తగ్గింపునకు అగ్రదేశాలు సహా అన్ని దేశాలు కట్టుపడాలి. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఈజిప్ట్‌లో జరుగుతున్న వాతావరణ సదస్సులో ప్రధానంగా గ్లోబల్‌వార్మింగ్‌ప్రభావం,గ్రీన్‌హౌస్ వాయువులతగ్గింపు, భూతాపం తగ్గించేందుకు వివిధ దేశాలు భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి భూమిపై ఉష్ణోగ్రతల నియంత్రణకు కృషి చేయాలి. గతంలో ప్యారిస్‌ఒప్పందం అమలు 1. డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్ర తలను తగ్గించే లక్ష్యానికి అగ్రదేశాలు ఏమాత్రం ప్రయత్నం చేయలేదు. ఐక్యరాజ్యసమితి కూడా అగ్రదేశాల వైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివిధ దేశాల ప్రభుత్వాధినేతలుకూడా తమరాజకీయ ప్రయోజనాలను పక్కన పెట్టి భూతాపంతగ్గింపునకు నూరుశాతం కట్టుపడాలి. కాలుష్యాన్ని వెదజల్లే పారిశ్రామిక సంస్థలపై ఉక్కుపాదం మోపాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ప్రభుత్వ అలసత్వం

గుజరాత్ మోర్బి వద్ద తీగల వంతెన కూలిన దుర్ఘటన ఇటీవలి చరిత్రలో కనీవిని ఎరుగనిది. బ్రిటిష్‌కాలం నాటి ఈ వంతెనకు ఇటీవల మరమ్మతులు చేసి కొద్ది రోజుల క్రితమే రాకపోకలకు అనుమతించారు. ఈ వంతెనకు పూర్తిస్థాయిలో మరమ్మతులు జరగకుండానే ట్రాఫిక్‌కి అనుమతించారన్న ఆరోపణలు దురదృష్టకరం.తీగలవంతెన అతిసున్నితమైనది.అయినప్పుడు ఇంకా ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సింది. ఒకసారి వంద మందిని మాత్రమే అనుమతించగల వంతెనపైకి ఐదువందల మందిని అనుమతించడంఅధికారుల నిర్లక్ష్యవైఖరికి నిదర్శనం.ఈవంతెన మరమ్మతులను హడావుడిగా పూర్తి చేశారనీ, పెద్దఎత్తున అవినీతిచోటుచేసుకుందని, పూర్తిస్థాయి పరీక్షలు నిర్వహించకుండానే సందర్శకుల అనుమతికి తెరిచారన్న కథనాలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ జరిపించాలి. పురాతన కట్టడాలపై ఏ ప్రభుత్వమైనాఅలసత్వం ప్రదర్శించడం సరికాదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఒక్క క్షణం ఆలోచించండి!

ఈ మధ్యకాలంలో కొందరు ఒంటరిగా బస్టాప్‌లలో ఉన్న ఆడ వాళ్లతో అసభ్యంగా ప్రవర్తిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు కొందరు ఆడవాళ్లు ధైర్యంగా ఇటు వంటి వారికి బుద్ధిచెబుతున్నా,చాలామంది ఎందుకొచ్చిన గొడవలే అని మౌనంగా భరిస్తున్నారు. ఇలా ఆడవాళ్లను వేధించే వాళ్లు ఇలాంటి పరిస్థితి తమ తోబుట్టువులు, కుటుంబ సభ్యులకు ఎదురైతే ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచిస్తే ఇక ఇటువంటి తప్పు ఎప్పుడూ చేయరు.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

# విశ్వసనీయత లోపమే కాంగ్రెస్‌కు శాపం!

*కాంగ్రెస్ పార్టీ నేటికీ సజీవంగా ఉందంటే మొన్నటి మునుగోడు ఎన్నికల్లో అభ్యర్థికి ఇరవైమూడువేల ఓట్లకుపైగా వచ్చాయంటే ఆనాడు స్వాతంత్ర్యసమరంలో పెద్దలుచేసిన త్యాగం, ఆతర్వాత ఇందిరా గాంధీ పేదప్రజల అభ్యున్నతికి చేపట్టిన సంస్కరణలు నేటికీ కొన్నివర్గాల మనస్సుల్లో స్థానంసంపాదించిపెట్టాయి.ఆ వర్గాలుకూడా కొందరి నాయకులచేష్టలతో,ప్రవర్తనలతో క్రమేపీదూరమైపోతున్నాయి. పార్టీ బలహీనమైపోతున్నది.ఇప్పటికైనా కాంగ్రెస్‌పెద్దలు ఆలోచించాలి.తమను ఒకనాడు ఆదరించిన వర్గాలే ఇప్పుడెందుకు దూరమవుతున్నాయో, విశ్వసించడంలేదో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసు కుంటే వారికేఅర్థమవుతుంది.ఆ కోణంలో ఆలోచించకుండా తమగొప్ప తమకు తుమ్మెద..అన్నట్లు వ్యవహరించుకుంటూ ముందుకుపోతే రాబోయేరోజుల్లో జెండాపట్టుకోవడానికి కూడా మనిషి దొరక్కపోవచ్చు.*

**దామెర్ల సాయిబాబ**

ఓటమి అనేది కుంగిపోవాల్సిందికాదు. మరింత మెరుగైన స్థితికి చేరుకోవడానికి పనికివచ్చే నిచ్చెన అన్నారు పెద్దలు. ఎంతో అనుభవంతో చెప్పిన మాటలు అవి. గతంలో ఎందరో పెద్దలు పరాజయంపాలై అందులో నుంచి పాఠాలు నేర్చుకొని తిరిగి నూతనోత్సాహంతో కదనరంగంలోకి దిగి లక్ష్యాన్ని సాధించారు. అయితే పరాజయం పాలుకావడానికి కారకులు,కారణాలు, తప్పిదాలు, పొరపాట్లు కూలంకషంగా చర్చించి భవిష్యత్తులో అలాంటివి మళ్లీమళ్లీ దొర్లకుండా చర్యలు చేపట్టి ముందుకు అడుగులు వేసిన నాడే అవి నిచ్చెనలా పనిచేస్తుంది.లక్ష్యాలను సాధించగలుగుతారు. తెలంగాణలో వరుసగా అవమానకర పరాజయాల పాలవుతున్న తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ ఆ దిశలో అడుగులు వేయకపోవడం దురదృష్టకరం. గత ఏడెనిమిదేళ్లుగా కాంగ్రెస్‌పార్టీ తెలుగురాష్ట్రాల్లో గడ్డుపరిస్థితి ఎదుర్కొంటున్నది. 2014 అసెంబ్లీ ఎన్నికల నుండి వరుసపరాజయాలపాలు కావడానికి కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? ఎక్కడ పొరపాట్లు జరుగుతున్నాయి? తదితర అంశాలు లోతుగా చర్చించి ఈ ఓటములతో గుణపాఠాలు నేర్చుకొని అడుగులువేయాలి. కానీ ఆకోణంలో రాష్ట్రనేతలు కానీ, అటు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ అధిష్టానవర్గం కానీ అంతగా ఆలోచించడం లేదేమోననిపిస్తున్నది. గెలుపు ఓటములు సహజమే కావచ్చు.కానీ అవమానకర వరుస పరాజయాల మాటేమిటి? ఇవన్నీ పట్టించుకోకుండా ఎన్నికల లోపాలు, అధికార దుర్వినియోగం, మద్యం, డబ్బు పంపిణీ వంటి పరనిందలతో కాలం గడుపుతున్నారేమోననిపిస్తున్నది. మొన్నటి మునుగోడు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘోరపరాయజంపాలైంది. 2018 ఎన్నికల్లో తొంభై ఏడువేలకుపైగా ఓట్లుసాధించి విజయదుందుభి మోగించినకాంగ్రెస్ పార్టీ ఈసారి అదే మునుగోడులో ఇరవైమూడువేల తొమ్మిది వందలకు పరిమితమై డిపాజిట్ గల్లంతయిందంటే ప్రజలకు ఎంత దూరమైపోతున్నదో అర్థం చేసుకోవచ్చు.మొన్న హుజురాబాద్‌లో అదే పరిస్థితి.అది కాంగ్రెసు సీటుకాదని సర్ది చెప్పుకొన్నారు. కానీ అంతకు ముందు సాధారణఎన్నికల్లో వచ్చిన ఓట్లు ఎన్ని? ఉప ఎన్నికల్లో వచ్చిన ఓట్లుఎన్నో పరిశీలిస్తే వారి మనసులకే అర్థమవుతుంది. మునుగోడు ఎన్నికలు అటు బిజెపి, ఇటు టిఆర్‌ఎస్ ప్రతిష్టాకరంగా తీసుకున్నాయి. ఎలాగైనా మును గోడు కైవసం చేసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి, టిఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పటిష్టమైన వ్యూహాన్నే రూపొందించారు. పధ్నాలుగు మందిపైగా మంత్రులు, ఎనభై మందికి పైగా శాసన సభ్యులతోపాటు పార్టీ యంత్రాంగాన్ని మొత్తాన్ని మోహరించారు. మరొకపక్క నిరుపేద, రైతులకు,వృద్ధులకు చేయూతనిచ్చేవృద్ధాప్య పింఛన్, రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి లాంటి పథకాలతో పాటు ఇరవై నాలుగు గంటలు కరెంటు నిరంతరాయంగా అందివ్వడం లాంటి కార్యక్రమాలు ప్రకటించి అమలు చేస్తున్నారు. చేసినవి, చేయబోయేవి చెబుతూ ఇంటింటికి వెళ్లి టిఆర్‌ఎస్ కార్యకర్తలు, నేతలు ప్రజలను తమదైన శైలిలో అభ్యర్థించారు. కొన్ని పథకాలు అసంపూర్తిగా ఉన్నా కళ్లముందు కన్పిస్తున్నాయి.మొత్తం మీద టిఆర్‌ఎస్ శ్రేణులు చావోరేవో అన్నట్లుగా మునుగోడుయుద్ధంలో పనిచేశారు. బిజెపి ఆస్థాయిలో లేకపోయినా గట్టి ప్రయత్నమే చేసింది. ముఖ్యంగా ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు గ్రామగ్రామానికి తిరిగి ఓటర్లను కలుసుకుని వారిని ఆకర్షించేందుకు గంటలతరబడి వారితో గడిపారు. కేంద్రమంత్రులు,పార్లమెంటు సభ్యులు పార్టీ పెద్దలు కాలికి బలపం కట్టుకొని తిరిగారు.కాంగ్రెస్‌కు సంబంధించి ఆ స్థాయిలో ప్రయత్నం జరగలేదని చెప్పొచ్చు. కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి దాదాపు ఒంటరిపోరు చేశారనే చెప్పొచ్చు. అప్పుడప్పుడు పిసిసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితోపాటు మరికొందరు నేతలు రోడ్‌షోలు,సభలు,కొన్ని సమావేశాల్లో ఆమెతోపాటుపాల్గొని ప్రసంగించినా కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక,అంగబలం లోటుకన్పించింది. గెలుపుకోసం కాంగ్రెస్‌వాదులంతా సమైక్యంగా త్రికరణశుద్ధిగా పనిచేయలేదని చెప్పొచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా నల్గొండ జిల్లాలో బలం ఉన్న భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**ఒక్క మాట**

కీలకమైన ఈ తరుణంలో ముఖంచాటేసి విదేశీపర్యటనకు వెళ్లారు. ఇక పిసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై ఉన్న కోపంతో కొందరు, టిఆర్‌ఎస్‌తో ఉన్న లోపాయికారి సంబంధాలతో మరికొందరు, వ్యక్తిగత అవసరాల కోసం ఇంకొందరు, ఇలా కాంగ్రెస్ నేతలు ఏదో ముఖం చూపించి ప్రచారంలో హాజరేసుకున్నారే తప్ప మనస్ఫూర్తిగా కాంగ్రెస్ అభ్యర్థికి చేయూతనివ్వలేదని చెప్పొచ్చు. ఇలాంటి కారణాలు ఎన్నో కాంగ్రెస్‌పై విశ్వాసాన్ని సన్నగిల్లేలా చేశాయి. కాంగ్రెస్‌కు ఓటువేస్తే గెలిచిన తర్వాత ఏదో కారణాన్ని చూపి ప్రత్యర్థిపార్టీలో కలిసిపోతారనే ప్రచారం పట్ల ప్రజల్లో నమ్మకం రానురాను పెరిగి పోతున్నది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పద్దెనిమిది స్థానాలు గెలుచుకోగా ప్రస్తుతం ఐదుగురు ఎమ్మెల్యేలు మాత్రమే కాంగ్రెస్‌పార్టీలో ఉన్న విషయాన్ని పలువురు గుర్తుచేస్తున్నారు. అందుకే అన్నింటికంటే నమ్మకం అనేది ఎంతో ముఖ్యం. ఇది లోపించిన నాడు ఎన్నిమాటలు చెప్పినా, మరెన్ని పథకాలు ప్రకటించినా, నిరుపయోగం. విశ్వసనీయత అనేది ఒక సంఘటనతోనో, ఒక్కరోజులోనో ఏర్పడేదికాదు. ఎంతో కాలంగా నిశితంగా పరిశీలించి ప్రవర్తన, చెప్పేమాటలు, చేసే పనులు, అన్నింటిని బేరీజు వేసుకున్నతర్వాతనే ఒకవ్యక్తిపై అభిప్రాయం ఏర్పడుతుంది.నమ్మకం, విశ్వసనీయత ఏర్పర్చుకోవడం ఎంతకష్టమో,అది పోగొట్టుకోవడం అంత సులభం. ఒక్కక్షణం చాలు. విశ్వసనీయత లేకపోతే సాక్షాత్తు భగవంతుడు దిగివచ్చి చెప్పినా నమ్మరనే విషయాన్ని చెప్పడానికి ఎన్నో పౌరాణిక ఉదంతాలు ఉన్నాయి. వ్యాసభారతంలో సాక్షాత్తు శ్రీకృష్ణభగవానుడే ఈ విషయాన్ని లోకానికి చాటిచెప్పాడు. కురుక్షేత్ర యుద్ధంఅనంతరం పాండవులకు రాజనీతి బోధించమని శ్రీకృష్ణుడు అంపశయ్యపై ఉన్న భీష్మాచార్యున్ని కోరుతాడు. అవసాన దశలో ఉన్న తాను ఎలా చెప్పగలనని, మాట్లాడే శక్తి లేదని, అయినా తనకు అవేవీ గుర్తురావడం లేదని, తన అసక్తతను వ్యక్తంచేశారు.జ్ఞాపక శక్తితో పాటు సంపూర్ణ ఆరోగ్యం,అన్ని ఇస్తానని కృష్ణుడు కోరగా, అవన్నీ నాకు ఇచ్చి నాతో చెప్పించడం కన్నా మీరే చెప్పవచ్చుకదా అని భీష్మాచార్యుడు బదులిచ్చాడు. కౌరవ,పాండవుల పోరు జరుగుతున్నప్పుడు యుద్ధభూమిలోనే అర్జునుడికి భగవద్గీతబోధించాను. కానీ ప్రయోజనం లేకుండాపోయింది. మీ జీవిత అనుభవంతో రాజ నీతిని వడబోసి చెబితే అది వారికి ఉపయోగపడుతుంది. భావితరాల కోసం నిలిచిపోతుందని కృష్ణుడు భీష్ముడి ఔన్నత్యాన్ని చెప్పకనే చెప్పాడు. ఇచ్చిన మాటకోసం రాజ్యాన్ని త్యజించడమే కాదు ఆజన్మంతా బ్రహ్మచారిగా, ఆదర్శజీవితం గడిపిన భీష్ముడిపై పాండవులకే కాదు, ఆ సామ్రాజ్యంలోని ప్రజలకు కూడా అపారమైన విశ్వాసం, నమ్మకం. ఆ కారణంగానే భీష్ముడితో రాజనీతిని శ్రీకృష్ణుడు చెప్పించాడు. ఇది విశ్వసనీయతకు ఉన్న ఉదాత్తత. తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి విశ్వసనీయత తగ్గిపోతున్నది. కోల్పోయిన విశ్వసనీయతను తిరిగి సాధించేందుకు ప్రజల్లో అభిమానం పెంపొందించేందుకు ఇప్పుడిప్పుడే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందులో భాగంగానే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జోడోయాత్ర ప్రారంభించారు. ప్రజల ఆదరణ లభిస్తున్నది కూడా. చివరిగా ఒక్కమాట. కాంగ్రెస్ పార్టీ నేటికీ సజీవంగా ఉందంటే, మొన్నటి మునుగోడు ఎన్నికల్లో అభ్యర్థికి ఇరవైమూడువేల ఓట్లకుపైగా వచ్చాయంటే ఆనాడు స్వాతంత్ర్య సమరంలో పెద్దలు చేసిన త్యాగం, ఆ తర్వాత ఇందిరాగాంధీ పేద ప్రజల అభ్యున్నతికి చేపట్టిన సంస్కరణలు నేటికీ కొన్ని వర్గాల మనస్సుల్లో స్థానం సంపాదించి పెట్టాయి. ఆ వర్గాలు కూడా కొందరినాయకుల చేష్టలతో, ప్రవర్తనలతో క్రమేపీ దూరమైపోతున్నాయి. పార్టీ బలహీనమైపోతున్నది. ఇప్పటికైనా కాంగ్రెస్ పెద్దలు ఆలోచించాలి. తమను ఒకనాడు ఆదరించిన వర్గాలే ఇప్పుడు ఎందుకు దూరమవుతున్నాయో, విశ్వసించడం లేదో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుంటే వారికే అర్థమవుతుంది. ఆ కోణంలో ఆలోచించకుండా తమగొప్ప తమకు తుమ్మెద...అన్నట్లు వ్యవహరించుకుంటూ ముందుకుపోతే రాబోయే రోజుల్లో జెండా పట్టుకోవడానికి కూడా మనిషి దొరక్కపోవచ్చు. ●

# మానవ హక్కుల అమలు అంతంత మాత్రమే!

**కనుక ఎల్లారెడ్డి**

మానవ హక్కులు పేరులోనే మానవుడి పేరు జొప్పించడంతో వీటికి విశేష ప్రాధాన్యత ఏర్పడింది. ఇవి అందరికి ఉపయుక్తంగా ఉన్నాయి. కాబట్టి సార్వజనీనమైనవి. 1948లో ఐక్యరాజ్యసమితి మానవ హక్కులను ప్రకటించింది. ఒక లక్ష్యంతో ఈ ప్రకటన ఐక్యరాజ్యసమితి చేసింది.విశ్వమంతా ఒకే కుటుంబం అనే భావన ప్రజల్లో బాగా నాటుకుపోయేటట్లు చేసింది. ఐక్యరాజ్యసమితి చొరవతోనే ఇవి విశ్వవ్యాప్తం అయ్యాయి. ఒక గుర్తింపువచ్చింది. వీటికి గొప్ప ఆశయాలు ఉన్నాయి. వాటిలో ప్రధానంగా రక్షణపొందే స్వేచ్ఛ, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం ప్రధానమైన ఆశయాలు. వ్యక్తులలో నిబిడీకృతమైన నైపుణ్యాలను వినియోగించుకునే స్వేచ్ఛ, ఆశయాలు బహు ఉత్తమంగా ఉన్నాయి. అయితే ఆచరణలో ఏవీ ఉండడం లేదు. ప్రతిచోట మానవ హక్కులకు అన్యాయమే జరుగుతోంది. మా హక్కు మాకు కావాలి అని నినదించడం చూస్తూనేఉన్నాం. ఇటీవల ఒకప్రైవేట్‌సంస్థ ఉద్యోగులను తొలగించడం దుమారం రేపింది.ఇది ఆ సంస్థలోనే కాదు నేడు చాలాసంస్థలలో ఉద్యోగులను తొలగించే ప్రక్రియ ఉంది.అలా తొలగించబడిన ఉద్యోగులకు తదుపరి ఎక్కడా ఉద్యోగంరాక, కుటుంబాలను పోషించుకోలేక సతమతమవుతున్నారు.కొన్ని కుటుంబాలలో ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. ఈవిధంగా జరగడం వారి హక్కును హరించడమే ఇక్కడ మానవ హక్కులుఎక్కడా? ఇది చూసే ఐక్యరాజ్యసమితి హక్కుల అధ్యక్షుడు వొల్కర్ టక్కర్ మానవ హక్కులు ఉద్యోగుల నైపుణ్యాలను గౌరవించడం ప్రధానం అని పేర్కొన్నారు.సంస్థ నుంచి ఉద్యోగులను తొలగించడం ద్వారా ఆయనస్పందిస్తూ ఉద్యోగులను తొలగించడంలో వారుఅభద్రతా భావంతో ఉంటారని, వారి కుటుంబాలు వీధినపడతాయని ఇది మంచి పద్ధతికాదని ఆసంస్థ నూతన యజమాని తెలియచేశారు. ఉద్యోగులను తొలగించాలి అనుకుంటే ముందుగా వారికి చెప్పి మీరు ఆరు నెలల్లోగా మరో ఉద్యోగం చూసుకోండి అని అప్పటి వరకు వారికి వచ్చే వేతనం ఇవ్వాలి. ప్రస్తుతం కొన్ని సంస్థలు అవేమీ ఇవ్వడంలేదు.ఇది ఎక్కువగా ఎక్కడ ఉందంటే భారత్‌లో కొన్నిరాష్ట్రాలలో ప్రైవేట్ సంస్థలలో పనిచేసేవారు ముఖ్యంగా బోధనాసంస్థలలో పనిచేసేవారు తమ హక్కులను కోల్పోతున్నారు.ఇక్కడ యాజమాన్యం వారిహక్కులు అణగద్రొక్కడం శోచనీయం.సదరు ఉద్యోగినెలలో మధ్యలో కొన్ని కారణాలవల్ల డ్రాప్ అయితే అంతవరకు అతనికి రావాల్సిన బకాయిలు చెల్లించాలి. ఇవేమీ సంస్థలు చేయడంలేదు. అంతవరకు అతను చేసిన శ్రమ అంతా నిరుపయోగం. ఏమైనా ప్రశ్నిస్తే వారు మధ్యలో వెళ్లారు మాకు, మాసంస్థకు నష్టంఅని యాజమాన్యం చెప్పడం, దానికి కొందరు ఉద్యోగులు ఎదురుతిరగడం,కొందరు మౌనంగా ఉంటున్నారు.ఇంకా కొన్నిసంస్థలలో ఉద్యోగి ఉండగానే అతనిస్థానంలో మరొకరిని చేర్చుకోవడం చూస్తే ఇక మానవ హక్కులు ఎక్కడ సమర్థవంతంగా పనిచేస్తున్నాయి? అనే ప్రశ్న ఉదయిస్తోంది. ఉద్యోగి తనంతట తానే తొలగిపోతే అతను పనిచేసిన దానికి వేతనం ఇవ్వాలి. తదనంతరం సంస్థ వారిస్థానంలో మరొకరిని నియమించుకోవచ్చు. ఇదంతా ఒక ఎత్తైతే కంపెనీ పని భారం తగ్గించుకోవాలని, లేక పొదుపు చర్యలు తీసుకోవాలని తలంచినప్పుడు కొన్ని ప్రముఖసంస్థలు ఉద్యోగులను తొలగించడం వారి హక్కులను కాలరాయడమే ఈ వివక్షతొలగాలి.అందుకే సంస్థలలో తప్పుడుప్రచారం ఉండకూడదని టర్క్ పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి హక్కును గౌరవించాలి.ఉద్యోగిని గౌరవప్రదంగా చూసుకోవాలి.ఉద్యోగులేసంస్థలకు మూలస్తంభం వంటివారు. ఊపిరి వారే, ఉద్యోగులే లేకపోతే సంస్థలు ఆగిపోతాయి. ●

# ఉద్యోగ సంఘ నేతలు విమర్శలకు అతీతులా?

**డాక్టర్ కోలాహాలం రామ్ కిశోర్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడే 1956లో, ఆ తర్వాత కూడా తెలంగాణ ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడ్డారు. వారు ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర ఏర్పాటును ఎంతమాత్రం అంగీకరించలేదు. వారి అనుమానాలు, అపోహలు, భయాలను ఖాతరు చేయకుండానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. పెద్దమనుషుల ఒప్పందం నియమాలు,హామీలను లక్ష్యపెట్టలేదు. ఆంధ్రపాలకులు తెలంగాణ ఉద్యోగులకూ అనేక ఇబ్బందులు కలిగించారు. చివరకు వారి ప్రోద్బలంతోనే 1969 తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంగా పోరాటం ప్రారంభమైంది. ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యోగులు పోలీసుల లాఠీదెబ్బలు, జైళ్లలో నిర్బంధాలుఎదుర్కొన్నారు. వారి వీరోచిత పోరాటంతోనే తెలంగాణలో అన్నివర్గాల ప్రజలనూ,రాజకీయ పార్టీలనూ, నాయకులనూ ఏకం చేసి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమబాట పట్టించారు.2001లో కూడా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రసమితి ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు సబ్బండ వర్గాలను కలుపుకొని రాస్తారోకోలు, రైలురోకోలు సాగర హారం, వంటావార్పు, ధర్నాలు, మిలియన్ మార్చ్ ఒకటి కాదు అనేక వినూత్న పోరాట విధానాలను చేపట్టారు. కవులు, కళాకారులు, మేధావులు, విద్యార్థులు మిగతా అన్నివర్గాల వారి తోడ్పాటుతో రాష్ట్ర సాధనాకృషి ఫలించింది. ఈ సందర్భంగా యన్.జి.ఓల పాత్ర మరువలేనిది. 1956 మొదలు నేటి వరకు ఉద్యోగ సంఘ నాయకులు ఆయా ప్రభుత్వాలతో సంప్రదించి అనేక ఉద్యమరూపాలలో పోరాడి అనేక ఘనవిజయాలు సాధించిన మాట నిజం. ఆ పోరాటాలు ఉద్యోగుల ఉద్యమ చరిత్రలో నిలిచిన మాట కూడా నిజం. అయితే బిజెపి రాష్ట్ర నాయకుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఉద్యోగుల గురించి కాదు. కొందరి ఉద్యోగ సంఘ నాయకుల ప్రవర్తన గురించి మాత్రమే. మునుగోడు యన్.జి.ఓ కార్యాలయంలో టి.ఆర్.ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌కు అనుకూలంగా యన్.జి.ఓ రాష్ట్ర అధ్యక్షుడు మామెండ్ల రాజేందర్ సమక్షంలో జిల్లా అధ్యక్షుడు మంత్రవాది శ్రవణకుమార్ బహిరంగ మద్దతు తెలిపి రాజకీయ ప్రసంగం చేయడం అభ్యంతకరం. ఉద్యోగ సంఘ నాయకులకు రాజకీయ ప్రసంగాలు దేనికి?అంత ఉత్సాహం ఉంటే ఉద్యోగాలకు రాజీనామా చేసి టి.ఆర్.యస్‌పార్టీ తరపున ప్రచారం చేస్తే ఎవరికీ అభ్యంతరం ఉండదు. తెలంగాణ యన్.జి.ఓ నాయకులు ప్రభుత్వానికి సంప్రదింపుల ద్వారా నివేదికలు సమర్పించి తమ న్యాయమైన డిమాండ్‌లు సాధించాలి.అవసరమైతే వివిధ పోరాటాల మార్గాల ద్వారా దశలవారీగా ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించుకోవాలి. అంతేకానీ తమ సొంత ట్రాన్స్‌ఫర్లు, తమ అనుచరుల అక్రమ ప్రమోషన్లు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కోసం తమ వ్యక్తిత్వాన్ని, సాటి ఉద్యోగుల ప్రయోజనాలకు గండి కొట్టరాదు. ముఖ్యంగా తెలంగాణ యన్.జి.ఓ సంఘ నాయకులు ఈ సమస్యలు పరిష్కారించలేదని ఉద్యోగులు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. అవి ఏమిటంటే ఒకటో తేదీన జీతం రావడం లేదు. 317 జి.ఓతో భార్యా భర్తలను విడగొట్టారు. వారి సమస్యలు పట్టించుకోలేదు.బదలీలు, పదోన్నతులు రావటం లేదు. పండితు



లు, పిఈటిల హామీలు నెరవేర్చడం లేదు. ఉద్యోగులకు అనేక సమస్యలున్నా పట్టించుకోకుండా ప్రభుత్వంతో యూనియన్ నాయకులు రాసుకపూసుకు తిరుగుతూ, తమతమ అనుచరుల ప్రయోజనాల కొరకే కృషిచేస్తున్న టిజిఓ,టిఎన్జీఓ ఉద్యోగ సంఘాల నాయకులు చిన్న చిన్న విమర్శలకే అసహనం ప్రదర్శించడం చూస్తుంటే నవ్వొస్తుంది. మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంలో డిఏ ఇవ్వకున్నా ఇచ్చినట్టు, ఉద్యోగుల కోర్కెలన్నీ సి.యం అంగీకరించినట్టు ప్రకటించడాన్ని ఏమనాలి? రాష్ట్రం డి.ఏ.లు ప్రకటించకపోయినా కిమ్మనని ఉద్యోగ సంఘాల నాయకులను ఏమనాలి? ఉద్యోగుల సరెండర్ లీవులు, ఇతర సప్లిమెంటరీ బిల్లులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు నెలల తరబడి పెండింగ్ పెట్టినా కిమ్మనని ఉద్యోగ సంఘాల నాయకులను ఎలా ఉపేక్షించాలి? ఒకే స్థానంలో నాలుగైదేళ్లుగా పనిచేయిస్తూ బదలీలు జరపకుండా ఇబ్బందులు పెడుతున్నా స్పందించని ఉద్యోగ సంఘాల నాయకులను ఏమనాలి? 10వ తారీఖు వరకూ జీతాలు రాకపోయినా చీటికిమాటికి వెళ్లి ప్రతీదానికి ఒకరోజు వేతనం విరాళంగా ప్రకటించే నాయక గణాన్ని ఏమనాలి? పీఆర్సీని మూడేళ్ల ఆలస్యం చేసి మొత్తం ఐ.ఆర్.సి.ని తీసేస్తే, ఒక సంవత్సరం ఆరియర్స్ ఇవ్వకుండా, ఇచ్చే ఆరియర్స్‌ని కూడా 12 విడతలుగా ఇచ్చి, పిఆర్సీ అనామలిస్ గురించి చర్చించని వారని ఏమనాలి? భార్యాభర్తలను ఒకే దగ్గర పనిచేసేటట్లు చూస్తామని ఇచ్చిన హామీపై అమలుకై ప్రశ్నించని వారిని ఏమనాలి? 317 జి.ఓను ఆదరాబాదరగా రూపొందించడం, అమలులో ఉద్యోగ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురాకుండా, హడావిడిగా అమలు చేస్తుంటే పట్టించుకోకుండా ఏమీ చేయలేక, ఉద్యోగుల మరణాలకు, ఆవేదనకు కారణమైన నాయకులను ఏమనాలి? నేటికీ 317 జి.ఓ అమలు పూర్తి కానేలేదు. ఆర్టీసీ ఉద్యోగులు తమఉద్యోగాలు పణంగా పెట్టి, ఆత్మహత్యలు చేసుకున్నా సాటి ఉద్యోగులకు నైతిక మద్దతు తెలపని వారినేమనాలి? విఆర్వో లాంటి రెవెన్యూ ఉద్యోగులను తీసేసివారిని వేరే డిపార్ట్‌మెంట్లకు విసిరేసినా పట్టించుకోని,చర్చించడానికి ఆలోచన చేయని వారిని ఏమనాలి?రిటైర్డ్ ఉద్యోగులకు దక్కాల్సిన ప్రయోజనాలను, బెనిఫిట్స్‌ను, అరియర్సును నెలలు నెలలుగా ఇవ్వకపోయినా పరిష్కరించకపోయే వారిని ఏమనాలి?ఉద్యోగుల పని ప్రదేశాలలో సరైన వసతులు, సదుపాయాలు లేకపోయినా ప్రశ్నించని వారినేమనాలి? మెడికల్ రీయింబర్స్‌మెంట్లు క్లెయిమ్స్, ట్రీట్మెంట్స్, కాంపన్సేషన్ విషయాలలో ఎన్నో సమస్యలున్నా పరిష్కరించలేని వారినేమనాలి? ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి. ఉద్యోగులు మాత్రం ప్రభుత్వ అవసరాలకు తగ్గట్టు వారివిధులు నిర్వర్తిస్తారు.అసలు సంఘాలు ఉన్నదే సభ్యుల సమస్యల పరిష్కారం కోసం. అయితే ఇప్పటివరకు ఎన్ని సమస్యలు పరిష్కరించారు? శ్వేత పత్రం విడుదల చేసి రాజకీయ నాయకుల కామెంట్స్ మీద స్పందించండి! రాజకీయ పార్టీల నాయకుల వలే ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడటమేమిటి? ప్రభుత్వానికి, అధికార పార్టీకి గుడ్డిగా మద్దతు తెలుపుతూ, ఎన్నికల సమయంలో అధికార పార్టీ తరపున ఆత్మీయసమ్మేళనాలను జరిపేటమేమిటి?భుజాలు తడుముకోవడంమాని, ఉద్యోగుల,పెన్షనర్ల బాగు కోసం ఆలోచన చేసి, పెండింగ్ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడం మంచిది. పైగా సర్వీసు రూల్స్ జి.ఓ.ఎమ్ఎస్.నెం.77, జి.ఎ.ఎస్‌సి నెం.19(1) ప్రకారం నేరంకూడా. ఉద్యోగులు రాజకీయ పార్టీలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగిఉండరాదు. రాజకీయ పార్టీలలోసభ్యత్వం స్వీకరించరాదు.ఎన్నికలలో ప్రచారం చేయరాదు. ఈ విషయాలు ఎన్.జి.ఓ నాయకులకు తెలియదనుకోవాలా? ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com




"ఉత్తమమైన రవాణా, అనుసంధానం, ఉత్పాదకత, స్థిరత్వం మరియు భద్రత కొరకు భవిష్యత్ తరం మౌలిక సదుపాయాల కల్పన కొరకు మా ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తున్నది."

**నరేంద్ర మోదీ**, ప్రధానమంత్రి

# రూ. 2,300 కోట్ల పెట్టుబడితో 3 జాతీయ రహదారి ప్రాజెక్టులకు శంఖుస్థాపన

## 'మెదక్-సిద్దిపేట-ఎల్కతుర్తి' సెక్షన్ లో పేవ్డ్ షోల్డర్స్‌తో రెండు వరుసల రహదారి విస్తరణ

(NH-765DG I పొడవు : 134 కి.మీ I వ్యయం: ₹ 1461 కోట్లు)

## 'బోధన్-బాసర-భైంసా' సెక్షన్ లో పేవ్డ్ షోల్డర్స్‌తో రెండు వరుసల రహదారి విస్తరణ

(NH-161BB I పొడవు : 56 కి.మీ. I వ్యయం: ₹ 644 కోట్లు)

## 'సిరొంచ - మహదేవ్‌పూర్' సెక్షన్ లో పేవ్డ్ షోల్డర్స్‌తో రెండు వరుసల రహదారి విస్తరణ

(NH-353C I పొడవు : 17 కి.మీ. I వ్యయం: ₹ 163 కోట్లు)

- 2014 నుండి తెలంగాణలో జాతీయ రహదారుల పొడవు రెండింతలు పెరిగింది.
- ప్రధాన మంత్రి ప్రస్తుత చొరవ, దీర్ఘ దృష్టితో తెలంగాణకు అత్యాధునిక మౌలిక సదుపాయాలతో మరింత మెరుగు పరుచుట.
- తెలంగాణ అభివృద్ధికి రూ. 6500 కోట్ల వ్యయంతో ఎకనామిక్ కారిడార్ల నిర్మాణం.
- హైదరాబాద్ చుట్టు 350 కి.మీ. పొడవైన రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) నిర్మాణంతో అనుసంధానం.
- హైదరాబాద్ నగరంలో రూ.3821 కోట్లతో ఫ్లైఓవర్లు & ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం.
- 207 కి.మీ. పొడవైన ఆధునిక జాతీయ రహదారుల నిర్మాణంతో తెలంగాణ అభివృద్ధి కోసం భారత ప్రభుత్వ ప్రయత్నాలు మరింత వేగవంతం.
- తెలంగాణలోని వ్యవసాయ, వస్త్ర మరియు పాల ఉత్పత్తి ప్రాంతాలకు మెరుగైన జాతీయ రహదారులతో అనుసంధానికి 3 ప్రాజెక్టులతో నిర్ధారణ.
- హైదరాబాద్ వరంగల్ ఇండస్ట్రియల్ కారిడర్, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను అనుసంధానించే ప్రాజెక్టుల ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు.
- తెలంగాణ మరియు మహారాష్ట్ర మధ్య అంతర్రాష్ట్ర కనెక్టివిటీని బలోపేతం చేయడం.
- బొగ్గు గనులు మరియు థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంతాలకు సులువైన మార్గం లభ్యం.
- బలమైన జాతీయ రహదారుల అనుసంధానం ద్వారా మేడారంలోని ప్రసిద్ధ గిరిజన పుణ్యక్షేత్రం (సమ్మక్క-సారక్క) మరియు బాసరలోని సరస్వతి ఆలయానికి త్వరగా చేరుకోవడానికి మెరుగైన సౌకర్యం.

## శ్రీ నరేంద్ర మోదీ

**ప్రధాన మంత్రి**

వారి అమృత హస్తాల మీదుగా

అధ్యక్షత వహించువారు

**డా. తమిళిసై సౌందరరాజన్**
గవర్నర్, తెలంగాణ

**శ్రీ వేంకటేశ్ నేత బోర్లకుంట**
పార్లమెంటు సభ్యుడు

**శ్రీ కె.చంద్రశేఖర్ రావు**
ముఖ్యమంత్రి, తెలంగాణ

**శ్రీ బండి సంజయ్ కుమార్**
పార్లమెంటు సభ్యుడు (లోక్‌సభ)

**జి. కిషన్ రెడ్డి**
కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంతం అభివృద్ధి శాఖ మంత్రివర్యులు

**శ్రీ కోరుకంటి చందర్**
శాసన సభ సభ్యుడు

**12 నవంబర్, 2022 (శనివారం) మధ్యాహ్నం 2.30 గం॥లకు**
**NTPC, రామగుండం నందు, తెలంగాణ**

**DD న్యూస్‌లో ప్రత్యక్ష ప్రసారంలో చేరండి**



మంత్రి సబితాఇంద్రారెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న విద్యార్థులు

## మంత్రి సబితాఇంద్రారెడ్డితో నిజాం కళాశాల విద్యార్థుల చర్చలు విఫలం

### ఆందోళన యథాతథం

**హైదరాబాద్(సైఫాబాద్), నవంబరు 11, ప్రభాతవార్త:** నిజాం కళాశాల హాస్టల్ విషయంలో విద్యార్థులకు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో విద్యార్థులు ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. శుక్రవారం ఉదయం 14 మంది అమ్మాయిలు మంత్రి నివాసానికి వెళ్ళి చర్చలు జరిపారు. హాస్టల్ విషయంతోపాటు ఇతర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వారు మంత్రికి సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హాస్టల్‌లో 50 శాతం డిగ్రీ విద్యార్థులకు, మిగిలిన 50 శాతం పిజి విద్యార్థులకు కేటాయిస్తామని చెప్పారు. అసరమైతే హాస్టల్ బిల్డింగ్‌పైన మరొక అంతస్తు వేసి డిగ్రీ విద్యార్థులకు కేటాయిస్తామని వివరించారు. దీంతో అమ్మాయిలు తాము మిగిలిన విద్యార్థులతో చర్చించి సాయంత్రం మాట్లాడతామని మంత్రికి తెలియజేసి కళాశాలకు రావడం జరిగింది. విద్యార్థులంతా ఏకమై మంత్రితో జరిపిన చర్చలకు అంగీకారం తెలపకుండా ఆందోళనలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మంత్రి ఆరు నెలల్లో కొత్త బిల్డింగ్ నిర్మిస్తామని అధికారిగా ప్రకటించారు. ఈ మేరకు మంత్రి ఆర్డర్ కాఫీని ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. 200 మంది విద్యార్థినీలకు సరిపడేలా హాస్టల్ బిల్డింగ్ నిర్మించేందుకు హెచ్‌ఎండిఎ అనుమతితోపాటు అవసరమైన నిధులను ఉస్మానియా యూనివర్సిటి రిజిస్ట్రార్ పేరిట రిలీజ్ చేసినట్లు ఆర్డర్ కాఫీలో పేర్కొన్నారు. మంత్రి ఆర్డర్ కాఫీ విడుదల చేయడంతో మంత్రి ఆర్డర్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు తాము ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. మధ్యాహ్నం నిజాం కళాశాలకు వచ్చిన ప్రొఫెసర్ కాశీం విద్యార్థులకు సంఘీభావం వ్యక్తంచేశారు. వారు విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పించారు.

## రైతు సంక్షేమంలో దేశానికే తెలంగాణ ఆదర్శం

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** రైతు సంక్షేమంలో దేశానికే తెలంగాణ ఆదర్శమని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. రైతే రాజుగా భావించిన ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి అండగా నిలిచారని సమాచార శాఖ కమిషనర్ తెలిపారు. 2014లో 1.34 కోట్ల ఎకరాలు ఉండగా, అది 2.3 కోట్ల ఎకరాలకు సాగు విస్తీర్ణం, 68 లక్షల టన్నులు ఉన్న పంటల ఉత్పత్తి 3.50 కోట్ల టన్నులకు పెరిగిందని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతు బంధు ద్వారా 9 విడతలలో 57,881 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశారు. అలాగే వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, రైతు



బీమా, చెరువుల పునరుద్ధరణ, సాగు నీటి ప్రాజెక్టులు, కల్తీ లేని నాణ్యమైన విత్తనాలు, రైతు వేదికలు, మద్దతు ధరకు పంటల కొనుగోలు వంటి వాటి ద్వారా రైతుల్లో వ్యవసాయం పట్ల విశ్వాసాన్ని కల్పించారు. పత్తి 41.83 లక్షల ఎకరాల నుండి 60.53 లక్షల ఎకరాలు, 35.83 లక్షల బేళ్ల నుండి 60.44 లక్షలకు చేరింది. అలాగే 2014 నుండి ఇప్పటి వరకూ 1,07,748 కోట్ల రూపాయల విలువైన 6.06 కోట్ల టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగింది. సాలీనా 10,500 కోట్ల రూపాయలను ఖర్చు చేసి వ్యవసాయానికి నాణ్యమై న ఉచిత విద్యుత్ సరఫరా చేస్తోంది. రైతు బంధు సొమ్ముతో వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరగనక్కర లేకుండా నచ్చిన పంటలను సాగు చేస్తున్నారు. అకస్మాత్తుగా మృతి చెందిన రైతు కుటుంబానికి అండగా రైతు బీమాను అమలు చేస్తూ ఇప్పటి వరకూ 88,963 కుటుంబాలకు పరిహారం అందిచింది. ఆధునిక పద్ధతులు తెలిపేందుకు 5 వేల ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారిని నియమించింది. ఆహార శుద్ధి పరిశ్రమ ద్వారా 6.66 లోల మందికి పంటల గిట్టుబాటు ధర కల్పించడం జరిగింది. ట్రాక్టర్లపై 273.5 కోట్ల రూపాయల పన్ను మాఫీ, మరో 41.6 కోట్ల రూపాయల పెండింగ్‌ను రద్దు చేసింది. గోదాముల సామర్థ్యం 39 లక్షల నుండి 68.28 లక్షల టన్నులకు పెంచింది. 9,406.67 కోట్ల రూపాయలతో ధాన్యం తదితర పంటలను సేకరించింది. నకిలీ, కల్తీ విత్తన విక్రేతలపై పీడీ యాక్టు నమోదు చేసి వాటిని అరికట్టింది. వ్యవసాయ యాంత్రీకరణ కింద ఇప్పటి వరకూ 963.26 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. దీంతో 94,537 ఉన్న ట్రాక్టర్లు 3.52 లక్షలకు, 6,318 ఉన్న హార్వెస్టర్లు 19,309కి చేరాయని కమిషనర్ తెలిపారు.

# ప్రియాంకగాంధీకి తెలంగాణ బాధ్యతలు!

- త్వరలోనే సమీక్ష.. దిద్దుబాటు చర్యలు
- అత్యధిక లిక్కర్ అమ్మకాలు రాష్ట్రంలోనే
- పిసిసి ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కిగౌడ్

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ లిక్కర్ పాలసీ పంజాబ్, ఢిల్లీ పాలసీనే కాపి కొట్టిందని, అత్యధిక లిక్కర్ సేల్ తెలంగాణలోనే అని పిసిసి ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కిగౌడ్ ధ్వజమెత్తారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వస్తే దుబాయ్, బొగ్గుబాయ్ ఉండదని సిఎం కెసిఆర్ చెప్పారన్నారు. ఎన్‌ఆర్‌ఐ శాఖ కూడా పెడతా అన్నారు. కథర్‌లో వేల మంది కార్మికులకు బయటకి పంపిస్తున్నారన్నారు. 25వేల మందిని బయటకు పంపారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏ చేస్తుందన్నారు. గల్ఫ్ కార్మికులకు రేషన్ కార్డులు కూడా తీసేసింది ఈ ప్రభుత్వం అన్నారు. ఎన్‌ఆర్‌ఐ పాలసీని వెంటనే అమలు చేయాలని, కేంద్రం కూడా ఎన్‌ఆర్‌ఐ పాలసీ తీసేసిందన్నారు.

ఖతార్ నుంచి వచ్చే కార్మికుల పని కల్పించాలన్నారు. యూనివర్సిటీ రిక్రూట్‌మెంట్ బోర్డు అని చెప్పి, ఇప్పటి వరకు నియామకాలు లేవన్నారు. తెలంగాణ లిక్కర్ పాలసీ పంజాబ్, ఢిల్లీ పాలసీనే కాపీ కొట్టారన్నారు. బెవరేజ్ కూడా వాళ్లకు సంబందించిన వాళ్లకు కట్టబెట్టారన్నారు. అత్యధిక లిక్కర్ సేల్ తెలంగాణలోనే ఉందన్నారు. డ్రగ్స్ అమ్మకాల్లో తెలంగాణ టప్ అయిందన్నారు. డ్రగ్స్ ఎపిసోడ్ ఏమైందో అర్థం కాలేదన్నారు. ప్రతి ఎన్నిక సీరియస్‌గానే తీసుకుంటుందన్నారు. అందరూ కలిసి పనిచేశారన్నారు. కంటిన్యూగా ఓడిపోవడం విచారకరం అన్నారు. తెలంగాణలో ప్రజల మద్దతు ఎందుకు రావడం లేదో దానిపై సమీక్ష చేయాలన్నారు. ధన ప్రభావం ఒక్కటి ఉండదన్నారు. ప్రియాంక గాంధీ త్వరలోనే తెలంగాణ బాధ్యతలు తీసుకుంటారన్నారు. త్వరలోనే సమీక్ష జరుగుతుం దన్నారు.

సమీక్షలే కాదు దిద్దుబాటు చర్యలు ఉంటాయన్నారు. జోడో యాత్రలో నాయకుల ఐక్యత కనపడింది. ఇది మంచి పరిణామం కాదన్నారు. కమ్యూనిస్టులు మాతో ఉండే ఇప్పుడు లేరు. టిడిపి కూడా పెంచుకునేపనిలో ఉందన్నారు. పార్టీ క్రమ శిక్షణకు వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై చర్యలు ఉంటాయన్నారు. తెలంగాణ లిక్కర్ పాలసీపై సిబిఐ విచారణ జరపాలన్నారు. తెలంగాణ లిక్కర్ పాలసీపై సిబిఐ విచారణ జరగాలన్నారు. రామగుండం



ఎరువుల ఫ్యాక్టరీని మూసేసింది బిజెపి అన్నారు. 2013లో పదివేల కోట్ల రుణమాఫీ చేసి, ఫ్యాక్టరీ తెరవడానికి కాంగ్రెస్ కృషి చేసిందన్నారు. ఇప్పుడేదో బిజెపి చేసినట్లు ప్రచారం చేసుకుంటుందన్నారు. ప్రజల దృష్టి మళ్లించేందుకు టిఆర్‌ఎస్, బిజెపి పంచాయతీ అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో దొంగలే దొంగ అన్నట్లుగా ఉందన్నారు. గవర్నర్‌కి అనుమానం ఉంటే హోంశాఖకు ఫిర్యాదు చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఫోన్ ట్యాప్ చేస్తుందని నిజం అన్నారు. ప్రతిపక్షం నాయకుల ఫోన్‌లు ట్యాప్ చేస్తున్నారన్నారు.

# పోలీసు పోస్టుల భర్తీలో మలి అంకం

- పార్ట్-2కు 2,37,862 మంది దరఖాస్తు
- త్వరలో దేహదారుఢ్య పరీక్షలు

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో ఎస్‌ఐ తత్సమాన, కానిస్టేబుల్ తత్సమాన పోస్టులతో పాటు అబ్కారీ, రవాణా శాఖల్లోని కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీకి మలి అంకంలో భాగంగా గురువారం రాత్రి పది గంటలతో ముగిసిన పార్ట్ 2 దరఖాస్తుల ప్రక్రియలో 2,37,862 మంది దరఖాస్తు చేసుకున్నారు. పోలీసు నియామక మండలి ఛైర్మన్ శ్రీనివాసరావు శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందులో పురుష అభ్యర్థులు 1,91,363 మంది మహిళా అభ్యర్థులు 46,499 మంది వున్నారు. వీరిలో ఎస్‌ఐ తత్సమాన పోస్టులకు 1,01,052, కానిస్టేబుల్ తత్సమాన పోస్టులకు 1,76,370, అబ్కారీ శాఖ కానిస్టేబుల్ పోస్టులకు 1,06,272, రవాణా శాఖలో కానిస్టేబుల్ పోస్టులకు 17,172 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో కొందరు ఒకటికి మించి పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు.

కాగా ఐటి, కమ్యూనికేషన్స్ విభాగంలో ఎస్‌ఐ పోస్టులకు 11,151, పోలీసు రవాణా విభాగంలో ఎస్‌ఐ పోస్టులకు 2,762, ఫింగర్ ప్రింట్ బ్యూరోలో ఏఎస్‌ఐ పోస్టుల కు 4,820, ఐటి, కమ్యూనికేషన్స్ విభాగంలో కాని స్టేబుల్ పోస్టులకు 16,816, పోలీసు రవాణా విభాగంలో డ్రైవర్ పోస్టులకు 16,891, ఫైర్ సర్వీస్ విభాగంలో డ్రై వర్, ఆపరేటర్ పోస్టులకు 7118, పోలీసు రవాణా విభాగంలో కానిస్టేబుల్ (మెకానిక్) పోస్టులకు 3,546 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం మీద అన్ని పోస్టుల కు కలిపి అర్హత పరీక్షలో 5,07,890 మంది ఉత్తీర్ణులు అవగా 2,37,862 మంది పార్ట్ 2 దరఖాస్తు ఫారాలను సమర్పించారు. అయితే కొందరు ఒకటికి మించిన పోస్టులకు దరఖాస్తు చేయడంతో ఈ సంఖ్య 4,63,970గా వుంది. వీటి శాతం 91గా వుంది. కాగా పార్ట్ 2 దరఖాస్తు సమయంలో చిన్నపాటి పొరపాట్లు చేసిన వారు దేహదారుఢ్య పరీక్షల సమయంలో సరిచేసుకునే అవకాశం ఇస్తున్నట్లు నియామక మండలి తెలిపింది. కాగా పార్ట్ 2 దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు రాష్ట్ర వ్యాప్తంగా 11 లేదా 12 కేంద్రాలలో దేహదారుఢ్య. క్రీడాంశాలకు సంబంధించిన పరీక్షలు త్వరలో నిర్వహించనున్నారు. ఇవన్నీ 25 రోజుల వ్యవధిలో పూర్తి చేయనున్నారు. ఈ పరీక్షలు హైదరాబాద్‌తో పాటు ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్లగొండ, సంగారెడ్డి, ఆదిలాబాద్. నిజా మాబాద్ జిల్లాలలో వుండనున్నా యి. కాగా దేహదారుఢ్య, క్రీడాంశాల పరీక్షలకు సంబంధించిన వివరాలను పోలీసు వెబ్‌సైట్‌లో త్వరలో వుంచుతామని నియామక మండలి వెల్లడించింది.

# ప్లాట్ల అభివృద్ధి పేరిట రూ.20 కోట్లు వసూలు

### విదేశాలకు పరారీకి యత్నించిన ఇద్దరు కేడీల అరెస్టు

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** రియల్ ఎస్టేట్ రంగంలో మరో భారీ మోసం వెలుగుచూసింది. ప్లాట్ల అభివృద్ధి పేరిట 20 మంది అమాయకుల నుంచి 20 కోట్ల రూపాయలు వసూలు చేసి ఎవరికి అనుమానం రాకుండా విదేశాలకు ఉడాయించేందుకు యత్నించిన ఇద్దరు ఘరానా కేడీలను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు.

నగరంలోని టోలిచౌకి ప్రాంతానికి చెందిన ఖాజా ముజీబుద్దీన్ (61), అతని కుమారుడు మహమ్మద్ జజిం ముజీబ్ (26)లు కలిసి 2026లో క్రిస్టల్ కన్‌స్ట్రక్షన్స్ పేరిట బోగస్ ఓ కంపెనీని స్థాపించారు. అనంతరం అదే ప్రాంతంలో గల ఓ వెంచర్‌ను అభివృద్ధి చేసేందుకని భూమి యజమానితో ఒప్పందం చేసుకున్నారు. ఈ సంద´ర్భంగా భూ యజమానితో సమానంగా వాటా తీసుకునేందుకు ఒప్పందం కుదిరింది. ఇదే సమయంలో ఈ వెంచర్‌లో ప్లాట్లు ఇస్తామని చెబుతూ 20 మంది స్థానికుల నుంచి 20 కోట్ల రూపాయలను డిపాజిట్‌గా తండ్రి, కొడుకు వసూలు చేశారు. ఈ గోల్‌మాల్ వ్యవహారం అంతా 2016లో జరిగింది. దీని తరువాత ఇద్దరు నిందితులు భూ యజమానికి న్యాయం చేయకపోగా ఇదే సమ యంలో ప్లాట్లు ఇస్తామని చెప్పి 20 మంది దగ్గర 20 కోట్లు తీసుకుని, వారికి కూడా న్యాయం చేయలేదు. దీంతో బాధితులు సిసిఎస్‌లో ఫిర్యాదు చేయగా దీనిపై కేసు నమోదయ్యింది. ఇదే సమయంలో ఈ గోల్ మాల్‌కు పాల్పడ్డ నిందితులు 20 కోట్ల రూపాయలతో తమ పేరిట, తమ కు టుంబ సభ్యుల పేరిట ఆస్తులను కొనుగోలు చేసి, విదేశాలకు ఉడాయించేందుకు రెడీ అయ్యారు. అయితే దీనిపై పక్కా సమాచారం అందుకున్న సిసిఎస్ పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేసి జైలుకు తరలించారు. సిసిఎస్ వైట్ కాలర్ నేరాల విభాగం ఎసిపి అశోక్ కుమార్ నేతృత్వంలోని పోలీసులు వీరిని అరెస్టు చేశారు.

## బస్తీ దవాఖానను సందర్శించిన ఎన్‌హెచ్‌ఎం సెక్రటరీ

**హైదరాబాద్(సైఫాబాద్), నవంబరు 11, ప్రభాతవార్త:** హిమాయత్‌నగర్ డివిజన్‌లోని ముత్యాల్‌బాగ్‌లోగల బస్తీ దవాఖానను శుక్రవారం న్యూఢిల్లీ నుంచి వచ్చిన నేషనల్ హెల్త్ మిషన్ కార్యదర్శి డాక్టర్ ఆధ్యాయత్ కుమార్ సింగ్ సందర్శించారు. ఆయనతోపాటు హైదరాబాద్ డిస్టిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ వెంకటి, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, బస్తీ దవాఖానాల రాష్ట్ర ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రుక్మారెడ్డి, హైదరాబాద్ సిటి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు బస్తీదవాఖానలో కొనసాగుతున్న అవుట్ పేషెంట్ సర్వీసెస్, టిలి మెడిసిన్ సర్వీసెస్, ల్యాబ్ సర్వీసెస్, ఎన్‌సిడి సర్వీసెస్, మెడిసిన్ పంపిణి తదితర అంశాలపై దవాఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అలాగే రోగులను కూడా విచారించి వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. మనోజ్‌రెడ్డిని అభినందించారు. గతంలో ఈ బస్తీ దవాఖానను నీతి అమోగ్ ప్రతినిధి బృందం సందర్శించి సంపూర్ణంగా సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇంతకు ముందు నిమ్స్‌లో పనిచేసిన మనోజ్‌రెడ్డి బెస్ట్ డాక్టర్ అవార్డును అందుకున్నారు. గత ఆగస్టు 15 వ తేదీన నగరంలో బెస్ట్ డాక్టర్ అవార్డును కూడా దక్కించు కున్నారు. బస్తీ దవాఖానలో స్టాఫ్ నర్సు కె.లక్ష్మి, ఎఎన్‌ఎం భవాని, అశా వర్కర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



మనోజ్‌రెడ్డి నుంచి వివరాలు తెలుసుకుంటున్న ఆధ్వాయత్‌కుమార్‌సింగ్

## ఆ ముగ్గురు ఆడబిడ్డల చదువుకు సహకరించడంతోపాటు ఉద్యోగం ఇస్తాం

### గవర్నర్ ట్వీట్‌కు భారత్ బయోటెక్ జెఎండి సుచిత్ర ఎల్లా స్పందన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 11:** భారత్ బయోటెక్ సంస్థ జేఎండీ సుచిత్ర ఎల్లా తన దాతృత్వాన్ని చాటుకున్నారు. పేదరికంతో ఇబ్బందిపడుతోన్న ముగ్గరు ఆడపిల్లలను చదివించేందుకు ముందు కొచ్చారు. పిల్లల విద్యకు సహకారం అందించడంతోపాటు జీనోమ్ వ్యాలీలోని తమ సంస్థలోనే అర్హతకు తగిన ఉద్యోగం ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చేసిన ఓ ట్వీట్‌పై భారత్ బయోటెక్ సంస్థ జేఎండీ సుచిత్ర ఎల్లా స్పందించారు. గవర్నర్ సూచించిన ముగ్గురు ఆడపిల్లల విద్యకు సహకారం అదించడంతోపాటు జీనోమ్ వ్యాలీలోని తమ సంస్థలోనే అర్హతకు తగిన ఉద్యోగం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. సుచిత్ర ఎల్లా స్పందించడంపై సంతోషం వ్యక్తం చేసిన గవర్నర్.. సుచిత్ర ఎల్లాకు హృదయపూర్వక కృత జ్ఞతలు తెలిపారు. ఆ ముగ్గురు పిల్లల వివరాలను గవర్నర్ కార్యాలయం నుంచి పంపిస్తామని రీట్వీట్ చేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లో ఆపరేషన్ రోప్ ఎఫెక్ట్

### ఫ్రీ లెఫ్ట్‌టర్న్‌ను అడ్డుకున్న 27,031 మందిపై కేసులు
### ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించిన 2,80,072 వాహనాలపై కేసులు
### ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన వ్యాపారులపైనా కేసులు

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** జంట నగరాలలో ట్రాఫిక్ వ్యవస్థను దారిలోకి తెచ్చేందుకు ఉద్దేశించిన ఆపరేషన్ రోప్‌లో భాగంగా గత సెప్టెంబర్ నెల 15వ తేదీ నుంచి ఈ నెల తొమ్మిదవ తేదీ వరకు ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన వ్యాపారులతో పాటు ఫ్రీ లెఫ్ట్ టర్న్‌ను అడ్డుకున్న వాహనదారులు, ట్రాఫిక్ నియమాలు పాటించ ని వాహనదారులపై పెద్ద సంఖ్యలో కేసులు నమోదు చేశారు. ఇందులో మొదటగా ఫ్రీ లెఫ్ట్ టర్న్‌ను అడ్డుకున్నందుకు 27,031 మంది వాహనదారులపై కేసులు నమో దు చేయగా ట్రాఫిక్ నియమాలు పాటించనందుకు 2,80,072 మంది వాహనదారులపైనా కేసులు నమోదు చేశారు. దీంతో పాటు ఫుట్‌పాత్‌లపై ఇష్టారాజ్యంగా వాహ నాలను పార్కింగ్ చేసినందుకు 11,236 మంది వ్యాపారులకు తాఖీదులు జారీ చేశారు. ఇదే సమయంలో ఫుట్‌పాత్‌లను భారీగా ఆక్రమించినందుకు 543 వ్యాపారుల పై ఎఫ్‌ఐఆర్‌లను నమోదు చేశారు. రోడ్లపై అడ్డదిడ్డంగా రోజుల తరబడి పార్కింగ్ చేసిన 5121 వాహనాలను పోలీసులు తొలగించారు.

కాగా ట్రాఫిక్ రాకపోకలకు తీవ్ర ంగా ఇబ్బందులకు కారణమవుతున్న 40 బస్ స్టాప్‌లు, 30 ఆటో స్టాండ్లు, 19 యూ టర్న్‌లను గుర్తించారు. ఇందులో 14 బస్ స్టాప్‌లను మరోచోటుకు మార్చగా మూ డింటిని కొంతమేర మార్చారు. 18 బస్ స్టాప్‌లను మరోచోటు కు మారుస్తున్నారు. ఇదే సమయంలో 19 ఆటో స్టాండ్లను కూడా మరోచోటుకు మార్చారు. సిటీ ట్రాఫిక్ వ్యవస్థను దారిలోకి తెచ్చేందుకు ట్రాఫిక్ పోలీసులతో పాటు బల్దియా ఇతర సర్కారీ విభాగాలు సంయుక్తంగా పలుచోట్ల పర్యటిస్తూ అక్కడి సమస్యలను స్వయంగా తెలు సుకోసాగారు.

## విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల జెఎసి ఆవిర్భావం

### రోస్టర్ విధానం అమలయ్యేదాకా ఉద్యమం ఉధృతం

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** విద్యుత్ శాఖలోని వివిధ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్‌లన్నీ ఏకతాటిపైకి వచ్చాయి. అన్ని సంఘాలతో కలిసి తెలంగాణ రాష్ట్ర 'విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల జేఏసీ'గా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్‌లోని గిరిజన భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ



అభివాదం చేస్తున్న జెఎసి నేతలు శ్యాంమనోహార్, నారాయణనాయక్, శ్రీనివాస్, మేడి రమేష్ తదితరులు

నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఛైర్మన్‌గా డి.శ్యాంమనోహార్, కోఛైర్మన్‌గా పి.నారాయణనాయక్, కన్వీనర్‌గా మాతంగి శ్రీనివాస్, కోకన్వీనర్లుగా రామ్‌జీ, రమేష్ మేడి, కె.చంద్రయ్య, ఎ.ఆనందం, పి.రాజనర్సు, ఎ.శ్రీరాంనాయక్, ఎల్.నెహ్రూ, బీచ్‌పల్లి మొత్తం 11మందితో కూడిన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్ సంస్థలు ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడిసిఎల్, ఎన్పీడిసిఎల్‌లో అనాలోచితంగా జారీ చేసిన జీవోవో 954 రద్దుచేసి.. విద్యుత్ ఉద్యోగుల డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో సినియారిటీని, మెరికట్‌కం, రోస్టర్‌కం, సీనియార్టీగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సబార్డినేట్ సర్వీస్ రూల్స్ 1996 కన్నా ముందు నుంచే డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో రోస్టర్ విధానముందని సమైక్యాంధ్రలో హక్కులంటాయిగానీ తెలంగాణలో ఉండవా అని ప్రశ్నించారు. కొంతమంది రిజర్వేషన్లు ఆపించడానికి కుట్ర చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# సంస్కరణలకు ఇంటర్ బోర్డు కార్యదర్శి సుముఖం

### సైన్స్ విద్యార్థులకు ప్రైవేటుగా అనుమతికి విద్యామంత్రి సబిత నో
### పరీక్ష ఫీజు పెంపును సైతం వద్దన్న మంత్రి
### ఆన్‌లైన్ మూల్యాంకనంపై ఆచితూచి అడుగులు వేయాలి

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** నాలుగేళ్ల తరువాత జరిగిన ఇంటర్ బోర్డు మీటింగ్‌లో సంస్కరణలు తీసుకురావడానికి బోర్డు కార్యదర్శి ప్రతిపాదనలు పెట్టగా వాటిలో కొన్నింటి అమలుకు బోర్డు ఛైర్మన్‌గా ఉన్న విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అనుమతించ లేదు. ప్రధానంగా సైన్స్ విద్యార్థులకు ప్రైవేటుగా పరీక్షలు రాసుకోవడానికి అనుతించాలని పెట్టిన ప్రతిపాదనలను మంత్రి తిరస్కరించారు. అలాగే ఇంటర్ విద్యార్థుల పరీక్ష ఫీజు పెంపును సైతం వద్దని వారించింది. వీటితోపాటు ఇంటర్ విద్యార్థుల జవాబు పత్రాల ఆన్‌లైన్ మూల్యాం కనంపై కూడా ఆచితూచి వ్యవహారించాలని మంత్రి సూచించింది. ఇంటర్ బోర్డు మీటింగ్ సుమారు 4 సంవత్సరాల తరువాత శుక్రవారం బోర్డు ఛైర్మన్ అయిన విద్యా శాఖ మంత్రి అధ్యక్షతన జరిగింది. సమా వేశంలో ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఓయూ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్, జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డితోపాటు ఇతర బోర్డు సభ్యులు పాల్గొన్నారు. సమావేశం 110 అంశాల ఎజెండాతో కొనసాగింది. వాటిలో 4 అంశాలను అప్రూవ్ చేయలేదు. మిగిలిన అంశాలన్నింటిపై బోర్డు మీటింగ్‌లో నిర్ణయం తీసుకున్నారు. ప్రధానంగా సైన్స్ విద్యార్థులకు ప్రైవేటుగా పరీక్షలు రాసుకోవడానికి అనుమతించాలని బోర్డు కార్యదర్శి ప్రవేశ పెట్టిన అంశంపై చర్చించి సైన్స్ విద్యార్థులకు ప్రైవేటుగా అనుమతించరాదని నిర్ణయించారు. సైన్స్ విద్యార్థులకు ప్రైవేటుగా అనుమతిస్తే.. నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)లో అనుమతి ఉండదని అందుకే ఆ ప్రతిపాదనను మంత్రి తిరస్కరించినట్టు తెలిసింది. ఆర్ట్స్ విద్యార్థులకు ఇచ్చినట్టుగా సైన్స్ విద్యార్థులకు ప్రైవేటుగా అనుమతిస్తే ఇబ్బందులు వస్తాయని మంత్రి సూచించినట్టు తెలిసింది. అలాగే ఇంటర్ విద్యార్థులకు 5 శాతం పరీక్ష ఫీజును పెంచాలన్న ప్రతిపాదనను సైతం అనుమతించలేదు. గత రెండేళ్లుగా దేశంతోపాటు.. రాష్ట్రంలోనూ కరోనా పరిస్థితులు నెలకొన్నాయని.. ప్రజల ఆర్థిక పరిస్థితులు బాగా లేవని.. కాబట్టి ఇంటర్ పరీక్ష ఫీజు ప్రతిపాదనను సైతం మంత్రి తిరస్కరించినట్టు సమాచారం. అకడమిక్ పరంగా అనుమతులు లేకుండా కొనసాగే సెక్షన్లకు విధించే జరిమానాలను మూడింతలు పెంచడానికి బోర్డు నిర్ణయం తీసుకుంది. ఇంటర్ బోర్డు ఇచ్చే అనుబంధ గుర్తింపు ఫీజును, ఇన్‌స్పెక్షన్ ఫీజును సైతం పెంచింది. రాష్ట్రంలోని 407 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో బయోమెట్రిక్‌లను ఏర్పాటు చేసి.. వాటి ద్వారా బోధన, బోధనేతర సిబ్బంది హాజరును పరిశీలించనున్నారు. ఇందుకోసం ఇంటర్ బోర్డు ఏడాదికి సుమారు రూ. 66 లక్షలను బయోమెట్రిక్ పరికరాలకు రెంట్‌గా చెల్లించనుంది. అలాగే ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో బోధన, బోధనేతర సిబ్బందితోపాటు.. విద్యార్థుల హాజరుకు సైతం బయోమెట్రిక్‌ను ఉపయోగించాలని నిర్ణయించారు. అది ఈ ఏడాది నుంచే ప్రారంభించాలని నిర్ణయించారు. వచ్చే ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో సెకండ్ లాంగ్వేజెస్(తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, అరబిక్, పర్షియన్ తదితర) సిలబస్‌ను మార్చాలని నిర్ణయించారు. ఎంపీసీలో ద్వితీయ సంవత్సరం గణితం సబ్జెక్టులో మార్పులు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఎంపీసీ, ఎంఈసీ విద్యార్థులకు ఒకేరకంగా గణితం సబ్జెక్టుల్లో సిలబస్‌ను కొనసాగిస్తున్నారు. అయితే ఎంపీసీ వారికి అవసరమైనంత సిలబస్.. ఎంఈసీలోని విద్యార్థులకు అవసరం ఉండదని.. కాబట్టి ఎంఈసీ విద్యార్థులకు కొనసాగే గణితం సబ్జెక్టులో మార్పులు చేయాలని నిర్ణయించారు. అలాగే సీఈసీలోని కామర్స్ పేరును ఇకపై కామర్స్ అంట్ అకౌంటెన్సీగా మార్చాలని నిర్ణయించారు. కొత్తగా ఇంగ్లీష్ సబ్జెక్టుకు ప్రాక్టికల్స్‌ను నిర్వహించడం కోసం ఇంగ్లీష్ ల్యాబ్స్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నాట్టు తెలిసింది. ఆన్‌లైన్‌లో ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం అంశంపై కూడా చర్చించారు. గతంలోనే దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ప్రతిపాదనలు పంపించగా వద్దని చెప్పిన సందర్భం ఉన్నందున.. అలాగే లక్షలాది జవాబు పత్రాల ఆన్‌లైన్ మూల్యాంకనం అంటే సమయం పడుతుందని.. ఒకేసారి కాకుండా దశల వారీగా ప్రారంభించి ఫలితాలను బట్టి పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ మూల్యాంకనం చేపడితే బాగుంటుందని సమావేశంలో అభిప్రాయపడ్డట్టు సమాచారం. అలాగే ఆన్‌లైన్ మూల్యాంకనం చేపడితే ప్రస్తుతం అయ్యే ఖర్చు కంటే ప్రతి జవాబు పత్రానికి అదనంగా రూ. 50 ఖర్చు చేయాల్సి వస్తుందని కాబట్టి వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఈ ఏడాదిలో కేవలం తక్కువ జవాబుపత్రాలు ఉండే లాంగ్వేజెస్‌లో పరిశీలించిన అనంతరం ఆన్‌లైన్ మూల్యాంకనంపై నిర్ణయం తీసుకోవాలని సమావేశంలో చర్చించినట్టు తెలిసింది. ఇంటర్ బోర్డు పరిధిలో 52 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. వాటిని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ద్వారా భర్తీ చేయాలని నిర్ణయించారు. వీటితోపాటు రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఉన్న డీఐఈవో ఆఫీసుల్లో 18 ఆఫీసుల్లో రెగ్యులర్ సిబ్బంది ఉన్నారని.. మిగిలిన 15 జిల్లాల్లో రెగ్యులర్ సిబ్బంది లేకపోవడంతో.. ఒక్కో జిల్లాలో ఒక జూనియర్ అసిస్టెంట్, ఒక డాటా ఎంట్రీ ఆపరేటర్, ఒక ఆఫీస్ సబార్డినేట్‌లను భర్తీ చేసుకోవడానికి బోర్డు మీటింగ్ బోర్డు అనుమతి ఇచ్చింది. మొత్తంగా 4 సంవత్సరాల తరువాత జరిగిన ఇంటర్ బోర్డు మీటింగ్‌లో 110 అంశాలపై చర్చించారు. గతంలో తీసుకున్న చాలా నిర్ణయాలకు ఈ బోర్డు మీటింగ్‌లో ర్యాటిఫికేషన్‌ను తీసుకున్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన మీటింగ్ మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగింది.

తెలంగాణ ప్రభుత్వం
**తూప్రాన్ మునిసిపాలిటీ కార్యాలయం, మెదక్ జిల్లా.**
E.Mail:municipalitytoopran@gmail.com, Contact No.9866296751

Lr.No.E1/59/2022 **కొటేషన్ ప్రకటన** తేది: 10.11.2022.

ట్రాక్టర్ మౌంటెడ్ స్వీపింగ్ మెషీన్, ఓపెన్ జిమ్ ఐటమ్‌లు, ఆటల పరికరాలు, మొక్కలు మరియు చెట్లు, ఇనుప ట్రీ గార్డ్‌లు ప్లాస్టిక్ ట్రీ గార్డ్‌లు, కార్యాలయ భవన ఫర్నీచర్, సెంట్రల్ డివైడర్‌పై డ్రిప్ పద్ధతి, పోల్స్‌తో బటర్ ఫ్లై లైట్స్, హైమాస్ట్ లైట్లు వగైరా పరికర సామాగ్రి ఏర్పాటుకు కొటేషనులు కోరబడుతున్నవి. 1 కొటేషన్ దాఖలుకు తెరచు తేది: 11.11.2022 ఉ.11.51 గం.లు. 2. కొటేషన్‌లు దాఖలుకు ముగింపు తేదీ 15.11.2022 సా.4.00గం.లు. తదుపరి వివరాలు మరియు స్పష్టీకరణలను తూప్రాన్ మునిసిపాలిటీ, అన్ని పనిరోజులలో కార్యాలయ వేళలలో కమిషనర్ లేదా మునిసిపల్ ఇంజనీర్ నుండి పొందవచ్చును.

DIPR.No.8863–PP/CL/Advt/1/2022-23 తేదీ: 11.11.2022 సం/-.మునిసిపల్ కమిషనర్, తూప్రాన్ మునిసిపాలిటీ.

**నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్**
(రాష్ట్ర చట్టం క్రింద స్థాపించబడిన విశ్వవిద్యాలయం)
ఫోన్: 040-23489000 / 9244-040-23396552, ఫ్యాక్స్: 040-23310076,
పంజాగుట్ట, హైదరాబాద్-500082, తెలంగాణ, వెబ్‌సైట్: www.nims.edu.in

RC.No.:PlngII/72/A/2017/Pul ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 04.11.2022

ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ (www.eprocurement.gov.in) ద్వారా మల్టీ పారామీటర్ మానిటర్లతో కూడిన అనెస్తీషియా వర్క్ స్టేషన్ల సరఫరాకు బిడ్‌లు ఆహ్వానింపబడుచున్నవి. బిడ్‌లో పాల్గొనేందుకు మీ సంస్థ ఆసక్తి ఉన్నట్లయితే దయచేసి వెబ్‌సైటు: http://www.eprocurement.telangana.gov.in ను సంప్రదించంగలరు

DIPR.No.2236-DP/CL/Advt/1/2022-23 తేదీ: 11.11.2022 సం/-.మెడికల్ సూపరింటెండెంట్.

**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT-1)**
**3rd Floor, Triveni Complex, Abids, Hyderabad.**

**Case OA No.504 OF 2020**

Summons under sub section (4) of section 19 of the Act, read with sub rule(2A) of rule 5 of the Debt Recovery Tribunal(Procedure) Rules 1993.

**Canara Bank Ameerpet Branch** ...Applicant Bank
VS
K Srinivas Reddy S/o. Ashi Reddy **...Defendant-2**

Between
CANARA Bank
Ameerpet Branch, Hyderabad Dist. Rep. by P Srinivas Murthy
S/o.P Krishna Murthy, **Aged 51 Years, Occ. Chief Manager R/o. Hyderabad**
...Applicant Bank
AND
K Srinivas Reddy S/o. Ashi Reddy,
Prop. of M/s. Jyothi Transport Services Address. Plot No. 7,Uma Nagar,
New Bowenpally, Secunderabad Cell No. 93969 77111 ....Defendant-2

**SUMMONS**

WHEREAS, **OA. No. 504/2020** was Listed before **Hon'ble Registrar/PO** on 21/10/2022 (Date of Filing/Last date of Hearing).
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue Summons/ Notice on the said Application under Section 19(4) of the Act.**(OA) filed against you for Recovery of debts of Rs.81,55,854.79 Paisa** (Application along with Copies of documents etc. Annexed).
In accordance with sub section (4) of section 19 of the Act, you, the defendants are directed as Under.
(i) to show cause within Thirty days of the Service of Summons as to why relief prayed for Should not be granted.
(ii) to disclose particulars of Properties or assets other than properties and assets specified by the applicant under serial Number 3A of the Original Application.
(iii) you are Restrained from dealing with or disposing of Secured Assets or such other Assets and properties disclosed under Serial Number 3A of the Original Application, pending hearing and disposal of the Application for attachment of Properties.
(iv) you shall not transfer by way of Sale, Lease or Otherwise, except in the Ordinary Course of his business any of the assets over which Security interest is Created and/ or other Assets and Properties specified or disclosed under serial Number 3A of the Original Application without the prior approval of the Tribunal.
(v) you shall be liable to account for the Sale Proceeds realised by Sale of Secured Assets or other assets and properties in the ordinary Course of business and deposit such Sale proceeds in the Account maintained with the bank or financial institutions holding Security Interest over such Assets.
You are also directed to file the Written Statement with a Copy thereof furnished to the Applicant and to **appear before PO/Registrar on 04/01/2023 at 10.30 AM.** failing which the Application shall be heard and decided in your Absence.
Given under my hand and the Seal of this Tribunal on this date.21/10/2022

**Counsel For the Petitioner/ Applicant Bank**
**Dr. Shaik Faheemullah, M.Com.,** M.A., LL.B., Ph.D (Osm), ADVOCATE,
Hyd. Office: Flat No.E-2, 2nd floor, Santokh Tower,Kind Koti, Hyderabad-1, Cell No.9703957861.

# మునుగోడు ఉపఎన్నిక నిర్వహణలో

# నిబంధనలు, నిష్పాక్షికతకు నీళ్లొదిలిన ఇసి

## పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త :** మునుగోడు ఎన్నికల నిష్పక్షపాతంగా నిబంధ నలకు అనుగుణంగా నడపడంలో ఎన్నికల కమిషన్ విఫలం అయిందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షలు నిరంజన్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నేషనల్ మీడియాలో కూడా మునుగోడులో మద్యం డబ్బు పంపిణీ జరిగిందని ఫోటోలతో సహా ప్రసారం అయ్యాయి. దేశంలో మునుగోడు ఎన్నికలు అత్యంత ఖరైదైనా ఎన్నికలు అన్ని నిరూపితం అయ్యాయన్నారు. ఎన్నికల సజావుగా జరగాలంటే అధికార పార్టీ, ఎన్నికల సంఘం నిబంధనలు పాటించాలన్నారు. కేంద్ర, రాష్ట్రాలలో అధికారంలో ఉన్న పార్టీలు డబ్బు విచ్చల విడిగా పంచారన్నారు. ఎన్నికల ఆధారాలు చూపినా చర్యలు తీసుకోలేదన్నారు. మునుగోడు నుంచి ఇతర ప్రాంతాల వాళ్లను పంపడంలో విఫలం అయ్యారన్నారు. అధికారులను సస్పెండ్ చేసిన అక్కడ మార్పు లేదన్నారు. డబ్బులు అనేవి మునుగోడుకు ఎలా వచ్చాయనేది విచారణ జరిపించాలన్నారు. ఎన్నికల కమిషన్ కమిషన్‌కు లేఖ రాశారు. ఎవరు బాధ్యులు అనేది తేల్చి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నానన్నారు. గత రెండు మూడు ఎన్నికల్లో సీనియర్ సిటిజన్‌కు ఇంటి నుంచే ఓటు వేసేకునే వెసులుబాటు కల్పించారన్నారు. వాటిని కూడా 15000వేలకు ఒక్కటి అమ్ముకున్నారన్నారు. మంత్రి మల్లారెడ్డి ఓట్లు వస్తే తన సంస్థల్లో అవకాశం కల్పిస్తాం అని ప్రకటిస్తాడన్నారు. రెండు రాష్ట్రాలలో తెలుగుదేశం రావాలని కలలు కంటున్నాడన్నారు. డబ్బు ఖర్చు చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడైన కాసాని జ్ఞానేశ్వర్‌ను పార్టీలోకి తీసుకున్నాడన్నారు.

## భారత్‌లో ప్రపంచ మహిళా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు



**న్యూఢిల్లీ, నవంబరు 11 :** మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌పోటీల్లో భారత్ మరో మైలురాయిని సాధించింది. 2023 ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు భారత్ ఆతిథ్యం ఇస్తోంది. ఇందుకు సంబంధించి అంతర్జాతీయ బాక్సింగ్ అసోసియేషన్ బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలు కీలక ఒప్పందంచేసుకున్నాయి. అంతర్జాతీయ బాక్సింగ్ అసోసి యేషన్ అధ్యక్షుడు ఉమర్ క్రెమ్లెవ్, భాక్సింగ్ సమాఖ్య అధ్యక్షుడు అజయ్‌సింగ్ సమక్షంలో ఢిల్లీలో ఈ ఒప్పందం జరిగింది. ప్రపంచ ఛాంపియన్ నిఖత్‌జరీన్‌కూడా పాల్గొంది. భారత్‌లో జరగనున్న మూడో మహిళా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌గా ఈపోటీలు నిలుస్తాయి. 2017లో మహిళల యూత్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ భారత్‌లో జరిగింది. చివరిసారిగా న్యూఢిల్లీ వేదికగా 2018లో భారత్‌లో అంతర్జాతీయ టోర్నీ జరిగింది. వీటిలో భారత మహిళలు నాలుగు పతకాలుసాధించారు. 2023లో జరిగే ప్రపంచ మహిళల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో మొత్తం 19.50 కోట్ల ప్రైజ్‌మనీ ఉంది. గోల్డ్‌మెడల్‌సాధించినవారికి రూ.81 లక్షలు ఇస్తారు. ఇటీవలికాలంలో భారత్ ఆసియా, కామన్వెల్త్, అంతర్జాతీయ ఈవెంట్లలో బాక్సింగ్‌పరంగా దూసుకువెళుతోంది. ప్రపంచ వ్యాప్తంగా భారత మహిళలు పాల్గొన్న 12 ఛాంపియన్‌షిప్‌లలో పది గోల్డ్‌తోపాటు 39 పతకాలను సొంతంచేసుకున్నారు. భారత్‌లో అంతర్జాతీయ పోటీలునిర్వహణపై ఐబిఎ అధ్యక్షుడు క్రెమ్లెవ్ హర్షం ప్రకటించారు.

### ఎపి, తమిళనాడులో పార్టీలకు అతీతంగా ప్రధానిని ఆహ్వానిస్తుంటే

## తెలంగాణలో టిఆర్ఎస్ నేతలు స్వాగతించడం లేదు: ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** ఎపి, తమిళనాడులో పార్టీలకు అతీతంగా ప్రధాని మోడి పర్యటనను ఆహ్వానిస్తుంటే తెలంగాణలో మాత్రం టిఆర్ఎస్ నేతలు స్వాగతించడం లేదని బిజెపి ఎంపి లక్ష్మణ్ ఆరోపించారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రధాని పాల్గొనే అధికారిక కార్యక్రమాలకు సిఎం కెసిఆర్ దూరంగా ఉంటారన్నారు. ఇది సబబు కాదని, రాజకీయాలు, అభివృద్ధికి మధ్య వ్యత్యాసాలను సిఎం కెసిఆర్ గుర్తించడం లేదన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రధాని పాల్గొనే కార్యక్రమానికి కెసిఆర్ హాజరవ్వాలన్నారు. దగ్గరుండి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయమని మోడీ ఆగిపోవాల్సి ందిపోయి కా ర్యక్రమాలు రాకుండా సరికాద న్నారు. ఇత రాష్ట్రాల్లో బిజెపేతర ప్రభుత్వాలు ఉన్నా మోడీ అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు.

## టీమిండియాకు ప్యాడీ ఆప్టన్ గుడ్‌బై

### సెమీస్ నిష్క్రమణతోనే ముగిసిన కాంట్రాక్టు

**న్యూఢిల్లీ, నవంబరు 11 :** టి20 ప్రపంచకప్‌లో టీమిండియా ఓటమి తర్వాత భారత్‌ఫాన్స్‌ను నిరాశ నైరాశ్యం ఆవహించాయి. బాధ అవమానం నిస్పృహయత అన్నీ కలగలిసిన స్థితిలో టీమిండియా క్రికెటర్లు ఉండగా ఒక్క వికెట్‌కూడా తీయలేకపోవడంపట్ల ఫ్యాన్స్ ఆగ్రహంతో ఉన్నారు. ఈ ఓటమితో భారత టి20 జట్టులో మార్పులు తథ్యమని, సీనియర్లస్థానాన్ని యూత్‌బ్లడ్‌తో భర్తీచేస్తారన్న అంచనాలు పెరిగిపోయాయి. సునీల్ గవాస్కర్‌లాంటి మాజీలు ఇప్పటికే ఆ అంచనాలు వెల్లడించారు. బిసిసిఐ రిటైర్మెంట్ కోరకపోయినా ఆటగాళ్లు తమంత తామే స్వచ్ఛందంగా టి20లనుంచి తప్పుకునే అవకాశం ఉందని ప్రచారం పెరిగింది. సెమీస్‌లోభారత జట్టు నిష్క్రమించగానే టీమిండియాలో ఒక వికెట్ పడింది. మెంటల్ కండిషనింగ్‌కోచ్‌గాపనిచేస్తున్న ప్యాడీ ఆప్టన్ కాంట్రాక్టు ముగిసింది. దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ అయిన ప్యాడీ ఆప్టన్‌కు భారత్‌క్రికెట్‌తో సుదీర్ఘ బంధం ఉంది. దేశవాళీ స్థాయిలోను భారత జట్లకు సేవలందించారు. ఈ ఏడాదిజులైలోనే ఆయన మెంటల్‌కండిషనింగ్‌కోచ్‌గా వచ్చారు. టీమిండియా మాజీ కోచ్ గ్యారీ కిర్‌స్టిన్‌కు మంచి స్నేహితుడైన ఆప్టన్ 2008లో భారత్‌జట్టుకు పనిచేసారు. 2011 వన్డేకప్ గెలిచిన సమయంలో ఆయన మెంటల్‌ఫిట్‌నెస్ కోచ్‌గా ఉన్నారు. ప్రంపంచంలోనే సంపన్న పాపుల్‌కోచ్‌ల్లో ఒకడిగా ప్యాడీ ఆప్టన్ గుర్తింపుపొందారు. ఐపిఎల్‌లో పూణె వారియర్స్,రాజస్థాన్‌రాయల్స్, ఢిల్లీ డేర్‌డెవిల్స్‌కు కూడా ఆయన హెడ్‌కోచ్‌గాపనిచేసారు. మ్యాచ్‌కు ముందు క్రికెటర్లు సెక్స్‌చేస్తే వారి పనితీరు మెరుగుపడుతుందని ప్యాడీ ఆప్టన్ గతంలో భారత క్రికెటర్లకు సూచించారు. ఆప్టన్ ఈనెల ఐదున కోహ్లీతోకలిసి బర్త్‌డే జరుపుకున్నాడు.

**డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (DRDO)**
**రిక్రూట్‌మెంట్ & అసెస్‌మెంట్ సెంటర్ (RAC)**
లక్నో రోడ్, తిమర్‌పూర్, ఢిల్లీ-110054

**ప్రకటన నెం.141 క్రింద సైంటిస్ట్ 'బి' పదవులకు భర్తీ ప్రక్రియ**
**లైఫ్ సైన్సెస్ యొక్క ఎనిమిది విభాగాల్లో 37 ఖాళీలు**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ప్రకటన నెం.141 ద్వారా డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (DRDO) యందు 'బి' సైంటిస్టు మరియు భారత సాయుధ సేవలయందు సైంటిస్టు 'బి' కేడర్ గల పద్ధతి **20 అక్టోబరు, 2022న RAC యొక్క వెబ్‌సైటు (https://rac.gov.in) మరియు 29వ అక్టోబరు, 2022న ఎంప్లాయ్‌మెంట్ న్యూస్ యందు ప్రచురింపబడినది. RAC వెబ్‌సైటుపై ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు లింకు 31వ అక్టోబరు 2022న యాక్టివేట్ చేయబడినది.**

**ప్రకటన యొక్క వివరముల సారాంశం దిగువ విధంగా గలదు:**

| | |
|---|---|
| పే-స్కేలు : | లెవెల్-10 (7వ CPC) పే మ్యాట్రిక్స్ (రూ.56,100/-). మొత్తం పారితోషికం (HRA మరియు ఇతర అన్ని అలవెన్సులతో కలుపుకొని) జాయినింగ్ సమయంలో సుమారుగా రూ.88,000/- నెలకి ప్రస్తుత మెట్రోసిటీ రేటు ప్రకారం. |
| విభాగము : | బయో కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, ఫుడ్ టెక్నాలజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫిజియాలజీ, అగ్రికల్చర్, హార్టి కల్చర్, సైకాలజీ |
| కావలసిన అర్హతలు : | సైన్స్‌లో కనీసం మాస్టర్స్ డిగ్రీ ప్రథమశ్రేణి ఉత్తీర్ణత, సైకాలజీ యందు మాస్టర్స్ డిగ్రీ, బయో మెడికల్ ఇంజనీరింగ్ యందు బ్యాచిలర్స్ డిగ్రీ తెలిపిన విభాగాల్లో ఖాళీలకు |
| దరఖాస్తు పద్ధతి : | అర్హత గల మరియు ఆసక్తి గల అభ్యర్థులు RAC వెబ్‌సైటు **(https://rac.gov.in)** పై నమోదు చేసుకొనవలెను మరియు వారి దరఖాస్తులను ఆన్‌లైన్ యందు పంపవలెను. |
| ముగింపు తేది: | ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల సమర్పణ **27వ నవంబరు, 2022 (1700 గం॥ల)** వరకు తెరచియుంటుంది. |

- మరిన్ని వివరములకు చెందిన సవివర ప్రకటన RAC వెబ్‌సైటు పై 20వ అక్టోబరు 2022 నుండి లభ్యంగా గలదు.
- పై నోటిఫికేషను కేవలం సమాచార నిమిత్తం మాత్రమేనని గమనింపగలరు. ఖాళీల సంఖ్య, అర్హతా నియమావళి, అవసరమైన వివరములు, నియమ నిబంధనలు మరియు ఎంపిక ప్రక్రియ తదితరముల కోసం RAC వెబ్‌సైటు పై లభ్యంగా గల అసలు ప్రకటనను చూడగలరని అభ్యర్థులకు సలహాను ఇవ్వబడుచున్నారు.

CBC 10301/11/0144/2223

**"ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్"**
**(గృహ వ్యవహారాల మంత్రిత్వ శాఖ), భారత ప్రభుత్వము**

**కానిస్టేబుల్/ట్రేడ్స్‌మెన్‌ల ఉద్యోగాలకు నియామకం**
**(టైలర్, గార్డెనర్, కోబ్లర్, సఫాయి కరమ్‌చారి, వాషర్‌మెన్ & బార్బర్**

ఇండో టిబెటన్ బోర్డర్ ఫోర్స్, అర్హులైన భారత పౌరులు (స్త్రీ మరియు పురుషులు) (నేపాల్ మరియు భూటాన్ పాలితులను కలుపుకొని) కానిస్టేబుల్ (ట్రేడ్స్‌మెన్) గ్రూప్-'C' నాన్-గెజిటెడ్ (నాన్-మినిస్టీరియల్) ఖాళీల భర్తీకి తాత్కాలిక ప్రాతిపదికన, ITBPF పేస్కేల్, స్థాయి-3 పేమేట్రిక్స్‌లో రూ.21700-69100 (7వ CPC ప్రకారం) పర్మనెంట్ అయ్యే అవకాశం ఉన్న పై ఉద్యోగాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఎంపికైన అభ్యర్థులు భారతదేశంలో ఎక్కడైనా లేదా విదేశాలలో విధులు నిర్వర్తించవలసి ఉంటుంది. దరఖాస్తుదారులు దరఖాస్తులుపెట్టే ముందుగానే వారి అర్హతను, తర్వాత దశలో నిరాశ లేకుండా ఉండడానికి ముందుగా చెక్ చేసుకొనవలసినదిగా సూచించడమైనది.

**2. రోస్టర్ ప్రకారం ఉద్యోగ ఖాళీల వివరాలు ఈ క్రింది విధంగా:-**

| ఉద్యోగం పేరు | మొత్తం ఖాళీలు | వివరములు | రిజర్వేషన్ స్థానాలు | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | UR | SC | ST | OBC | EWSs | మొత్తం |
| కానిస్టేబుల్ (దర్జీ) | 18 | పురుష | 5 | 3 | 2 | 4 | 2 | 16 |
| | | స్త్రీ | 1 | 0 | 0 | 1 | 0 | 2 |
| కానిస్టేబుల్ (తోటమాలి) | 16 | పురుష | 5 | 3 | 1 | 4 | 1 | 14 |
| | | స్త్రీ | 1 | 0 | 0 | 1 | 0 | 2 |
| కానిస్టేబుల్ (చెప్పులు కుట్టువారు) | 31 | పురుష | 9 | 4 | 2 | 8 | 3 | 26 |
| | | స్త్రీ | 2 | 1 | 0 | 1 | 1 | 5 |
| కానిస్టేబుల్ (పారిశుధ్య కార్మికుడు) | 78 | పురుష | 24 | 11 | 6 | 19 | 7 | 67 |
| | | స్త్రీ | 4 | 2 | 1 | 3 | 1 | 11 |
| కానిస్టేబుల్ (రజకుడు) | 89 | పురుష | 28 | 12 | 6 | 22 | 8 | 76 |
| | | స్త్రీ | 5 | 2 | 1 | 4 | 1 | 13 |
| కానిస్టేబుల్ (మంగలి) | 55 | పురుష | 18 | 8 | 3 | 14 | 4 | 47 |
| | | స్త్రీ | 3 | 1 | 1 | 2 | 1 | 8 |

**గమనిక:** తాత్కాలికమైన ఈ ఖాళీలు ఎటువంటి ప్రకటన లేకుండా పెంచటం లేదా తగ్గించడం జరగవచ్చు. ఖాళీల సంఖ్యలో ఎటువంటి మార్పు అయినా ITBPF రిక్రూట్‌మెంట్ వెబ్‌సైట్ www.recruitment.itbpolice.nic.in ద్వారా తెలియచేయబడుతుంది.

ఈ ప్రకటన ప్రచురణ తర్వాత కూడా, నియామక పద్ధతి సీక్వెన్స్‌లో మార్పులు చేయడానికి ITBPF కు హక్కు రిజర్వ్ అయివుంది. పరిపాలనా సంబంధిత కారణాలవల్ల ఏ దశలో అయినా రిక్రూట్‌మెంట్ వాయిదా లేదా రద్దు హక్కు కూడా ITBPF కలిగి ఉంది.

మాజీ సైనికోద్యోగులకు 10% ఖాళీలు రిజర్వ్ చేయబడ్డాయి. ఒకవేళ మాజీ సైనికోద్యోగుల రిజర్వ్ అయిన ఖాళీ అర్హులు అందుబాటులో లేకపోవడం లేదా అభ్యర్థులకు అర్హత లేకపోతే, అవి భర్తీ కాకపోతే వాటిని సంబంధిత కేటగిరీలకు చెందిన నాన్ ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులచే భర్తీ చేయడం జరుగుతుంది.

MHA మార్గదర్శకాల ప్రకారం, ఏ వెర్టికల్ రిజర్వేషన్ కేటగిరీలలో అయినా సమాంతర కంపార్టుమెంటలైజ్డ్ రిజర్వేషన్‌లో స్త్రీ అభ్యర్థులు లభ్యత కాని స్థితి వస్తే ఆ ఉద్యోగ ఖాళీలను సంబంధిత సమాన రిజర్వేషన్ కేటగిరీలలోని పురుష అభ్యర్థులచే భర్తీ చేయడం జరుగుతుంది.

**3. అర్హతా నిబంధనలు:**

**విద్యార్హతలు మరియు వయస్సు పరిమితి:**

| ఉద్యోగం పేరు | వయో పరిమితి | కనీస విద్యార్హత మరియు ఇతర ముఖ్యార్హతలు |
|---|---|---|
| కానిస్టేబుల్ (దర్జీ, తోటమాలి మరియు చెప్పుడు కుట్టువారు) | 18 నుండి 23 సంవత్సరాలు | (i) గుర్తింపు గల బోర్డ్ నుండి 10వ తరగతి ఉత్తీర్ణత<br>(ii) సంబంధిత వ్యాపారంలో రెండేళ్ల పని అనుభవం<br>లేదా<br>సంబంధిత వ్యాపారంలో కనీసం ఒక ఏడాది అనుభవంతో ఇండస్ట్రీయల్ ట్రైనింగ్ సంస్థ/ ఒకేషనల్ సంస్థ నుండి ఒక సంవత్సర సర్టిఫికెట్ లేదా వ్యాపారంలో ఇండస్ట్రీయల్ ట్రైనింగ్ సంస్థ నుండి రెండేళ్ల డిప్లొమా (ITI)<br>గమనిక: వ్యాపారంలో పని అనుభవానికి సంబంధించి అవసరమైన అనుభవమున్నట్టు స్వయం ధృవీకరణ కూడా అనుమతించబడుతుంది. |
| కానిస్టేబుల్ (పారిశుధ్య కార్మికుడు, రజకుడు మరియు మంగలి | 18 నుండి 25 సంవత్సరాలు | గుర్తింపు గల స్కూలు లేదా సంస్థ నుండి మెట్రిక్యులేషన్ |

**4.** అభ్యర్థుల నుండి దరఖాస్తులు **www.recruitment.itbpolice.nic.in** పై ఆన్‌లైన్ పద్ధతి ద్వారా మాత్రమే అంగీకరింపబడతాయి. ఆఫ్‌లైన్ దరఖాస్తు ఏదీ అంగీకరింపబడదు. పే మరియు అలవెన్స్‌లు, అర్హతా నిబంధనలు, వయస్సు మినహాయింపులు, ఆన్‌లైన్ దరఖాస్తు ఫాం నింపే విధానం, నియామకాల విధానం మరియు పరీక్షలు వగైరా వివరమైన సమాచారానికి అభ్యర్థులు, ITBPF నియామక వెబ్‌సైట్ **www.recruitment.itbpolice.nic.in** పైన కనబడే వివరమైన ప్రకటనను దర్శించ సూచిస్తున్నాము. ఈ నియామకాలకు సంబంధించిన ఏ తదుపరి సమాచారం, ప్రకటన అయినా ITBPF నియామక వెబ్‌సైట్ పై మాత్రమే చేయబడుతుంది. అందువలన అభ్యర్థులు తర్వాత దశలో నిరాశ లేకుండా ఉండడానికి మరియు దరఖాస్తులుపెట్టే ముందుగా జాగ్రత్తగా అర్హత ప్రమాణాలను ITBPF నియామక వెబ్‌సైటుకు ఎప్పటికప్పుడు లాగిన్ అవడం ద్వారా పరిశీలించుకోవలసినదిగా సూచించడమైనది.

**5. దరఖాస్తు ఫీజు-రూ.100/- (వంద రూపాయలు మాత్రమే),** షెడ్యూల్డ్ క్యాస్ట్ (SC), షెడ్యూల్డ్ ట్రైబ్ (ST), స్త్రీలు మరియు మాజీ సైనికోద్యోగులకు చెందిన అభ్యర్థులకు ఫీజు చెల్లింపు నుండి మినహాయింపు ఉంది.

**6.** దరఖాస్తులు సక్రమంగా ఉన్న అభ్యర్థులకు నియామక పరీక్షలకు హాజరుకావడానికి అడ్మిట్‌కార్డ్‌లు (ఆన్‌లైన్) జారీ చేయబడతాయి. అభ్యర్థులు ITBPF నియామక వెబ్‌సైట్ **www.recruitment.itbpolice.nic.in** నుండి ఆన్‌లైన్ అడ్మిట్‌కార్డ్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. అందువలన అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తు నింపే సమయంలో వారి యథార్థమైన మరియు పని చేస్తున్న ఇ-మెయిల్ ఐడి మరియు మొబైల్ నంబరు తప్పక ఇవ్వవలెను. సాంకేతిక లేదా ఇతర కారణాల వల్ల అడ్మిట్‌కార్డు అందకపోతే ITBP కి బాధ్యత లేదు.

**7.** ఎంపిక విధానంలో శారీరక సామర్థ్య పరీక్ష (PET) శారీరక ప్రామాణిక పరీక్ష (PST) రాత పరీక్ష, ట్రేడ్ పరీక్ష మరియు వివరమైన వైద్య పరీక్ష (DME) రివ్యూ మెడికల్ పరీక్ష (RME) కలిగి ఉంటాయి.

**8.** MHA U.O.No. A.VI-I/2014-Rectt (SEB) తేది 20.05.2015 మరియు ప్రభుత్వంచే ఎప్పటికప్పుడు సవరణల ప్రకారం CAPF లు మరియు AR లకు జారీల మరియు GOల NGO లకు నియామక వైద్య పరీక్ష యూనిఫాం మార్గదర్శక నిబంధనల ప్రకారం అభ్యర్థుల సామర్థ్యం మదింపు నిమిత్తం వైద్య పరీక్ష నిర్వర్తించబడతాయి.

**23వ నవంబరు, 2022 (23.11.2022) నుండి ఉ॥ 00:01 గం॥ వద్ద ఆన్‌లైన్ దరఖాస్తు పద్ధతి తెరువబడుతుంది మరియు 22వ డిసెంబరు 2022 (22.12.2022) 11:59 P.M. వద్ద మూసివేయబడుతుంది.**

**CBC 19143/11/0027/2223** సం/- DIG (రిక్రూట్‌మెంట్)

इंडियन बैंक Indian Bank
इलाहाबाद ALLAHABAD

**SAM లార్జ్ బ్రాంచ్ ఢిల్లీ, మొదటి అంతస్థు, 17, పార్లమెంట్ స్ట్రీట్, న్యూ ఢిల్లీ**
**ఫోన్: 011-23342168,**
**Email: armbdelhi@indianbank.co.in**

**Ref.No.SAM-Delhi/2022-23/870** తేది: 29.10.2022

**రుణగ్రహీతను ఉద్దేశ్యపూర్వక డీఫాల్టర్‌గా నిర్ణయిస్తూ సమీక్షా కమిటీ యందు ఉద్దేశ్యపూర్వక డీఫాల్టర్‌గా వర్గీకరిస్తూ సమాచార నిమిత్తం లేఖ**

To,

| | |
|---|---|
| **M/s. యువరాజ్ పవర్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్.** సమోదిత కార్యాలయం: 22-9-2, 1వ అంతస్థు, లక్ష్మీధామ్, వీరభద్రాపురం, కోరుకొండ రోడ్, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్-533105 | **Mr. వెంకట సత్య రాము మద్దిపోటి (డైరెక్టరు/హామీదారు) తండ్రి Mr. సత్యనారాయణ చౌదరి** డోర్ నం.4-63, పంచాయతీ వీధి, బొమ్మూరు, రాజమండ్రి రూరల్, తూ.గో. జిల్లా, ఆంధ్రప్రదేశ్-533124 |
| **Mr. తీగల వెంకట సత్యనారాయణ (డైరెక్టరు)** డి.నం.77-8-4, తాడితోట, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్-533101 | **Mr. లంకా విశ్వేశ్వర్ రావు (డైరెక్టరు)** 103, లంకా ఘరొండా అపార్ట్‌మెంట్స్, 1-1/365/4, 5వ వీధి, జవహర్ నగర్, హైదరాబాద్-500020 |

డియర్ సర్,
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మా బ్యాంకు రుణగ్రహీతగా యున్న M/s. యువరాజ్ పవర్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, దాని యొక్క డైరెక్టరు/హామీదారు Mr. వెంకట సత్య రాము మద్దిపోటి మరియు ఇతర డైరెక్టర్లు Mr. తీగల వెంకట సత్యనారాయణ & Mr. లంకా విశ్వేశ్వర్ రావులను RBI మాస్టర్ సర్క్యులర్ 01.07.2015 తేదీన ఉద్దేశ్యపూర్వక డీఫాల్టర్‌గా వర్గీకరించినది. ఉద్దేశ్యపూర్వక డీఫాల్టర్‌గా వర్గీకరిస్తూ చేసిన ఉపక్రమణాలు ఈ క్రింది విధంగా గలవు.
ఉద్దేశ్యపూర్వక డీఫాల్టర్ స్క్రీనింగ్ కమిటీ 03.01.2022న సమావేశమై వారి ఎదుట ఉంచబడిన దిగువ సమాచారము మరియు రికార్డులను పరిశీలించినది.
**ఫోరెన్సిక్ ఆడిటర్ M/s. సూరి & కంపెనీ, చార్టర్డ్ అకౌంటెంట్స్ వారి నివేదిక తేది 26.08.2015న దిగువ అంశాలను గమనించినది:**
**నిధుల మళ్లింపు మరియు రవాణా:**
**1 ప్రాజెక్టు యొక్క నిధుల వినియోగం:**
✓ రుణగ్రహీత ప్రాజెక్టు కోసం మంజూరు చేయబడిన యావత్ నిధులను ముందుగా ఊహించిన విధంగా వినియోగించడం జరగలేదు. రుణగ్రహీత యొక్క ఈక్విటీ పార్టిసిపేషన్ రూ.46.05 కోట్లలో, కేవలం రూ.1.58 కోట్లు మాత్రమే TRA ద్వారా పంపబడినవి. మిగతా ఈక్విటీ విషయంలో పెట్టుబడులుగా తెలియజేస్తున్నప్పటికినీ, అందుకు మద్దతుగా ప్రత్యేక ఆడిటర్ యొక్క వినియోగ ధృవపత్రం ఉన్నప్పటికీ, ప్రాజెక్టునకు ప్రమోటర్ యొక్క సహకారం ఉన్నట్లుగా ఏదేని పత్రరూపంలో గల ఆధారాలు లేనిదే ఆ విషయం సాధ్యపడదు. (FA ప్రధాన నివేదిక యొక్క పేజీ నెం.1)
✓ **విస్తరణలో నిధుల యొక్క కొరత:** మార్చి 31, 2013న ముగిసే సంవత్సరానికి ప్రాజెక్టు యందు పెట్టుబడిగా పెట్టిన మొత్తం నిధులు రూ.134.34 కోట్లు (ఈక్విటీ-రూ.46.05 కోట్లు మరియు రుణాలు రూ.88.29 కోట్లు)గా రుణగ్రహీత సమర్పించిన గణాంకాల ద్వారా వెల్లడవుతోంది. M/s. ఫిచర్ కన్సల్టింగ్ ఇంజనీరింగ్ (ఇండియా) ప్రై.లి. యొక్క వాల్యుయేషన్ నివేదిక ప్రకారం, ప్రాంగణ అభివృద్ధితోసహా మొత్తం విలువ రూ.40.00 కోట్లుగా గలదు. M/s. సెర్వెల్ కృష్ణా ఇంజనీర్స్ ప్రై. లిమిటెడ్ వారి నివేదిక తేది 10.10.2014 ప్రకారం భూమి మరియు భవనం అభివృద్ధితో సహా విలువ రూ.10.00 కోట్లు మాత్రమే. ఆ విధంగా ప్లాంట్ మరియు యంత్రాలు, భూమి మరియు భవనం మరియు ఇతర ఆస్తుల విలువ రూ.45 కోట్లు మాత్రమే. (ప్రాంగణ అభివృద్ధి రూ.5.00 కోట్లు రెండు నివేదికల్లోనూ పొందుపరచబడినవి) (FA మెయిన్ రిపోర్టు పేజీ నెం.3)
**2. M/s. ప్రథమ్ ఎన్విరోటెక్ ఇంజనీర్స్ ప్రై.లిమిటెడ్ మరియు నిధులను గ్రూపు కంపెనీలకు బదలాయింపు:**
✓ అసెట్ మేనేజరు వాస్తవ EPC కాంట్రాక్టును సమర్పించిన తదుపరి ప్రమోటర్లు EPC ఒప్పందం యొక్క నిబంధనలను ఆధునీకరించారు మరియు M/s. ప్రథమ్ ఎన్విరోటెక్ ఇంజనీర్స్ ప్రై. లిమిటెడ్‌తో జులై, 2011న ఒప్పందాన్ని కుదుర్చుకోవడం జరిగింది. రుణగ్రహీత M/s. ప్రథమ్ ఎన్విరోటెక్ ఇంజనీర్స్ ప్రై. లిమిటెడ్‌తో అత్యంత సాధారణ పద్ధతిలో మధ్యంతర ఒప్పందాన్ని కుదుర్చుకోవడం, M/s. ప్రథమ్ ఎన్విరోటెక్ ఇంజనీర్స్ ప్రై. లిమిటెడ్‌తో కుదుర్చుకొన్న అసలు ఒప్పందం యొక్క యావత్ దృష్టికోణాన్ని తగ్గించివేయడం జరిగింది, తద్వారా అన్ని బాధ్యతలు కమిట్‌మెంట్లు, వారంటీలు మరియు ఇతర పనితీరు ప్రమాణాలు మొత్తానికి విఫలం చెందినవి. ఇట్టి EPC ఒప్పంద మార్పు అసెట్ మేనేజరుకి గానీ లేదా PMDO రుణదాతలకి గాని తెలుపబడలేదు. ఇట్టి ఆధునీకరణ, తర్వాత ఒప్పందపు పరిధిని హెచ్చరికగా, మారడమేగాక రుణగ్రహీత సాధారణ రుణ ఒప్పందం (CLA), తేది: 14.12.2009న కుదుర్చుకొన్న ఒప్పందపు క్లాజ్ 7.12.11 యొక్క ప్రాజెక్టు రుణం యొక్క నిబంధనల ఉల్లంఘన మరియు CLA ప్రాజెక్టు ఒప్పందానికి సంబంధించి ఏవేని ఆధునీకరణలైనా PMDO రుణదాతల సమ్మతి మేరకు మాత్రమే చేయవలసి ఉంటుంది. (FA ప్రధాన నివేదిక రిపోర్టు పేజీ నెం.5)
✓ PMDO రుణదాతల ద్వారా TRA అకౌంట్‌నకు 05.03.2010 నుండి 26.09.2013 వరకు ఇవ్వబడిన రూ.88.29 కోట్ల యందు, 09.03.2010 నుండి 18.07.2011 మధ్య కాలంలో రుణగ్రహీత రుణదాతల ఇంజనీర్ ధృవపత్రం ఆధారంగా రూ.52.50 కోట్లను M/s. ప్రథమ్ ఎన్విరోటెక్ ఇంజనీర్స్ ప్రై. లిమిటెడ్‌నకు బదిలీ చేయడం జరిగినది. (FA అనుబంధ నివేదిక రిపోర్టు పేజీ నెం.18-19)
✓ ఇట్టి మధ్యంతర ఒప్పందంలోనికి ప్రవేశించిన మీదట, మధ్యంతర ఒప్పందం విషయం తెలియజేయకుండా రుణగ్రహీత M/s. ప్రథమ్ ఎన్విరోటెక్ ఇంజనీర్స్ ప్రై. లిమిటెడ్‌నకు మరో రూ.4.53 కోట్లను (పైన తెలిపిన రూ.52.59 కోట్లతో కలుపుకొని) ఇవ్వాల్సిందిగా అభ్యర్థించినారు. M/s. ప్రథమ్ ఎన్విరోటెక్ ఇంజనీర్స్ ప్రై. లిమిటెడ్ ఇట్టి మొత్తాన్ని ఈ క్రింది పార్టీలకు బదిలీ చేయడం జరిగింది.

| వ.సం. | పార్టీ పేరు | మొత్తం |
|---|---|---|
| 1. | PGM ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రై లిమిటెడ్ | 3,97,00,000 |
| 2. | KSG ప్రాజెక్ట్స్ | 17,50,000 |
| 3. | హైక్విప్ టెక్నాలజీస్ లిమిటెడ్ | 25,00,000 |
| 4. | MPOT ఎనర్జీ వెంచర్స్ ప్రై లిమిటెడ్ | 10,00,000 |
| 5. | ఇతర వివిధ పార్టీలు | 3,50,000 |
| | మొత్తం | 4,53,00,000 |


✓ నిధుల వినియోగంపై అసెట్ మేనేజరు M/s. ప్రథమ్ ఎన్విరోటెక్ ఇంజనీర్స్ ప్రై. లిమిటెడ్ యొక్క యాక్సిస్ బ్యాంకు స్టేట్‌మెంటును తీసుకోవడం జరిగినది మరియు దానిని సమీక్షించిన మీదట, ప్రథమ్ ద్వారా చేయబడిన రూ.52.59 కోట్ల యందు, రుణగ్రహీతతో కామన్ డైరెక్టర్లుగా గల కంపెనీలకు రూ.12.84 కోట్లు అడ్వాన్సుగా చెల్లింపబడినవని గమనించబడినది. (FA అనుబంధ నివేదిక యొక్క పేజీ నెం.21-22)

| కంపెనీ పేరు | యువరాజ్ ప్రాజెక్టులతో గల కామన్ డైరెక్టర్లు | లభ్యంగాగల కాంట్రాక్ట్‌లు | మొత్తం (రూ.కోట్లతో) |
|---|---|---|---|
| శ్రీ బాలాజీ ఇన్‌ఫ్రా కార్ప్ ప్రై లిమిటెడ్ | Mr. MVS రాము | లేదు | 3.50 |
| PGM ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రై లిమిటెడ్ | Mr. MVS రాము | లేదు | 7.94 |
| శ్రీవారి శక్తి పేపర్ ప్రై లిమిటెడ్ | Mr. MVS రాము-19.06.2012న రిజైన్ చేసారు గానీ నిధులు బదిలీ చేసిన సమయంలో డైరెక్టర్‌గాయున్నారు. | లేదు | 0.90 |
| రాఫుస్ పవర్ లిమిటెడ్ | Mr. సత్యనారాయణ చౌదరి మద్దిపోటి, Mr. లంకా వెంకటేశ్వర రావు, Mr. శేషు వర్ధన్ ఉండవల్లి | లేదు | 0.50 |
| | మొత్తం | | **12.84** |

✓ రుణగ్రహీత ద్వారా కాంట్రాక్టుల తరహా, సరఫరాల పరిధి, సేవల పరిధి, సరఫరాలు మరియు సేవలు పూర్తిచేయాల్సిన కాలపరిమితి మొ॥వాటికి పత్రరూపంలో రుజువులు సమర్పించబడలేదు. పై పత్రాలు లేనందున, రుణం ఎందు నిమిత్తం తీసుకొనబడినదో అందుకు కాకుండా ఇతర ప్రయోజనాల కోసం గ్రూప్ ఆఫ్ కంపెనీలకు బదిలీ చేయబడినవని ఊహింపబడుతున్నది. (FA ప్రధాన నివేదిక యొక్క పేజీ నెం.5)
✓ అంతేకాకుండా, ఇతర పార్టీలతో సంబంధం అనగా, జి.సత్యనారాయణ & కంపెనీ ఎవరికైతే రూ.17.50 కోట్లు అడ్వాన్సుగా ఇవ్వబడినవో, మరియు శ్రీ బాలాజీ ఇంజనీరింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్, ఎవరికైతే రూ.6.21 కోట్లు ఇవ్వబడిన, అట్టి వారి గురించి ఎటువంటి కాంట్రాక్టులు/రికార్డులు లభ్యంగా లేని కారణంగా వాటి నిబద్ధత, అడ్వాన్సులు ఎందుకు చెల్లింపబడినవో తెలియరాలేదు. (FA ప్రధాన అనుబంధ నివేదిక యొక్క పేజీ నెం.23)
**3. వినియోగ ధృవపత్రము మరియు ఆర్థిక జాబితాల మధ్య అసమానతలు:**
✓ కామన్ లోన్ ఒప్పందం తేది: 14.12.2009 యొక్క క్లాజు 4.3 ప్రకారంగా, పంపిణీ కంటే ముందుగా రుణగ్రహీత రుణ పంపిణీని ఈక్విటీకి సరియైన నిష్పత్తిలో ఉంచవలెనన్న నిబంధన గలదు.
✓ రుణగ్రహీత 31.03.2011న వినియోగ ధృవపత్రమును ఇచ్చియున్నారు. దీని ప్రకారం షేర్ దరఖాస్తు మొత్తం రూ.9.54 కోట్లుగా చూపబడినది. రెండవ డ్రాడౌన్ ఇట్టి వినియోగ ధృవపత్రం ప్రాతిపదికగా ఆమోదింపబడినది. ఏది ఏమైనప్పటికీ, 2010-11 ఆర్థిక స్టేట్‌మెంట్ ప్రకారం ఆర్థిక సంవత్సరం 2010-11లో షేర్ దరఖాస్తు మొత్తం రూ.2.33 కోట్లుగా మరియు ఆర్థిక సంవత్సరం 2011-12లో రూ.2.28 కోట్లుగా చూపబడినది.
**4. రుణదాతల ఆమోదం/సమ్మతి లేకుండా షేర్ హోల్డింగ్ పద్ధతి యందు మార్పు:**
కామన్ లోన్ ఒప్పందం యొక్క క్లాజు 6.12.2 దిగువ విధంగా గలదు:
'అసెట్ మేనేజరు యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా రుణగ్రహీత యొక్క షేర్ హోల్డింగ్‌లను స్పాన్సర్ ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మడం, బదిలీ చేయడం లేదా మార్పు చేయడం మరియు ఇతరత్రా చేయరాదు'
✓ మంజూరు యొక్క పునర్నిర్మాణ నిబంధనల తరువాత, సవరణ చేయబడిన తనఖా ఒప్పందం తేది 29.11.2013న అమలు చేయబడినది (అసలు ఒప్పంద తనఖా తేది 14.12.2009)లో షేర్ హోల్డింగ్ మార్పులు లేకుండా గలదు. ఏది ఏమైనప్పటికీ, ఆర్థిక సంవత్సరం 2012-13 యొక్క ఆర్థిక స్టేట్‌మెంట్లలో షేర్‌హోల్డింగ్ పద్ధతి వెల్లడి విరుద్ధంగా గలదు.

| యజమాని పేరు | YE 31-03-2013 | | YE 31-03-2012 | |
|---|---|---|---|---|
| | షేర్ల సంఖ్య | % | షేర్ల సంఖ్య | % |
| MVS రాము | 16919155 | 68 % | 5919155 | 24 % |
| TV సత్యనారాయణ | 4480809 | 18 % | 1880800 | 8 % |
| MS చౌదరి | 900009 | 4 % | 5900009 | 24 % |
| M వరలక్ష్మి | 600009 | 2 % | 4600009 | 18 % |
| M సుజాత | 500009 | 2 % | 2500009 | 10 % |
| TV మహాలక్ష్మి | 1600009 | 6 % | 1600009 | 6 % |
| V శేషు వర్ధన్ | | | 2600009 | 10 % |
| మొత్తం | 25000000 | 100 % | 25000000 | 100 % |

✓ PMDO రుణదాతల యొక్క సెక్యూరిటీ ట్రస్టీల వద్ద కుదవ పెట్టబడిన షేర్లతో, ప్రాజెక్టు యొక్క సెక్యూరిటీ ట్రస్టీ వద్ద ఎటువంటి బదిలీలు నమోదు చేయబడలేదు. ఒకవేళ PMDO రుణదాతలకు తెలియకుండా ఏవేని బదిలీ పత్రాలు నెరవేర్చినట్లయితే, ప్రాజెక్టు నిమిత్తం అట్టి లావాదేవీలు రుణ ఒప్పందానికి విరుద్ధం మరియు షేర్ల బదిలీ చేయలేదనడానికి అండర్‌టేకింగ్ ఇవ్వాల్సి ఉంటుంది.
దీనిపై చర్చించిన మీదట కమిటీ, రుజువులు/భౌతిక నివేదికల ప్రాతిపదికన మొదటిదానినుసరించి, రుణగ్రహీతయైన కంపెనీ M/s. యువరాజ్ పవర్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, దాని డైరెక్టరు/హామీదారు Mr. వెంకట సత్య రాము మద్దిపోటి మరియు ఇతర డైరెక్టర్లు Mr. తీగల వెంటక సత్యనారాయణ మరియు Mr. లంకా విశ్వేశ్వర్ రావులు క్లాజు 2.1.3(బి) 2.2.1(బి), 2.2.1(సి) మరియు 2.2.1(ఎఫ్)ల ద్వారా చదువవదగు విధంగా ఉద్దేశ్యపూర్వక డీఫాల్టర్లుగా భావింపబడుచున్నారు మరియు RBI మాస్టర్ సర్క్యులర్ యొక్క క్లాజు 2.1.3(సి) ప్రకారంగా 01.07.2015 తేదీన ఉద్దేశ్యపూర్వక డీఫాల్టర్‌గా నిధుల దారి మళ్లింపు చేసినట్లు భావించి పై ప్రాతిపదికన షోకాజ్ నోటీసు జారీ చేయుటకు ఆమోదించినారు. రుణగ్రహీత కంపెనీ M/s. యువరాజ్ పవర్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, దాని డైరెక్టరు/హామీదారు Mr. వెంకట సత్య రాము మద్దిపోటి మరియు ఇతర డైరెక్టర్లు Mr. తీగల వెంకట సత్యనారాయణ మరియు Mr. లంకా విశ్వేశ్వర్ రావులకు తేది 04.02.2022న షోకాజ్ నోటీసు జారీ చేయబడినది. అంతేకాకుండా, ఇట్టి షోకాజ్ నోటీసు బట్వాడా కానందున, దానిని ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీషు) మరియు మంచిమాట (తెలుగు) దినపత్రికలలో 16.02.2022న ప్రచురించడం జరిగినది. అయినప్పటికీ, రుణగ్రహీత కంపెనీ మరియు దాని యొక్క డైరెక్టర్లు/హామీదారుల నుండి మా షోకాజ్ నోటీసుకు ఎటువంటి సమాధానమూ రాలేదు. కమిటీ పై అంశాలపై చర్చించిన మీదట ఏకగ్రీవంగా సదరు రుణగ్రస్త కంపెనీ M/s. యువరాజ్ పవర్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, దాని డైరెక్టర్లు/హామీదారులు Mr. వెంకట సత్య రాము మద్దిపోటి మరియు ఇతర డైరెక్టర్లు Mr. తీగల వెంకట సత్యనారాయణ మరియు Mr. లంకా విశ్వేశ్వర్ రావులను నిధుల మళ్లింపు నిమిత్తం క్లాజు 2.1.3(బి) యందు 2.2.1(బి), 2.2.1(సి) మరియు 2.2.1(ఎఫ్) ద్వారా చదువవదగు విధంగా ఉద్దేశ్యపూర్వక డీఫాల్టర్‌గా మరియు నిధుల బదిలీ నిమిత్తం RBI యొక్క మాస్టర్ సర్క్యులర్ యొక్క క్లాజు 2.1.3(సి) నిబంధనల మేరకు 01.07.2015 తేదీన ఉద్దేశ్యపూర్వక డీఫాల్టర్‌గా 10.08.2022న జరిగిన సమావేశము యందు ప్రకటించినది.
**ఉద్దేశ్యపూర్వక డీఫాల్టర్ సమీక్షా సమావేశము-నిర్వహణ తేది 20.09.2022:**
ఉద్దేశ్యపూర్వక డీఫాల్టర్ స్క్రీనింగ్ కమిటీ (WDSC) ఆర్డరు తేది 10.08.2022న ఉద్దేశ్యపూర్వక డీఫాల్టర్ సమీక్షా కమిటీ ఎదుట సమీక్ష మరియు తదుపరి ఆదేశాల నిమిత్తం ఉంచబడినది.
పైన గమనింపబడిన అంశాలు క్లాజు 2.1.3(బి) యందు 2.2.1(బి), 2.2.1(సి) మరియు 2.2.1(ఎఫ్) ద్వారా చదువవదగు విధంగా నిధుల దారి మళ్లింపును మరియు క్లాజు 2.1.3(సి) నిబంధన ప్రకారం నిధుల బదిలీలను సూచిస్తున్నవని స్పష్టంగా గమనింపబడినది. ఉద్దేశ్యపూర్వక డీఫాల్టర్ సమీక్షా కమిటీ 20.09.2022న నిర్వహింపబడిన సమావేశంలో WDSC ఆర్డరు తేది 10.08.2022న రుణగ్రస్త కంపెనీ M/s. యువరాజ్ పవర్ ప్రాజెక్ట్స్ ప్రై లిమిటెడ్, దాని డైరెక్టరు/హామీదారు Mr. వెంకట సత్య రాము మద్దిపోటి మరియు ఇతర డైరెక్టర్లు Mr. తీగల వెంకట సత్యనారాయణ మరియు Mr. లంకా విశ్వేశ్వర్ రావులకు క్లాజు 2.1.3(బి) యందు 2.2.1(బి), 2.2.1(సి) మరియు 2.2.1(ఎఫ్) ద్వారా నిధుల దారి మళ్లింపు మరియు క్లాజు 2.1.3(సి) RBI మాస్టర్ సర్క్యులర్ 01.07.2015 యందు నిధుల బదిలీకిగాను లభ్యంగా గల వాస్తవాలు/రుజువులు/భౌతిక పత్రాల ఆధారంగా సమీక్షించి, నిర్ధారించినది. పైన తెలిపిన దాని దృష్ట్యా మేము తెలియజేయునది ఏమనగా, ఉద్దేశ్యపూర్వక డీఫాల్టర్ కమిటీ మిమ్మల్ని అందరినీ 'ఉద్దేశ్యపూర్వక డీఫాల్టర్'లుగా వర్గీకరిస్తూ తక్షణం నిర్ణయం తీసుకోవడం జరుగుతోంది మరియు దానిని RBI మార్గదర్శకాల ప్రకారంగా RBI/వివిధ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు/వివిధ ఏజెన్సీలకు తెలియజేయడం జరుగుతోంది. కావున, మీరు ఈ ప్రకటన స్వీకరణ 15 రోజులలోపుగా నేటి వరకు రుణ మొత్తాన్ని ఇప్పటివరకు వడ్డీ మరియు ఛార్జీలతోపాటుగా చెల్లించాలని సలహానివ్వబడుచున్నారు. లేనిపక్షంలో ఈ బ్యాంకు RBI మరియు DFS నిర్దేశితాల ప్రకారం మీ యొక్క పేర్లను మరియు ఫొటోగ్రాఫ్‌లను పత్రికలలో/బ్యాంకు వెబ్‌సైటుపై ఎటువంటి తదుపరి నోటీసు ఇవ్వకుండా ప్రచురించగలదని తెలియజేయడమైనది.
**భవదీయుడు,**
**బ్రాంచి మేనేజరు, ఉద్దేశ్యపూర్వక డీఫాల్టర్ స్క్రీనింగ్ కమిటీ తరపున**



# 'యంగ్‌టైగర్' సూపర్‌లుక్ వైరల్..

యంగ్ టైగర్ ఎన్టీఆర్ త్వరలో తన తదుపరి 30వ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు కొరటాల శివ దర్శకత్వంలో చేయబోతున్నారు.. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుదా ఆర్ట్స్ సంస్థలపై ఎంతోప్రతిష్టాత్మకంగా పాన్‌ఇండియస్థాయిలో ఈచిత్రం రూపొం దనుంది.. ఈ మూవీ కోసం ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం కోసం తారక్ తన మేకోవర్‌ను పూర్తిగా మార్చేసిన ఎన్టీఆర్ శుక్రవారం రాత్రి ఆకట్టుకునేలా అల్ట్రా స్టైలిష్ లుక్‌లో ఉన్న ఒక ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్‌చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈఫొటోలో ప్రముఖ సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ ఆలీం అఖిమ్ కూడ ఉన్నారు. ఈ సూపర్‌లుక్‌లో ఎన్టీఆర్‌ను చూస్తుంటే పదేళ్ల క్రితం వచ్చి 'బాద్షా' లుక్ గుర్తుకొస్తోంది అంటూ అభిమానులు సోషల్‌మీడియాలో కామెంట్లు చేయటం విశేషం.. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతోంది.

# 'ధమాకా' నుంచి 'వాట్స్ హ్యాపెనింగ్'



మాస్ మహారాజా రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న తాజా చిత్రం ధమాకా.. త్రినాధరావు నక్కి న దర్శకత్వంలో ఈచిత్రం తెరకెక్కు తోంది.. యాక్షన్‌తో కూడిన కమర్షియల్ ఎంటర్ టైనర్‌గా అన్ని వర్గాల ఆడి యెన్స్‌ను అలరించేలా రూపొందు తోంది.. ఇప్పటికే ఈమూవీ నుంచి విడుదలైన మాస్ క్రాకర్ టీజర్‌తోపాటు రెండు సాంగ్స్ ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. శుక్రవారం ఈ మూవీ నుంచి వాట్స్ హ్యాపెనింగ్ అనే పల్లవితో సాగే పెప్పి మెలొడియస్ సాంగ్‌ను యూట్యూబ్‌లో రిలీజ్ చేశారు. రమ్య బెహరా భార్గవలి పిళ్లై పాడిన ఈ పాటను రామజోగయ్యశాస్త్రి రచించారు. వినగానే ఇట్టే ఆకట్టు కునే ఈ ట్యూన్‌ను అద్భుతంగా అందించారు సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో.. విజువల్స్ కూడ బాగున్నాయి.. ఈ లిరికల్ సాంగ్ ప్రస్తుతం యూత్‌ను ఎంతో ఆకట్టుకుంటోంది.. ఈచిత్రం డిసెంబర్ 23న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈచిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ , అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# విశాల్ పాన్‌ఇండియా మూవీ 'లాఠీ'



యాక్షన్ హీరో విశాల్ హీరోగా , ఏ వినోద్ కుమార్ దర్శకత్వంలో రానా ప్రొడక్షన్స్‌పై రాబో తున్న హై ఆక్టివ్ యాక్షన్ ఎంటర్ టైనర్ లాఠీ. రమణ, నంద సంయుక్త నిర్మాణంలో భారీగా తెరకెక్కు తున్న ఈచిత్రం నుంచి ఇప్పటికే విడు దలైన ప్రమోషనల్ మెటీరియల్ సినిమాపై క్యూరియాసిటీని పెంచాయి.. లాఠీ మూవీ మేకర్స్ మరోబిగ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈచిత్రం టీజర్, ఫస్ట్ సింగల్, గ్లింప్స్‌ను నవంబర్ 13న సాయం త్రం 6.30 గంటలకు జెఆర్సీ కన్వెన్షన్ హాలు వేదికగా ప్రదర్శించనున్నట్టు తెలిపారు.. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానున్న ఈ పాన్‌ఇం డియా చిత్రంలో విశాల్ సరసన సునయన హీరో యిన్‌గా నటిస్తోంది.. లాఠీలో అద్భుత మైన యాక్షన్ సీక్వెన్సులు ఉండబోతు న్నాయి. ద్వితీయార్ధంలో ఉండే 45 నిమి షాల యాక్షన్ సీక్వెన్స్‌లు సినిమాకే హైలెట్ కానున్నాయి.. దిలీప్ సుబ్బరాయణ ఫైట్ సీక్వెన్స్‌లను కంపోజ్ చేశారు.

# ఆది సాయికుమార్ 'సీఎస్ఐ సనాతన్'



చాగంటి ప్రొడక్షన్స్‌లో ఆది సాయికుమార్ హీరోగా నటిస్తున్న చిత్రం సీఎస్ఐ సనాతన్.. ఈచిత్రం లో క్రైమ్‌సీన్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గా ఆది సాయికుమార్ ఒక రొత్త రోల్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. క్రైమ్ బ్యాక్‌డ్రాప్‌లోగ్రిప్పింగ్ థ్రిల్లర్‌గా రూపొందు తున్న ఈచిత్రం టీజర్‌ను ప్రముఖ దర్శకుడు బాబీ విడుదల చేశారు. టీజర్ బాగుందని ఆయన యూనిట్‌కు విషెస్ తెలిపారు. ఈ టీజర్‌ను పరిశీలిస్తే.. విక్రమ్ అనే ప్రముఖ పారిశ్రామికవేత్త యువకుడి హత్యకేసును చేధించ టానికి రంగంలోకి దిగిన క్రైమ్ సీన్ ఆఫీసర్‌గా ఆది సాయి కుమార్ ఇంటెన్స్ పెర్ఫా మెన్స్ చూపిం చారు. ఒక హత్య జరిగిం దంటే హంతకుడు తప్పకుండా ఉంటాడు. ఐదుగురు అనుమానితులు ఐదు డిఫరెంట్ వెర్షన్స్ విన్పిస్తున్నారు. వాటిలో ఏది నిజం అనేది ఆయన విచారణలో తెలుసుకునే క్రమం ఆసక్తిగా ఉండనుంది. తుది మెరుగులు దిద్దుకుంటున్న ఈసినిమాను త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని యూనిట్‌తెలిపింది.

# 'మట్టి కుస్తీ' వచ్చే నెల 2న



హీరో విష్ణు విశాల్ హీరోగా చెలాన అయ్యావు దర్శకత్వంలో తెరకెక్కు తున్న స్పోర్ట్స్ డ్రామా మట్టి కుస్తీ.. ఆర్‌టి టీమ్‌వర్క్స్, విష్ణువిశాల్ స్టూడి యోస్ బ్యానర్లపై మాస్ మహారాజా రవితేజతో కలిసి విష్ణు విశాల్ నిర్మిస్తు న్నారు. ఎఫ్ఐఆర్ తర్వాత రవితేజతో విష్ణువిశాల్‌కి ఇది రెండో బ్యాక్‌టు బ్యాక్ అసోసి యేషన్,. విష్ణు విశాల్‌కు జోడీగా ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటిస్తోం ది. మేకర్స్ తాజాగా సినిమా విడు దల తేదీని ప్రకటించారు. ఈ చిత్రం డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో ఫిరోషియస్ లుక్‌లో ఐశ్వర్య కుర్చీపై కూర్చొని ఉండగా, విష్ణువిశాల్ ఆమె వెనుక నిలబడి ఉన్నారు. ఫస్ట్, సెకండ్ పోస్టర్స్ ద్వారా మేకర్స్ సినిమాలోని యాక్షన్, రొమాంటిక్ సైడ్స్ చూపించారు. రిలీజ్ డేట్ పోస్టర్ సినిమాలో స్త్రీ పాత్రకు ఉన్న ప్రాధాన్యతను తెలియ జేస్తోంది. హైయాక్షన్‌తో సినిమాలో విష్ణువిశాల్ రెజ్లర్‌గా నటిస్తున్నారు. ఈసినిమా ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉంది. జస్టిస్ ప్రభాకరన్ సంగీతం అందిస్తున్నారు.




# అయిదు కథలతో ..మీట్ క్యూట్



వాల్‌పోస్టర్ సినిమా బ్యానర్‌పై వైవిధ్యమైన చిత్రాలను రూపొం దిస్తున్న నాచురల్‌స్టార్ నాని, ప్రశాంతి త్రిపురనేని మరో యూనిక్ ప్రాజెక్టు మీట్ క్యూట్.. నాని సోదరి దీప్తి గంటా ఈచిత్రంతో దర్శకురాలిగా పరిచయం అవుతు న్నారు.. మీట్ క్యూట్ అయిదు కథలతో క్యూట్ ఎంథాలజీగా ఉండబో తోంది.. ఒక కథలో సత్యరాజ్ కీలక పాత్ర పోషిస్తు న్నారు. రోహిణి మొల్లేటి, ఆదాశర్మ, వర్షా బొల్లమ్మ, ఆకాంక్ష సింగ్, రుహానీ శర్మ, సునైనా , సంచిత పూనాచ ఫీమేల్ లీడ్స్‌గా, అశ్విన్ కుమార్, శివ కందుకూరి, దీక్షిత్ శెట్టి, గోవింద్ పద్మ సూర్య, రాజా కథానా యకులుగా నటిస్తున్నారు. ప్రముఖ స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్ సోనీ లివ్ ఈ ఎంథాలజీ హక్కులను పొందింది.. త్వరలో ప్రత్యే కంగా ఓటిటి ఫ్లాట్ ఫామ్‌లో స్క్రీనింగ్ చేయనుంది.. ఓ క్యూట్ పోస్టర్ ద్వారా మేకర్స్ అదే విషయాన్నిన ప్రకటించారు. ఈ చిత్రం టీజర్‌ను శనివారం విడుదల చేయనున్నారు. ఈ ఎంథాలజీ అంతా అందమైన యాదృచ్ఛిక సంఘటనలు, గొప్పసంభాషణలు హార్ట్ వార్మింగ్ క్షణాల సమా హారంగా ఉండబోతోంది.. ఈ ఎంథాలజీలో ప్రముఖ తారాగణంతోపాటు ప్రతిభావంతులైన సాం కేతిక నిపుణులు పనిచేస్తున్నారు. వసంత్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు.

# చంద్ర సిద్ధార్థచే 'అనంత' టీజర్



డిఫరెంట్ కాన్సెప్ట్‌తో సైంటిఫిక్ థ్రిల్లర్‌గా అనంత సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తు న్నారు. ప్రశాంత్‌కార్త, రిత్తిక చక్రవర్తి హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రానికి మధు బాబు దర్శక త్వం వహిస్తున్నారు. ఎ ప్రశాంత్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. చిత్రంలో అనీష్ కురువిళ్ల, లయన సింప్సన్, శ్రీనివాస్ జె. గడ్డం, రమేష్‌కె, అనిల్‌కుమార్, కీర్తి ఇతర ముఖ్యపాత్రలు చేస్తున్నారు. ఘంటసాల విశ్వనాథ్ సంగీతం అందిస్తు న్నారు. ఓవైపు షూటింగ్ చేస్తూనే, మరోవైపు ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. తాజాగా ప్రముఖ దర్శకుడు చంద్ర సిద్ధార్థ చేతులమీదుగా ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు. ఒక నిమిషం రెండు సెకనుల నిడివితో కట్ చేసిన ఈ టీజర్‌లో సినిమాసోల్ ఏంటనేది స్పష్టమయ్యేలా ఆసక్తికర సన్నివేశాలు చూపించారు. చిత్రంలో ఇన్వెస్టి గేషన్‌తోపాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉంటాయని టీజర్‌ద్వారా ప్రేక్షకులకు తెలిపారు. ఈ వీడియో లో ఘంటసాల విశ్వనాథ్ బ్యాగ్రౌండ్ స్కోర్ , సిద్ధు సోమిశెట్టి డిఒపి హైలెట్‌గా నిలిచాయి.. ఈసందర్భంగా చంద్ర సిద్ధార్థ మాట్లాడుతూ, సినిమా చాలా బాగా వచ్చిందని తెలుస్తోందన్నారు. ఇది రెగ్యులర్ సినిమాలా కాదని డిఫరెంట్ పాయింట్స్ టచ్ చేస్తూ ఈ అనంతను రూపొందించినట్టు తెలుస్తోం దన్నారు.. ఇలాంటి సినిమా లను ఎంకరేజ్ చేయాలని ప్రేక్షకులను కోరుకుంటున్నట్టు తెలిపారు. చిత్ర దర్శకుడు మధుబాబు మాట్లాడుతూ, ఈసినిమాలో ఓ ప్రయోగం చేశామని తెలిపారు. కథ వినగానే ప్రశాంత్ ముందు కొచ్చి ఈసినిమా చేశారన్నారు. గ్లోబల్ సబ్జెక్టుతో రాబోతోందన్నారు. కార్యక్రమంలో హీరో ప్రశాంత్‌రాజు తదితరులు మాట్లాడారు.

# పాన్‌ఇండియా స్టార్..

# 20 ఏళ్ల సినీ ప్రస్థానం




రెబల్ స్టార్ వారసత్వంతో పాటు కొండత ఆత్మవిశ్వాసం,, ప్రతిభతో బాలీవుడ్‌లో 'ఈశ్వర్' మూవీతో అడుగుపెట్టారు ప్రభాస్.. తొలి చిత్రంలోనే ఆయన చూపించిన మెచ్యూర్డ్ పెర్ఫామెన్స్ ఇండస్ట్రీకి మరోస్టార్ దొరికేశాడనే ఇండికేషన్స్ పంపించింది.. ఈశ్వరసినిమా ఘన విజయం సాధించటంతో ప్రభాస్ స్టార్‌డమ్ ఖాయమైంది.. ఈసినిమా విడుదలై శుక్రవారానికి 20 ఏళ్లు.. నవంబర్ 11, 2002లో ఈశ్వర్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈసినిమా 20వ యానివర్సటీ అంటే ట్వంటీ ప్యాబులస్ ఇయర్ టు డార్లింగ్ ప్రభాస్ అని సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఈశ్వర్ సినిమా వేసిన బలమైన పునాదతో పాన్‌ఇండియాస్టార్‌డమ్ అనే సౌధాన్ని అందంగా నిర్మించుకున్నారాయన.. సక్సెస్ వెంట పరుగులు పెట్టే స్వభావం ఆయనలో ఎక్కడా చూడం.. మనసుకు నచ్చిన కథలను ఎంచుకుంటూ వాటితోనే సక్సెస్‌లు సాధించారు. మచ్చలేని తన వ్యక్తిత్వం, సింప్లిసిటీ ఆయనకు కోట్లాది మంది అభిమానులను సంపాదించి పెట్టింది.. వర్షం, చత్రపతి, బిల్లా,డార్లింగ్, మిస్టర్ పర్ఫెక్ట్, మిర్చి, బాహుబలి , సాహో వంటిభారీ విజయాలను సాధిస్తూ బాక్సాఫీసుకు కింగ్ సైజ్ కలెక్షన్లు చూపించారు. 20 ఏళ్ల ప్రభాస్ నటన ప్రస్థా నం తెలుగు చలన చిత్ర పరిశ్రమలో చరిత్రలోసువర్ణా ధ్యాయమే .. ఆయన సృష్టించబోతున్న కొత్త చరిత్రకు ఆరంభమే. బాహుబలి ప్రపంచస్థాయి విజయం తర్వాత ప్రభాస్ పాన్ వరల్డ్ స్టార్ అయ్యారు. దానికి తగ్గట్టే ఆయన తన లైనప్ చేసుకున్నారు.. అన్నీ పాన్‌ఇండియా పాన్ వరల్డ్‌సినిమాలే.. ఇలా కాక మరోలా ఆయన ఇమేజ్ అంగీక రించే పరిస్థితి లేదు. ప్రభాస్‌తో కేవలం తెలుగుకు పరిమి తమయ్యే సినిమాలు ఊహించలేం.. స్కై రేంజ్‌లో ఎదిగిన డార్లింగ్ ఇమేజ్ ఆయన రానున్న సినిమాలన్నీ మంచి ఉదాహరణలే.. ప్రస్తుతం ఆయన నటస్తున్న మూడు చిత్రాలు ఆదిపురుష్, ప్రాజెక్టు కె. సలార్ సెట్స్‌మీద ఉన్నాయి. ఈ మూడు చిత్రాలను వీలైనంత త్వరగా పూర్తిచేసి ఒక్కొక్కటిగా తెరపై తీసుకురాబోతున్నారు.. ఈ సినిమాలన్నీ భారతీయ సినీ పరిశ్రమ గర్వించేస్థాయి ప్రొడక్షన్ వాల్యూస్‌తో తెరకెక్కుతున్నాయి. బ్యాక్ టు బ్యాక్ రిలీజెస్‌తో ఇక రానున్నది ప్రభాస్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలే అని చెప్పవచ్చు. ఇరవై ఏళ్లలో ప్రభాస్ సాధించిన ఘనత ఇది. అయినా ఇది ఆరంభమే అనేంత ఉత్సాహం ఈ పాన్‌ఇండియా స్టార్‌ది.. ఇదే ఉత్సాహంతో మరెన్నో మంచి వండర్‌ఫుల్ ఇయర్స్ ఆయన జర్నీ చేయాలని కోరుకుందాం.



**ఇష్టపడి సినిమా చేయటమే ఆయనకు తెలుసు. ఇదెలాంటి విజయాన్ని సాధిస్తుందనే లెక్కలు వేసుకోవటం ఆయనకు తెలియదు.. కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నపుడు బాహుబలి రెండు భాగాల కోసం నాలుగైదేళ్లు డేట్స్ కేటాయించటం ప్రభాస్ సాహసానికి నిదర్శనం.. ఆ సినిమాల కోసం ప్రభాస్ పడిన కష్టాన్ని దర్శకుడు రాజమౌళి స్వయంగా పలు సందర్భాల్లో తెలిపారు. సహజంగా, ఒక స్టార్ హీరో సినిమా విడుదలైతే ఆయన అభిమానులు థియేటర్ల వద్ద సందడి చేస్తుంటారు.. కానీ ప్రభాస్ సినిమా అభిమా నులందరిదీ.. ఆ గ్రాండియర్‌ను తెరపై ఎంజాయ్ చేసేందుకు పలానా హీరోఫ్యాన్స్ అనే బేధమే లేదు. హీరోలందరి ఫ్యాన్స్ ఇష్టపడే స్టార్ ఆయన..**

# కార్తీక్ రాజు, త్వరితనగర్ జంటగా కొత్త చిత్రం

కార్తీక్ రాజు, త్వరిత నగర్ హీరోహీరోయిన్లుగా దండమూడి బాక్సాఫీస్, సాయి స్రవంతి మూవీస్ ప్రొడక్షన్ నెం2 శుక్రవారం లాంఛనంగా ప్రారంభమైంది.. అంజీరామ్ దర్శకత్వంలో దండమూడి అవనింద్రకుమార్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.. తొలిసన్నివేశానికి నిర్మాత దండమూడి అవనింద్రకుమార్ క్లాప్ ఇచ్చారు.. ప్రముఖ సింగర్ మనో కెమెరా స్విచ్చాన్‌చేశారు.



ఆకాష్ పూరి గౌరవ దర్శకత్వం వహించారు. ప్రముఖ పాటల రచయిత భాస్కరభట్ల స్క్రిప్టును అందించారు. ఈసందర్భంగా నిర్మాత దండమూరి అరవింద్‌కుమార్‌మాట్లాడుతూ, మా ప్రొడక్షన్2 పూజా కార్యక్రమాలు జరిగాయని, సినిమాను ప్రారంభించామన్నారు. హైదరాబాద్, బ్యాంకాక్, పుకెట్ సహా పలు ప్రాంతాల్లో చిత్రీకరించటానికి సన్నాహాలు జరుగుతున్నాయ న్నారు. 35-40 రోజుల్లో మూవీ షూటింగ్ పూర్తిచేయాలనే ప్లాన్‌చేసినట్టు తెలిపారు. హీరో కార్తిక్‌రాజు మాట్లాడు తూ నిజ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న లవ్ యాక్షన్ క్రైమ్ డ్రామా మూవీ అన్నారు. అనుదీప్‌సంగీతం అందిస్తున్నారని తెలిపారు. కొత్తగా ఉంటుందని, డిఫరెంట్ స్క్రిప్టు అని కచ్చితంగా చెప్పగలను అన్నారు. మంచి టీం దొరికిందన్నారు. మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నామని తెలిపారు. హీరోయిన్ త్వరిత నగర్ మాట్లాడుతూ ఈ బ్యానర్‌లో పనిచేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. దర్శకుడు అంజీ రామ్ మాట్లాడుతూ, మంచి నిర్మాతలతో కలిసి పనిచేయటం గర్వంగా ఉందన్నారు. ఈ బ్యానర్‌కు మంచి పేరు తెచ్చేలా సినిమాచేస్తామని అన్నారు. కుమార్‌గారి ప్రొడక్షన్‌లో సినిమాచేయటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సోషల్ క్రైమ్‌ఇష్యూస్ ఆధారంగా రాసుకున్న కథ అన్నారు. స్క్రిప్టు చాలా అద్భుతంగా వచ్చిందన్నారు. నవంబర్ 14 నుంచి సింగిల్ షెడ్యూల్‌లో సినిమాను పూర్తిచేయాలనేది ప్లాన్‌గా తెలిపారు. హీరో కార్తీక్ రాజు, హీరోయిన్ త్వరిత నగర్ సహా మంచి టీమ్ కుదిరిందన్నారు.

# 'మాయా పేటిక' ఫస్ట్‌లుక్



జస్ట్ ఆర్డినర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం2గా రాబోతున్న చిత్రం 'మాయా పేటిక' రమేష్ రాపార్తి దర్శకత్వం వహిస్తు న్నారు.. మాగుంట శరత్‌చంద్రారెడ్డి, తారక్ నాధ్ బొమ్మిరెడ్డినిర్మాతలుగా వ్యవహరి స్తున్నా రు. ఈచిత్రానికి గుణ బాల సుబ్రమణియమ్ సంగీతం అందిస్తున్నారు. కామెడీ, డ్రామా జోనర్‌లో రూపొందు తోంది.. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను అనసూయ భరధ్వాజ్ విడుదలచేశారు. అనంతరం యూనిట్ మీడియాతో మాట్లాడింది. హీరోయిన్ పాయల్‌రాజ్‌పుత్‌మాట్లాడుతూ, మరోమంచి చిత్రం మాయాపేటికతో మళ్లీ రాబోతున్నానని అన్నారు. అభిమానుల ప్రేమ, , సపోర్ట్ మాత్రం ఎపుడు ఉంటూనే ఉందన్నారు. వారిప్రేమను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. కార్యక్రమంలో రజత్ రామన్, సునీల్, యాంకర్ శ్యామల, విరాజ్, సిమ్రత్‌కౌర్, హిమజ, శ్రీనివాస్ రెడ్డి, దర్శకుడు రమేష్, నిర్మాత శరత్, అనసూయ భరద్వాజ్ తదితరులు మాట్లాడారు.

## కర్ణాటక ఆర్టీసిలో లాప్‌టాప్‌కు అదనపు ఛార్జీలు!

# ప్రయాణీకుల్లో వెల్లువెత్తిన నిరసన

**బెంగళూరు, నవంబరు 11:** ఆర్టీసీబస్సుల్లో లాప్‌టాప్‌లు తీసుకెళితే అదనపు ఛార్జీల బాదుడు పెరుగుతోంది. కర్ణాటకలోని వాయవ్య కర్ణాటక రవాణ సంస్థ నడుపుతున్నట బస్సులో కండక్టర్ ప్రయాణికుడినుంచి లాప్‌టాప్ ఉందని టికెట్‌ఛార్జీతో పాటు అదనపు ఛార్జీని వసూలుచేయడం ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది. దీనిపై ప్రభుత్వం తీరును నిరసిస్తూ పోస్టులు వెల్లువెత్తాయి. గడగ్ జిల్లానుంచి హుబ్బల్లికి వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు ఎక్కాడు. ఆ వ్యక్తి బస్సు ఎక్కిన వెంటనే తన ప్రయాణానికి టికెట్ తీసుకున్నాడు. అయితే ఆతని దగ్గర ల్యాప్‌టాప్ ఉందనే కారణంతో అదనంగా రూ.10 ఇవ్వాలని కండక్టర్‌పట్టుబట్టాడు. ప్రయాణీకుడు ఎందుకని ప్రశ్నిస్తే అదనపు లగేజి తీసుకెళుతున్నందుకని చెప్పాడు. 30 కిలోల



బరువుదాటితేనే అదనపు ఛార్జి వసూలుచేయాలని ఆప్రయాణీకుడు వాదించినా నిర్లక్ష్యంగా చెపుతూ అదనపు ఛార్జి వసూలుచేసిన వైనం ప్రయాణీకుల్లో తీవ్రనిరసనకు దారితీసింది. కిలో బరువుండే లాప్‌టాప్‌కి అసలు ఛార్జీలే ఉండవు. గతనెల 29వ తేదీనుంచి కొత్తనిబంధనలు జారీచేసింది. 30 కిలోలు దాటితేనే అదనపు ఛార్జి వసూలుచేయాలి. అంతేకాదు బస్సుల్లో పెంపుడు జంతువులు తీసుకెళితే గతంలో వాటికి ఫుల్ టికెట్ తీయించేవారు. మారిన నిబంధనలప్రకారం ఇపుడు వాటికి అరటికెట్ సరిపోతుంది. ఈక్రమంలోనే లాప్‌టాప్‌కు అదనంగా సొమ్ములు గుంజడం ప్రయాణీకుల్లో తీవ్రనిరసనకు దారితీసింది.

# 969 పిహెచ్‌సిల్లో 10 రోజుల్లో వైద్యుల నియామకం

- ఇప్పటికే మెరిట్ లిస్టును ప్రకటించాం
- 1569 పల్లె దవఖానాల్లోనూ పోస్టులు భర్తీ
- వైద్య, ఆరోగ్య, ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని అన్నిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల నియామకానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఇప్పటికే పీహెచ్‌సీల్లో నియామకాల కోసం మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించిన పరీక్షలో మెరిట్ లిస్టును ప్రకటించారు. వారం, 10 రోజుల్లో వీరి నియామక ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. రాష్ట్రంలోని 887 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు మంత్రి తెలిపారు. పీహెచ్‌సీల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను హైదరాబాద్‌లోని పబ్లిక్‌హెల్త్ డైరక్టర్, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, టీఎస్ఎంఐడీసీతో అనుసంధానం చేస్తూ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్టు మంత్రి తెలిపారు. ఇలా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను మంత్రి శుక్రవారం డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు టీఎస్ఎంఐడీసీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి, పబ్లిక్‌హెల్త్ డైరక్టర్ శ్రీనివాసరావు, డీఎంఈ రమేష్‌రెడ్డి, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో 887 పీహెచ్‌సీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. పీహెచ్‌సీల్లో జరిగే వాటిని పరిశీలిస్తూ కమాండ్ కంట్రోల్ నుంచి ఉన్నతాధికారులు సూచనలు, సలహాలు ఇస్తారని తెలిపారు. డాక్టర్లు తమ పీహెచ్‌సీల్లోని ఫార్మసీ, ల్యాబ్‌ను మానిటరింగ్ చేసే అవకాశముందన్నారు.

పీహెచ్‌సీల్లో స్పెషాలిటీ సేవలు అవసరం అయితే మెడికల్ కాలేజీలు, జిల్లా ఆసుపత్రుల నుంచి అందించే అవకాశం ఉంటుందన్నారు. అవి కూడా వారం రోజుల్లో ప్రారంభించనున్నట్టు మంత్రి తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖ ప్రజలకు మరింత దగ్గర కావడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 43 కొత్త పీహెచ్‌సీ భవనాలకు రూ. 67 కోట్లను కేటాయించిట్టు తెలిపారు. 372 పీహెచ్‌సీల భవనాల మరమ్మత్తుల కోసం మరో రూ. 43 కోట్లను కేటాయించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1239 ఏఎన్ఎం సబ్‌సెంటర్ల భవనాల కోసం రూ. 247 కోట్లను కేటాయించినట్టు మంత్రి హరీష్ రావు తెలిపారు. 1497 సెంటర్ల మరమ్మత్తుల కోసం రూ. 60 కోట్లను కేటాయించినట్టు చెప్పారు. పీహెచ్‌సీల్లో డాక్టర్ల నియామకానికి సంబంధించిన మెరిట్ లిస్టును ఇప్పటికే ప్రకటించినట్టు మంత్రి స్పష్టం చేశారు. వారం రోజుల్లో మెరిట్ లిస్టుకు సంబంధించిన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసి 14 రోజుల్లోగా 969 పీహెచ్‌సీల్లో వైద్యుల నియామకాన్ని పూర్తి చేసి పోస్టింగ్స్ ఇవ్వనున్నట్టు మంత్రి హరీష్ తెలిపారు. త్వరలో 1569 పల్లె దవఖానాల్లో వైద్యుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నట్టు మంత్రి తెలిపారు. ఇప్పటికే 680 పల్లె దవఖానాలు పనిచేస్తున్నాయని.. మరో 900 పల్లె దవఖానాలకు అనుమతించినట్టు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 331 బస్తీ దవఖానాలు ఉన్నాయని.. వాటి సంఖ్యను 500 పెంచనున్నట్టు మంత్రి హరీష్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లోనూ బస్తీ దవఖానాలను ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారని.. వాటిని అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలోని 20 జిల్లా కేంద్రాల్లో తెలంగాణ డయాగ్నస్టిక్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.

## మధ్యాహ్న భోజనం తిని 200 మంది విద్యార్థులు ఆసుపత్రిలో!

**పాట్నా, నవంబరు 11:** బల్లి పడినట్లు అనుమానిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని బలవంతంగా తినిపించడంతో 200 మంది విద్యార్థులు ఆస్పత్రిపాలైన ఘటన బీహార్‌లోని భాగల్పూర్‌లో చోటు చేసుకొంది. మధ్యాహ్న భోజనం చేసిన విద్యార్థులు కాసేపటికే వాంతులు చేసుకుని అనారోగ్యానికి గుర య్యారు. దీంతో పాఠశాల సమీపంలోని ఓ వైద్యకేంద్రానికి విద్యార్థులను తరలించి పోలీ సులకు సమాచారం అందించారు. 8వ తరగతి విద్యార్థి ప్లేట్‌లో చనిపోయిన బల్లి కనిపించడంతో ఈ విష యాన్ని విద్యార్థులు ప్రధానో పాధ్యాయుడికి చెప్పారు. కానీ ఆయన దానిని బల్లి కాదని, వంకా యని విద్యార్థులకు చెప్పా డు. పాఠశాల అధికారులు కూడా విద్యార్థులను ఆహా రం తినాలని బలవంతంచేశారు. ఆ ఆహారం తిన్న తర్వాతే



విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనను విద్యాశాఖ తీవ్రంగా ఖండించింది. పోలీసులు కూడా ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు. ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది తప్పుచేసినట్లు తేలితే అరెస్టు చేస్తామని పేర్కొన్నారు.

# బిజెపిని విమర్శించే నైతిక హక్కు టిఆర్ఎస్ నేతలకు లేదు

**రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్**

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** బిజెపిని విమర్శించే నైతిక హక్కు టిఆర్ఎస్ పార్టీకి లేదని ఆ పార్టీ అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బిఆర్ఎస్ అంటేనే బ్రోకర్ల రాజ్య సమితి అన్నారు. మంత్రి హరీష్‌రావు మతి భ్రమించి ఇష్ట వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. బ్రోకరిజం చేసే మీరా, బిజెపిని విమర్శించేది? అన్నారు. పాస్‌పోర్టు బ్రోకర్ ఎవరో ప్రజలకు తెలుసు అన్నారు. రాజకీయాలు తప్ప, అభివృద్ధి అంటే ఏంటో కూడా తెలియదా అంటూ ప్రశ్నించారు. అబద్దాల పునాదులపై నడుస్తుంటే ప్రభుత్వం ఎవరిదో ప్రజలకు తెలుసునన్నారు.

మోడి పేరు వింటేనే కెసిఆర్ పారిపోతున్నాడన్నారు. కెసిఆర్, అవినీతి, అక్రమాలకు పాల్పడకుండా వచ్చి మోడికి స్వాగతం పలకవచ్చు కదా అన్నారు. ప్రతిపక్ష నేతలతో సహా సొంత పార్టీ నాయకుల ఫోన్లు ట్యాప్ చేస్తున్న ఘనుడు కెసిఆర్ అన్నారు. రైతుల మేలుకోసమే రూ.6120 కోట్ల వ్యయంతో ఆర్ఎఫ్‌సిఎల్‌ను కేంద్రం పునరుద్ధించిందన్నారు. రైతుల పర్యటనను అడ్డుకోవడం అంటే రైతులను వ్యతిరేకించినట్టే అన్నారు.

## రెట్టింపుస్థాయిలో నగదు మద్యం స్వాధీనం

## హిమాచల్, గుజరాత్‌లలో పెరిగిన అధికారుల సోదాలు

**న్యూఢిల్లీ, నవంబరు 11:** హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికల సందర్భంగా అధికారులు భారీ మొత్తంలో నగదు, మద్యం స్వాధీనంచేసుకున్నారు. గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో ఎన్నికలకు సంబంధించి పార్టీలు గుప్పించిన ఉచితాలపైనా ఎన్నికల సంఘం దృష్టిసారించింది. హిమాచల్‌ప్రదేశ్‌లో స్వాధీనం చేసుకున్న వాటి విలువ మొత్తం 50.28 కోట్లుకాగా, గుజరాత్‌లో ఈ మొత్తం 71.88 కోట్లవరకెఊ ఉంది. ఎన్నికలసంఘం శుక్రవారం రికార్డుస్థాయిలో నగదు, మద్యం, ఇతర ఉచితాల హామీల ఉత్పత్తులను రెండురాష్ట్రాలనుంచి స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది. గత ఎన్నికల్లో 9.03 కోట్లు స్వాధీనంచేసుకుంటే ఈసారి హిమాచల్‌ప్రదేశ్‌లో మొత్తం 50.28 కోట్లు స్వాధీనంచేసుకున్నారు. గుజరాత్‌లో అయితే ఎన్నికల ప్రకటన వెలువడిన తర్వాతనుంచి ఇప్పటివరకూ గుజరాత్‌లో 71.88 కోట్లు మొత్తం స్వాధీనంచేసుకున్నారు. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో అయితే 27.21 కోట్లు పట్టుకున్న అధికారులకు ఈసారి రెట్టింపు స్థాయిలో ఉంది. హిమాచల్‌ప్రదేశ్‌లో ఎన్నికల పోలింగ్ శనివారం జరగ నుండగా గుజరాత్‌లో డిసెం బరు ఒకటి, ఐదు తేదీల్లో జరగనున్నట్లు ఎన్ని కల సంఘం ప్రకటించింది.

## మా అమ్మమ్మే నాకు రోల్‌మోడల్

## ఒడిశా పర్యటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**భువనేశ్వర్, నవంబరు 11:** చిన్నతనంనుంచి తనకు తన బామ్మ స్ఫూర్తిదాయకంగా నిలిచిందని, ఆమే తనకు రోల్‌మోడల్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వెల్లడించారు. తన స్వరాష్ట్రం ఒడిశాలో రెండురోజులపర్యటనకు వచ్చిన ద్రౌపది ముర్మురెండోరోజు తాను చదువుకున్న పాఠశాలను సందర్శించి అక్కడి విద్యార్థులు, ఆనాడు తనతో చదువుకున్న సహచరులతో ముచ్చటించారు. తపోబన్ హైస్కూలును రాష్ట్ర ఎస్‌సిఎస్టీ విభాగం నిర్వహిస్తున్నది. తాను ఈస్కూలుకు తరచూ వస్తుంటానని, తనతోపాటు తన కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు అనేకమంది ఈ స్కూలులోనే చదువుకున్నారని అన్నారు. ఆనాటి స్కూలుకు ఇప్పటికీ ఎంతో తేడా ఉందని, ఆనాడు అంతా మట్టితోనే స్కూలు ఉండేదని, ఇపుడు కాంక్రీటు రూఫ్‌తో పటిష్టంగా మారిందని సంతోషం వ్యక్తంచేసారు. ప్రోటో



కాల్‌ను కూడా పక్కనపెట్టి, టీచర్లు, విద్యార్థినులతో ఫోటోలు దిగారు. తాను ఉపర్‌బేదా గ్రామానికి చెందిన పాఠశాలలోనే చదివిన అంశాన్ని ఆమె గుర్తుచేసారు. ఈస్కూలుకు రావడంతోనే తనకు తాను చదివిన పాత రోజులు అక్కడ గడిపిన సమయం గుర్తుకువస్తోందన్నారు. మారుమూల గ్రామంలో ఉండటంతో బయటి ప్రపంచంలో ఏంజరుగుతుందో కూడా తనకు తెలియదని తనకు రోల్‌మోడల్ అంటూ అప్పట్లో ఎవరూ లేరని, తన బామ్మగారే తనకు రోల్‌మోడల్ అని అన్నారు. ఆమె ఎంతో సాహస వంతురాలని, అందరికీ ఎంతో కొంత సాయం చేసేవారని, అస్వస్థతకు లోనయిన అందరికీ సేవలం దించే వారని, గర్భిణీలకు వారి ప్రసవసమయాల్లో ఎంతో సాయంచేసేవారని పేర్కొన్నారు. తాను విద్యార్థిగా ఉన్న కాలంలో బస చేసిన హాస్టల్ కూడా ఆమె సందర్శించారు. 1970 నుంచి 74 వరకూ తబోబన్ హైస్కూలులోనే చదివారు. దేశ ప్రథమ మహిళ శుక్రవారం అక్కడి విద్యార్థినులందరితోను ప్రేమగా మాట్లాడారు. స్కూలుపరిధిలోని కుంతలకుమారి సబత్ గిరిజన బాలికల హాస్టల్‌ను సందర్శించడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని ఆమె అన్నారు. తన విద్యార్థిజీవితంలో మరపురాని గుర్తులన్నీ ఇక్కడే ఉన్నాయని ఆమె చెప్పారు. హాస్టల్ విద్యార్థినులు, ఉపాధ్యాయలుందరితోను ఆమె ఆప్యాయంగా మాట్లాడారు. సందర్శకుల రిజిస్టరులో ఆమె సంతకంచేసారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 837, ఒకరు మృతి

## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,64,810

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 837 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,64,810కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,21,538మంది కోలుకోగా 12,752మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,520కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,33,981కి చేరగా,79,84,359మంది వరకు కోలుకున్నారు.1,48,398మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,23,897కి చేరింది.అందులో 67,49,997మంది కోలుకున్నారు.71,427మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,70,198కి చేరింది.అందులో 40,28,055మంది కోలుకున్నారు.40,300మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,93,207కి చేరింది.35,54,333మంది కోలుకున్నారు. 38,048 మంది మరణించారు.

## భారత్‌జోడో యాత్రలో శివసేన

## రాహుల్ వెంట నడిచిన ఆదిత్యథాకరే

**ముంబయి, నవంబరు 11:** కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్ర మహారాష్ట్రలోకి ప్రవేశించిన వెంటనే శివసేన ఉద్ధవ్‌థాకరే తనయుడు ఆదిత్యథాకరే రాహుల్‌కు మద్దతుగా భారత్‌జోడో యాత్రలో పాల్గొన్నారు. మహారాష్ట్రంలోని హింగిఓలిలో ఇద్దరు నాయకులు పక్కపక్కనే నడుస్తూ ప్రజలకు అభివాదంచేసారు. ఆపార్టీ నాయకుడు మహారాష్ట్ర శాసన మండలి ప్రతిపక్షనేత అంబాదాస్ దాన్వే ఆదిత్యథాకరేతోపాటే మార్చ్‌లో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే సచిన్ ఆహిర్ కూడా యాత్రకు మద్దతుగా రాహుల్‌తో కలిసి పాల్గొనడం కాంగ్రెస్; ఎంవిఎ పార్టీలకు మంచి ఊతం ఇచ్చినట్లయింది. మహారాష్ట్రకు చెందిన పలువురు ప్రముఖ నాయకులు కూడా ఆజోడో యాత్రలో పాల్గొన్నారు. జోడోయాత్రలో ప్రతిచోటా కూడా ఎన్‌డిఎ ప్రభుత్వం, బిజెపి నేతల తీరుతెన్నులు, ప్రధానిమోడీనే ఎక్కుపెట్టి



విమర్శలు సంధిస్తూ ప్రజలకు ఆసక్తిని రేకెత్తిస్తున్నారు. మహారాష్ట్రలోని బిజెపి ప్రభుత్వాన్ని కూడా ఇందులోభాగంగానే ఆయన భారీ విమర్శలతో ముంచెత్తారు. మహారాష్ట్రలోని బిజెపి ప్రభుత్వం అనేక పెద్ద ప్రాజెక్టులను ఇతర రాష్ట్రాలకు తరలిపోయేలా వ్యవహరిస్తోందని విమర్శించారు. రానున్న రోజుల్లో మహారాష్ట్రలోని ముంబయి బిఎంసి ఎన్నికలు జరగనున్న తరుణంలో ఆదిత్యథాకరే వెనువెంటనే వచ్చి కాంగ్రెస్ జోడోయాత్రలోపాల్గొనడంచూస్తే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఈ రెండుపార్టీలు కలిసి పోటీచేస్తాయన్న సంకేతాలిచ్చినట్లయింది. మహారాష్ట్రలోని నాందేడ్‌జిల్లా సేని గ్రామంలో అర్ధాపూర్‌తాలూకాలోకి వచ్చిన వెంటనే ప్రజలు రాహుల్‌పై పూలవర్షం కురిపించారు. హింగోలి జిల్లాలోని చరోంబా ఫాటావద్ద మహారాష్ట్రలోకి ప్రవేశించింది. హింగోలిలో అత్యధికశాతం మహిళలు యాత్రలో పాల్గొనేందుకు ఉత్సాహం చూపించారు. ర్యాలీలో పలువురు మాజీ సైనికులు కూడా మద్దతుగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ వన్‌ర్యాంక్ వన్‌పెన్షన్‌ను అమలు చేయాలని సూచించారు.

ముందురోజు ఎన్‌సిపి నాయకులు సుప్రియా సూలే, జితేఊంద్ర అవద్‌లు ర్యాలీలో పాల్గొన్నారు. ఎన్‌సిపి చీఫ్ శరద్‌పవార్‌ను కూడా యాత్రలో పాల్గొనాలని ఆహ్వానించారు. అయితే అస్వస్థతకు లోనుకావడంతో యాత్రలో పాల్గొన లేకపోయారని ఎన్‌సిపి నేతలు వెల్లడించారు.

## చైనాలో మళ్లీ పెరుగుతున్న కొత్త కేసులు

**బీజింగ్, నవంబరు 11:** కరోనా మహమ్మారి చైనాను వదలడం లేదు. దశలవారీగా వైరస్ ఆ దేశ ప్రజలను ఇబ్బందిపెడుతూనే ఉంది. వైరస్ కట్టడికి అనుసరిస్తోన్న జీరో కొవిడ్ విధానంతో చైనీయులు విలవిల్లాడుతున్నారు. తాజాగా బీజింగ్, జెంగ్‌ఝౌ నగరాల్లో భారీగా కొత్త కేసులు వెలుగుచూశాయి. ఒక్క శుక్రవారమే 10,535 మందికి వైరస్ సోకింది. ఏప్రిల్ 29 తర్వాత ఇదే అత్యధికం కావడం విశేషం. ప్రస్తుతం గాంగ్‌ఝౌ నగరం కరోనా వైరస్ కేంద్రంగా మారింది. అక్కడ కొద్దిరోజులుగా రెండు వేలకుపైగా కొత్త కేసులు వస్తున్నాయి.

# ప్రపంచదేశాల్లో 63.95 కోట్లకు చేరిన వైరస్ బాధితులు

# 66.12 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, నవంబరు 11:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ వస్తున్నాయి. తగ్గినట్లే తగ్గిన వైరస్ మళ్లీ విజృంభిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా 63.95 కోట్లమందికి కరోనా సోకి 66.12 లక్షల మంది చనిపోయారు. మరో 35,802 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 61.90 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమందికిపైగా ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.56 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.49 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 22.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 41.03 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.83 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.57 లక్షలమంది చనిపోయారు. మరో 7867 మందిపరిస్థిఇ ఆందోళనగా ఉంది. రికవరీలు 11.38 కోట్లకుపైగ ఆన మోదు కాగా మరో 29.92 లక్షలమందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. ఆసియా దేశాల్లో మొత్తం 19.55 కోట్ల కుపైగా కరోనా కేసులుంటే వారిలో 14.92 లక్షలమంది చనిపోయారు. మరో 9184 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.82 కోట్లకుపైగా నమోదుకాగా మరో 58.17 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తు న్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.45 కోట్లకు పైగా కరోనా బాధి తులుంటే వారిలో 13.34 లక్షల మంది చని పోయారు. మరో 10,115 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.29 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,959 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4.19 లక్షలమంది ఇప్పటికీ ఆసు పత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఇక 19 ద్వీప కల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 21,821 మందిచనిపోయారు. రికవరీలు 1.25 కోట్లకుపైబడితే మరో 2,04,619 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేసు న్నారు. మొత్తంగాచూస్తే అగ్రరాజ్యాలకంటే చిన్నదేశాల్లోనే వైరస్ మరింతగా వ్యాప్తిచెందుతున్నట్లు తెలుస్తోంది.

## చెన్నైలో వర్ష భీభత్సం - విద్యాసంస్థల మూసివేత



**చెన్నై, నవంబరు 11:** బంగాళాఖాతంలో నెలకొన్న అల్పపీడన ద్రోణి కారణంగా తమిళనాడు వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇదే క్రమంలో గురువారం అర్థరాత్రి నుంచి కురుస్తున్న వర్షాలతో చెన్నై మహానగరంలో పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. మరో 24 గంటల పాటు వర్షాలు తప్పవన్న హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రవ్యాప్తంగా 5వేలకుపైగా పునరావాస శిబిరాల్ని ఏర్పాటు చేసి జనాన్ని తరలిస్తున్నారు. ఇందులో ఒక్క చెన్నై నగరంలోనే 169 క్యాంపులు ఏర్పాటు చేశారు. చెన్నైతో పాటు పలు ప్రాంతాల్లో జనాన్ని వర్షాల నుంచి రక్షించేందుకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. దాదాపు 2వేల మందికిపైగా సహాయక సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. చెన్నైతో పాటు తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు, రాణిపేట, వెల్లూరు, సాలెం, నమక్కల్, తిరువణ్ణామలై, కల్లకురుచ్చి, రామనాథపురం జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఇందులో రాణిపేట, తిరువల్లూరు, కాంచీపురం జిల్లాల్లో భారీ వర్షాలు తప్పవని వాతావరణ శాఖ హెచ్చరించింది. మిగతి జిల్లాల్లోనూ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ప్రస్తుతం తమిళనాడు–పుదుచ్చేరి మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడన ద్రోణి శనివారం తీరం దాటవచ్చని తెలుస్తోంది.



## పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ స్వదేశానికి..

## దౌత్య పాస్‌పోర్టును జారీ చేసిన పాకిస్థాన్ ప్రభుత్వం

**న్యూఢిల్లీ, నవంబరు11:** పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ స్వదేశానికి వెళ్లడానికి ద్వారాలు తెరుచుకుంటున్నాయి. 2019 నుంచి ఆయన లండన్‌లో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు తాజాగా పాకిస్థాన్ ప్రభుత్వం దౌత్య పాస్‌పోర్టును జారీ చేసింది. ఈ విషయాన్ని పాక్ మీడియా వెల్లడించింది. పిఎంఎల్ ఎన్ నేతృత్వంలోని పాక్ ప్రభుత్వం నవాజ్ షరీఫ్ ఐదేళ్లు ఉండేలా ఈ పాస్‌పోర్టు జారీ చేసినట్లు ఆయన కుటుంబ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఆయన స్వదేశానికి వచ్చేందుకు అవకాశం లభించింది. ఇటీవల పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మంత్రులతో కలసి లండన్ వెళ్లారు. అక్కడ ఆయన నవాజ్‌షరీఫ్‌తో భేటీ అయ్యారు. ఆ తర్వాత ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ యేడాది ఫిబ్రవరిలో పాకిస్థాన్ ఇంటీరియర్ మంత్రిత్వశాఖ నవాజ్‌కు మూడేళ్ల కాలవ్యవధితో సాధారణ పాస్‌పోర్టు జారీ చేసింది. కానీ దీనిపై నవాజ్ అసంతృప్తితో ఉన్నారు. ఆయన ఎప్పటి నుంచో ఉన్న దౌత్య పాస్‌పోర్టు గడువు తీరిపోయింది. దానిని ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వం మాత్రం పునరుద్ధరించలేదు. ఆ ప్రభుత్వం నవాజ్‌పై పలు అవినీతి కేసులు నమోదు చేసింది. ఈ నేపథ్యంలో 2019లో నవాజ్ లండన్ వెళ్లిపోయారు. దాదాపు మూడేళ్ల తర్వాత ఆయన పాకిస్థాన్‌కు వచ్చేందుకు సిద్ధమయ్యారు. ఇమ్రాన్ ప్రభుత్వం కూలిపోయిన తర్వాత షెహబాజ్ పాస్‌పోర్టు ఇవ్వడానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది.

## గాంధీభవన్‌లో క్రమశిక్షణ సంఘం భేటీ

**బక్క జడ్సన్ వివరణ**

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** పిసిసి క్రమశిక్షణ కమిటీ సమావేశం గాంధీభవన్‌లో సమావేశం అయింది. కమిటీ ఛైర్మన్ డా.చిన్నారెడ్డి అధ్యక్షతన సమావేశమై సుదీర్ఘంగా చర్చించింది. పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పిసిసి అధ్యక్షుడు, ఇతర సీరియర్ నేతలపై బక్క జడ్సన్ చేసిన వ్యాఖ్యలపై చర్చించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన ఆదేశం, మార్గదర్శకాలు ఉన్నప్పటికీ బక్కజడ్సన్ ఎందుకు వ్యాఖ్య లు చేశారో, వాటికి సంబంధించి వివరణ ఇచ్చేందుకు అవకాశం ఇచ్చారు. కాగా బక్కడ జడ్సన్ చేసిన వ్యాఖ్యలపై పశ్చాత్తాపం చెందాని, భవిష్యత్తులో పునరావృతం చేయ నని హామి ఇచ్చారన్నారు. ఒక విభాగంలో కనిపించిన ప్రకటనలకు క్షమాపణలు కోరుతూ డిపిసికి లిఖిత పూర్వకంగా హామి ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో డిపిసి సభ్యులు శ్యాంమోహన్, గంగారంలు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లను 77 శాతానికి పెంచుతూ జార్ఖండ్ అసెంబ్లీలో చట్ట సవరణ బిల్లు

## సభ ఆమోదం, 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్రానికి విజ్ఞప్తి



**రాంచి, నవంబరు11:** ఉద్యోగాల్లో రిజర్వేషన్లను 77 శాతానికి పెంచుతూ జార్ఖండ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. 2001 రిజర్వేషన్ల చట్టానికి సవరణ చేస్తూ ఈ బిల్లును జెఎంఎం నేతృత్వంలోని ప్రభుత్వం శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. జార్ఖండ్‌లో జెఎంఎం, కాంగ్రెస్, ఆర్‌జెడి కూటమి అధికారంలో ఉంది. ఈ మూడు పార్టీలు రిజర్వేషన్ల పెంపుకు 2019 అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చాయి. తాజా బిల్లు ప్రకారం ఎస్‌సిలకు 12 శాతం, ఎస్‌టిలకు 28 శాతం, అత్యంత వెనకబడిన వర్గాలకు(ఇబిసిలకు) 15 శాతం, ఒబిసిలకు 12 శాతం, ఆర్థిక బలహీనవర్గాలకు(ఇడబ్ల్యూఎస్ వర్గాలకు) 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి. గతంలో ఎస్‌సిలకు 10 శాతం, ఎస్‌టిలకు 26 శాతం, ఒబిసిలకు(ఇబిసి,ఒబిసికి కలిపి) 14 శాతం మాత్రమే రిజర్వేషన్లు ఉండేవి. పెంచిన రిజర్వేషన్లను రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని జార్ఖండ్ ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల వల్ల పెంచిన రిజర్వేషన్లను ఎవరైనా కోర్టులో సవాల్ చేస్తే చెల్లుబాటయ్యే అవకాశంలేదు. మొత్తమ్మీద రిజర్వేషన్లు 50 శాతానికి మించి ఉండేందుకు వీల్లేదు. అయితే, తాజాగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో కలిపి 60 శాతం వరకూ రిరజర్వేషన్లు అమలు చేయవచ్చును. 10 శాతం ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల విషయంలో పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేసిందన్నది గమనార్హం. జార్ఖండ్ అసెంబ్లీలో రిజర్వేషన్ల పెంపు బిల్లు ప్రవేశపెట్టినపుడు బిజెపి ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. తమిళనాడులోనూ ఇడబ్ల్యూఎస్ కాకుండానే 50 శాతానికిమించి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. అయితే, అందుకు సంబంధించిన చట్టాన్ని తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చడం వల్ల కోర్టులో సవాల్ చేయడానికి వీల్లేకుండా పోయింది. కానీ, ప్రస్తుతం దీనిపైనా సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్లపై విచారణ పెండింగ్‌లో ఉంది.

Government of India

Azadi Ka Amrit Mahotsav



# ఆంధ్ర ప్రదేశ్‌కు రూ. 10,700 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల బహుమతి

## శ్రీ నరేంద్ర మోది

ప్రధాన మంత్రి

ద్వారా

## శంకుస్థాపన మరియు 7 అభివృద్ధి ప్రాజెక్టులు జాతికి అంకితం

### శంకుస్థాపన చేయబడుతున్న ప్రాజెక్టులు

శ్రీకాకుళం - అంగుల్ నేచురల్ గ్యాస్ పైప్‌లైన్ (745 కిమీ) (రూ. 2658 కోట్లు)

ఎన్‌హెచ్-130సిడి యొక్క రాయ్‌పూర్ - విశాఖపట్నం ఎకనామిక్ కారిడార్‌లో 6-లేన్ల గ్రీన్ ఫీల్డ్ (రూ. 3778 కోట్లు)

విశాఖపట్నంలోని ఎన్‌హెచ్-516సి పైన కాన్వెంట్ జంక్షన్ నుంచి షీలా నగర్ జంక్షన్ వరకు 6 లేన్ల రోడ్డు మెరుగుపరచడం మరియు విశాఖపట్నం పోర్ట్ కనెక్టివిటీ కోసం అదనంగా 4 లేన్ల డెడికేటెడ్ పోర్ట్ రోడ్డు (రూ. 566 కోట్లు)

విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ మరియు అభివృద్ధి చేయడం (రూ. 152 కోట్లు)

విశాఖపట్నం రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి (రూ. 460 కోట్లు)

### జాతికి అంకితమిచ్చే ప్రాజెక్టులు

కృష్ణా గోదావరి డీప్ వాటర్ బ్లాక్‌లో ఓఎన్‌జిసి-యు-ఫీల్డ్ ఆన్‌షోర్ సదుపాయాలు (రూ. 2917 కోట్లు)

ఎన్‌హెచ్-326ఎ యొక్క నరసన్నపేట నుండి పాతపట్నం వరకు పునరావాసం మరియు అభివృద్ధి, శ్రీకాకుళం-గజపతి కారిడార్‌లో పవెడ్ షోల్డర్‌తో 2 లేన్లకు విస్తరించడం (రూ. 211 కోట్లు)

### ఈ ప్రాజెక్టుల యొక్క ప్రయోజనం

- పైప్‌లైన్ నెట్‌వర్క్ ద్వారా ఆంధ్ర ప్రదేశ్ మరియు ఒడిషాలు పరిశుభ్రమైన గ్యాస్‌ను సరఫరా చేయడంలో స్వయం సమృద్ధి సాధిస్తాయి మరియు తమ హరిత శక్తి అవసరాలను నెరవేరుస్తాయి
- జాతీయరహదారుల అభివృద్ధి తత్సంబంధిత ప్రాంతంలో సామాజిక, ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించడంతో పాటు ట్రాఫిక్‌ను కూడా సాఫీ చేస్తుంది
- ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి మరియు ఆధునీకరణలు, మత్స్యకారులకు మరియు చేపల వ్యాపారాలకు ఆర్థిక సుసంపన్నతను తెస్తాయి
- డీప్ వాటర్ బ్లాక్‌లో కనుగొన్న గ్యాసు విలువ శక్తి భద్రతను పెంచుతుంది
- శక్తివంతమైన రహదారి నెట్ వర్క్ ద్వారా స్థానిక ఉత్పత్తులు మరింత వ్యాపారాన్ని సృష్టించడం మరియు స్థానిక యువత కోసం కొత్త ఉపాధి అవకాశాలు ఏర్పాటు
- విశాఖపట్నం రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి చేయడం ద్వారా ప్రయాణికులకు ప్రపంచ స్థాయికి చెందిన సదుపాయాలు

ఈ ప్రముఖుల సమక్షంలో

**శ్రీ బిశ్వభూషణ్ హరిచందన్**
గవర్నర్, ఆంధ్ర ప్రదేశ్

**శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి**
ముఖ్యమంత్రి, ఆంధ్ర ప్రదేశ్

**శ్రీ అశ్విని వైష్ణవ్**
కేంద్ర రైల్వేలు, కమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి

**శ్రీ ఎం.వి.వి. సత్యనారాయణ**
పార్లమెంట్ సభ్యులు (లోక్ సభ), విశాఖపట్నం

**శ్రీ జి.వి.ఎల్. నరసింహారావు**
పార్లమెంట్ సభ్యులు (రాజ్య సభ)

**శ్రీ సి.ఎం. రమేష్**
పార్లమెంట్ సభ్యులు (రాజ్య సభ)

**శ్రీ వాకాటి నారాయణ రెడ్డి**
శాసన మండలి సభ్యులు

**శ్రీ పి.వి.ఎన్. మాధవ్**
శాసన మండలి సభ్యులు

(డిడి న్యూస్‌లో లైవ్ ప్రసారం చూడండి)

**శనివారం, 12 నవంబరు, 2022 న ఉదయం 10:15 గం.లకు.**
**యూనివర్సిటీ గ్రౌండ్, విశాఖపట్నం, ఆంధ్ర ప్రదేశ్**



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.